306762



PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 - Licenced to post without prepayment - హైదరాబాదు - బుధవారం - 18-1-1984 - సంపుటం: 70 - సంచిక: 284 - పేజీలు: 8 - వెల: 50 పైసలు - ★ HYDERABAD EDITION

978 కోట్లతో రాష్ట్ర వార్షిక ప్రణాళిక: నీటిపారుదల, విద్యుత్తు పైఖర్చు పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 17:

తెలుగుగంగ పథకానికి కేటాయింపు రూ. 60 కోట్లతో కలిపి, 1984-85 సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళిక పెట్టుబడి రూ. 978 కోట్లా 31 లక్షలకు పెరిగింది. అంటే, 1983-84 సంవత్సరపు ప్రణాళిక కంటె ఇది 11 శాతం ఎక్కువ.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఢిల్లీలో ప్రణాళికా చర్చలుముగించుకొని మంగళవారం నాయంత్రం ఇక్కడికి తిరిగి రాగానే విలేకరులతో మాట్లాడుతూ ఈ వివరాలు వెల్లడించారు.

ఈ ప్రణాళికా పెట్టుబడిలో కేంద్ర సహాయం రూ. 251 కోట్లు, 1983-84లో రూ. 55 కోట్ల లోటు ఉన్నప్పటికీ, ఆర్థిక వ్యవహారాలలో రాష్ట్రం సమర్థవంతంగా వ్యవహరించిన ఫలితంగా ఈ లోటును మినహాయించుకుంటానే 1984-85 వార్షిక ప్రణాళికా పెట్టుబడికి అమోదం లభించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో రూ. 3100 కోట్లు ఖర్చు చేయాలని మొదట నిర్ణయించారు. కాని, ఇప్పుడు రు. 300 కోట్లు అదనంగా మొత్తం రు. 3400 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆరవ పంచవర్ష ప్రణాళికలోనిమొదటి మూడు రూ. 1600 కోట్లు ఖర్చు చేయగా, తెలుగుదేశం ప్రభుత్వహయాంలోని రెండేళ్ళలోనే రూ. 1800 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆయన అన్నారు. ఆ విధంగా పంచవర్ష ప్రణాళికకు మొదట నిర్ణయించిన మొత్తం కంటె ఎక్కువగా ఖర్చు చేయగలుగుతున్నామని ఆయన చెప్పారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు 1982-83లో రూ. 570 కోట్లు ఖర్చు చేయగా, తర్వాత రెండేళ్ల కాలంలో ఈ పెట్టుబడిని ఏడాదికి రూ. 400 కోట్లు అదనంగా పెంచగలిగామని ఆయన అన్నారు.

1984-85 సంవత్సరానికి ఆమోదించిన ప్రణాళికా పెట్టుబడి మీకు సంతృప్తికరంగా ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా, ప్రభుత్వాధినేతగా తాను దీనితో సంతృప్తి చెందలేదని అమలు చేయవలసిన ఎన్నో పథకాలకు నిధుల అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్ర సహాయం క్రింద మొదట రూ. 206 కోట్లు ఇవ్వనున్నట్లు అధికారులు స్థాయిలో సూచించారని, కేంద్ర పథకాలు అమలు చేయవలసి ఉన్న దృష్ట్యా ఉదారంగా నిధులు ఇవ్వాలని తాము కోరిన ఫలితంగా మరో రూ. 45 కోట్లు ఇవ్వడానికి అంగీకరించారని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్ర సహాయం క్రింద రూ. 11 కోట్లు ఓపెన్ మార్కెట్ నుంచి రుణం తీసుకునే సౌకర్యం కూడా ఉందని చెప్పారు.

తెలుగుగంగ పథకంతో సహా నీటి పారుదలకు 1983-84 సంవత్సరం రూ. 227 కోట్లు కేటాయించగా 1984-85 సంవత్సరానికి దీనిని రూ. 266 కోట్లకు పెంచారు. ఉద్యోగుల కిక రూ. 162 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు పెంచారు.

షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాల తరగతుల సంక్షేమం కోసం 1982-83లో రూ. 26 కోట్లు కేటాయించగా, 1983-84లో దీనిని రూ. 57 కోట్లకు పెంచారు. వచ్చేసంవత్సరానికి కూడా అంతే కేటాయించారు.

అదనపు వసతుల సేకరణకోసం నిపుణుల కమిటీని నియమించామని, మరో రెండు రోజులలో అది సమావేశం జరవనున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈనెల 21 న జరగనున్న జాతీయ సమైక్యతా మండలి సమావేశంలో పాల్గొనడానికి తాను మళ్ళీ ఢిల్లీ వెళ్ళనున్నట్లు ఆయన వెల్లడించారు.

శాసన మండలి రద్దు తీర్మానాన్ని కేంద్రం తిరస్కరించడం, గురించి అప్పుడు ప్రధానితో తాను స్వయంగా చర్చించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

భారత ఆహార సంస్థ అమ్మే బియ్యం రేటును క్వింటాలుకు ఇరవై రూపాయలు పెంచిన పథకం కూడా ప్రధానితో స్వయంగా చర్చించనున్నట్లు ఆయన చెప్పారు.

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కోసం ఇప్పటికే రాష్ట్రప్రభుత్వానికి రూ. 108 కోట్లు ఖర్చవుతున్నదని, ఈ రేటు పెరుగుదలవల్ల మరో రూ. 40 కోట్లు అదనంగా ఖర్చవుతాయని ఆయన అన్నారు.

పేదలకు ఉద్దేశించిన ఈ పథకం అమలుచేయడం ఈ రేటు పెరుగుదలవల్ల మరింత కష్టమవుతుందని, బియ్యం రేటు పెంచరాదని తాను ప్రధానికి లేఖ వ్రాసినట్లు కూడా ఆయన తెలిపారు.

గోధుమ రేటు పెంచకుండా బియ్యం రేటు మాత్రమే పెంచడంవల్ల బియ్యం ఎక్కువగా తినే దక్షిణరాష్ట్రాల ప్రజలకు ఇబ్బంది పెరుగుతుందని ప్రధానికి తాను వివరించనున్నట్లు ఆయన చెప్పారు.

రైతులకు తోడ్పడడానికి బియ్యం నేకరణ ధర పెంచాలని రాష్ట్రం చేసే సూచనలను అంగీకరించని కేంద్రంచేసే బియ్యం అమ్మకం రేటు మాత్రం పెంచుతున్నదని ఆయన అన్నారు.

ఎన్.ఆర్.ఇ.పి. పథకంక్రింద ఉన్న రాష్ట్రాలలో గోధుమ సరఫరా చేస్తున్న విధంగా రూపాయన్నరకు కిలోబియ్యం ఇక్కడ బియ్యం సరఫరా చేయాలని ఆయన అన్నారు.

రాష్ట్ర శాసనమండలి రద్దుకు రాష్ట్ర శాసనసభ చేసిన సూచనను కేంద్ర న్యాయశాఖ తిరస్కరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అరుకోట్ల తెలుగు ప్రజలకు అవమానకరమని ముఖ్యమంత్రి అన్నారు.

ఇక్కడ వైన్స్ నిటి స్థానానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను తిరస్కరించడం మొదలైన వివరాలను కూడా ప్రధానితో చర్చించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనమండలి రద్దు సూచనను తిరస్కరించడంపై ప్రధానికి ఇప్పటికే ఒక లేఖ వ్రాసినట్లు కూడా ఆయన తెలిపారు.

రాష్ట్ర వార్షిక ప్రణాళికపై కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్‌తో చర్చలు జరుపుతున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు. ఆర్థిక మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు

ఫరూక్ పైదాడి: ఎన్. టి. ఆర్. ఖండన

హైదరాబాద్, జనవరి 17:

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లాపై కలకత్తా, ఢిల్లీలో జరిగిన హత్యా ప్రయత్నాలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గర్హించారు, రాజకీయాలు ఈ స్థాయికి దిగజారటం బాగా విచారకరమని, అందరూ దీనిని ఖండించాలని శ్రీ రామారావు అన్నారు. శ్రీ అబ్దుల్లాకు శ్రీ రామారావు తన సంఘీభావాన్ని తెలిపారు.

గ్రామోద్యోగుల స్థానే విలేజ్ అసిస్టెంట్‌లు

విజయవాడ, జనవరి 17:

విజయవాడ జిల్లా పరిషత్ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం గురించి కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజం కావని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ కె. రామచంద్రరావు ఇక్కడ విలేకరులతో చెప్పారు.

జిల్లాలో సహకార వర్గాల సమీక్షకు మాత్రమే తాను ఇక్కడకు వచ్చానని, అవిశ్వాస తీర్మానం వార్త వట్టి కల్పితమని అయన అన్నారు.

గ్రామోద్యోగుల తొలగింపు అనంతరం గ్రామ స్థాయిలో పాలనా యంత్రాంగం గురించి ప్రశ్నించగా, ప్రతి రెండు,మూడు గ్రామాలకు ఒక విలేజ్ అసిస్టెంట్‌ను నియమిస్తామని మంత్రి చెప్పారు.

కర్ణాటక మంత్రివర్గంలో అసెంబ్లీ విశ్వాసం: ఓటింగ్‌కుముందు ఇం.కాం. వాకౌట్

బెంగుళూరు, జనవరి 17:

రామకృష్ణ హెగ్డే మంత్రి వర్గం ఈ సాయంత్రం కర్ణాటక శాసనసభ విశ్వాసాన్ని పొందింది.

ఏడాదిగా పరిపాలన సాగిస్తున్న తమ మంత్రివర్గం పట్ల విశ్వాస ప్రకటనకు ఉద్దేశించబడిన తీర్మానాన్ని శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే ప్రతిపాదించారు.

శ్రీ రామకృష్ణ హెగ్డే నాయకత్వంలోని మంత్రివర్గం పట్ల ఈ సభ విశ్వాసాన్ని ప్రకటిస్తున్నది అని తీర్మానంలో ఉన్నది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 128 వోట్లు రాగా, ప్రతికూలంగా ఒక్కవోటు కూడా రాలేదు.

కర్ణాటక మంత్రి వర్గంలో విశ్వాసాన్ని ప్రకటించే తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించటంతో హెగ్డే ప్రభుత్వం స్థిరత్వంపై యింత కాలంగా సాగుతూ వచ్చిన ఊహాగానాలు అంతమైనాయి.

శ్రీ హెగ్డే తీర్మానాన్ని ప్రతిపాదించగానే దానిపై చర్చను వాయిదా వేయించాలని ఇందిరా కాంగ్రెస్, కర్ణాటక క్రాంతి రంగ సభ్యులు విఫల ప్రయత్నం చేశారు. ఆ తరువాత వారు సభ మండి నిష్క్రమించారు. తీర్మానంపై ఓటింగు జరిగిన సమయంలో వారు సభలో లేరు.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తికాగానే శ్రీ హెగ్డే విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఇలా జరుగుతుందని ఎవరు చూడని ప్రతిపక్షాలు అయోమయ స్థితిలో పడ్డాయి. ఆ వెంటనే కార్యక్రమానికి సంబంధించి తర్జన భర్జనలు జరిగాయి, ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు ఒండొండులపై కేకలు వేసుకున్నారు.

అరు గంటల సేపు ఒక పెద్ద గందరగోళంగా చర్చ జరిగిన మీదట ఇం. కాం క్రాంతిరంగ సభ్యులు వాకౌట్ జరిపారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ హెగ్డే తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి దానిని కూలద్రోయ టానికి ఇం. కాం. వారు ప్రయత్నాలు ప్రారంభించారని ఆరోపించారు.

అయిదు నెలలుగా జరుగుతున్న ఈ ప్రయత్నాల వల్ల, మంత్రివర్గం త్వరలో పతనమౌతుందనే తప్పుడు పుకారేలవల్ల ప్రజలలో అధికారులలో అనుమానాలు తలెత్తాయని, వీటిని అంతం చేయటానికే తాము శాసనసభ విశ్వాసాన్ని కోరే అరుదైన చర్యకు పూనుకున్నామని శ్రీ హెగ్డే అన్నారు.

ముఖ్యమంత్రి తీర్మానం ప్రతిపాదించగానే ఇది మంగళవారపు చర్చనియాంశాలలో లేదనీ, బుధవారంనాడు దీనిని చర్చించవచ్చని క్రాంతిరంగ నాయకుడు శ్రీ బంగారప్ప అన్నారు.

ముఖ్యమంత్రికి మెజారిటీ లేదని తామెన్నడూ అనలేదనీ, అందువలన తీర్మానం అవసరమని ఇం. కాం. నాయకుడు శ్రీ మొయిలీ అన్నారు.

చర్చ వెంటనే జరిగితే దానిలో తమ పార్టీలు పాల్గొనబోవని వారుభయులూ అన్నారు.

అయితే చర్చ ఈ సరికే పారంపర్యమైందని సభాపతి అన్నారు. శ్రీ మొయిలీ ప్రతిపాదించబడిన వాయిదా తీర్మానానికి అయన అనుమతి ఇవ్వలేదు.

జనతా పార్టీ, దాని అసోసియేటెడ్ సభ్యులు, బి.జె.పి, సి. పి ఐ, సి.పి.ఎం ఎ. ఐ. ఎ. డి ఎం కె. సభ్యులు శ్రీ హెగ్డే ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చారు.

శాసనసభ మొత్తం బలం 225.

పి. టి. డి. మంత్రి శ్రీ దేవగౌడ మాట్లాడుతూ విశ్వాస తీర్మానంపై చర్చను బుధవారానికి వాయిదా వేయాలని ఇం. కాం. వారు కోరటంలో అంతర్యం ఈ లోపున శాసనసభ్యులను తమ వైపు తిప్పుకోవచ్చన్న ఆలోచనేనని అన్నారు.

ఇం. కాం. ప్రచారానికి శాసనసభ్యులు లొంగకపోవటం భారత రాజకీయాలకు నూతనవైన్నత్యాన్ని సమకూర్చిందని అయన అన్నారు.

స్థానికంగానూ, ఢిల్లీ నుండి వత్తిడి వచ్చినా, లొంగకుండా బిర్జయాన్ని శాసన సభకు అందచేసిన గవర్నర్ శ్రీ ఎ. ఎస్. బెనర్జీని అయన అభినందించారు.



కలైడోస్కోప్

చెయ్యికాలితే నన్ను చూడటానికి ఇంతమంది వచ్చినా, మీకు మాత్రం కాస్త కూడా సానుభూతి లేదు!

ఏడు యూనిట్లుగా ఆర్. టి. సి. విభజన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 17:

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ (ఆర్ టి సి) ని స్వయం ప్రతిపత్తిగల ఏడు చిన్న సంస్థలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయించేస్తే. ఈ కార్పొరేషన్ ను విభజించేవిషయం త్వరంగా పరిశీలిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ సంగంరెడ్డి సత్యనారాయణ మంగళవారం ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కార్పొరేషన్ విభజనను గతంలో కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి కాని, కార్పొరేషన్ వినిపించిన పరిశీలించిన ప్రొఫెసర్ జి. సత్యనారాయణ నివేదిక సిఫార్సులను అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఆర్. టి. సి, చాలా పెద్ద సంస్థగా ఎదిగిందంతో దాని నిర్వహణ సక్రమంగా సమర్థవంతంగా లేదని, అందువలన విభజన అవసరమని ప్రొ. సత్యనారాయణ సిఫార్సు చేశారు. కార్మిక సంఘాలు కూడా ప్రొ. సత్యనారాయణ సిఫార్సుల అమలు కోరుతున్నందున కార్పొరేషన్ విభజనకు తమకు అభ్యంతరం లేదని అయన అన్నారు.

అయితే విభజన శీఘ్రంగానికి ముందు కార్మిక సంఘాలతో ఈ విషయం చర్చిస్తామని, కాని వారి అమోదం కోసం ఆగబోమని మంత్రి తెలిపారు.

ప్రొ. సత్యనారాయణ నివేదికను తాము ఉదరగొట్టడం అది సూటంగా పరిశీలించామని, శాస్త్రీయపరిశీలన జరిపలేదని అయన అన్నారు. ఈ నివేదికను తాము అమలు చేసుకొని, ప్రజలకోసం ప్రకటిస్తామని అన్నారు.

బస్సురేట్లు పెరుగుతాయనే వార్తలు నిజంకాదని, ప్రభుత్వానికి ఈరోజు వరకు బస్సుటికెట్ల ధరలు పెంచే ఆలోచనలేదని మంత్రి విశదం చేశారు. రేపు ఎప్పుడైనా పెంచుతారా అని అడిగగా, రేపు పెంచం అనేది ఎలా చెబుతామని అయన ఎదురు ప్రశ్న వేశారు.

బస్సు రేట్లు కిలోమీటరుకు మరో పైసా పెంచవచ్చని ప్రొ. సత్యనారాయణ సిఫార్సు చేశారు కార్పొరేషన్ అధికారులు సిఫార్సు చేశారు కార్పొరేషన్ అధికారులు కూడా పెంచాలని సూచించారు. కాని ప్రభుత్వానికి ఇంకా ఆ ఆలోచన లేదు. ఇటీవల తాము రేట్లు పెంచలేదని, రేట్లను లభించినట్లు అయిందని అయన అన్నారు.

కేవలం హేతుబద్ధం చేశామని మంత్రి శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ప్రొ. సత్యనారాయణ సిఫార్సుల మేరకే సిబ్బంది పరిశీలనం, బస్సుల ఉపయోగం పెంచడానికి, పొదుపు పాటించడానికి తాము చర్యలు తీసుకుంటున్నామని అయన అన్నారు. అందులో భాగంగానే దూరపు మార్గాలలో బస్సులను ఇద్దరు నడిపే పద్ధతి ఒక డ్రైవరు నడిపే పద్ధతి ప్రవేశపెట్టామని అయన చెప్పారు.

డ్రైవర్‌కు తక్కువజీతంతో ప్రైవేటు బస్సులలో ఆర్. టి. సి. లోని ఇతర రూట్లలో ఒకే డ్రైవర్ రాత్రి అంతా బస్సులు నడపడంలేదా అని అయన ప్రశ్నించారు. కార్మికులు కొత్త బస్సులను కూడా రోడ్డుకుయోగ్యంగా లేవని నడపటానికి నిరాకరించడం సమంజసంకాదు. రోడ్డుకు యోగ్యంగా వున్నదీలేనిదీ బస్సులను కార్మికులతో కలిసి అధికారులు పరీక్షించడానికి తాము సిద్ధమేనని అయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

"కార్మికుల అందోళన వెనుక కాంగ్రెసు (ఐ) హస్తం వున్నట్లు నాకు అన్పించడంలేదు. కార్మికుల దోరణి అంత, విన్నవిటివరకు పనిచేసిన వారిని ఈ రోజు నోడుమూసే కోసం రావడం మామూలేకదా" అని అయన ఒక ప్రశ్నకి సమాధానంగా చెప్పారు.

అందోళన పరిస్థితిని ప్రభుత్వం గమనిస్తున్నది. ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి రాలేదు. సమ్మెకు భీష్మించుకుకూర్చున్న మజ్‌దూర్ యూనియన్‌తో ఈరోజు రాజీచర్చలు జరుగుతున్నాయని, సమ్మె విరమించవచ్చని అయన అన్నారు. బస్సుల లభ్యతక్రమంగా పెరుగుతున్నదని చెప్పారు.

కార్పొరేషన్ నష్టాన్ని ఈఏడాది కేవలం ఎనిమిది కోట్లకు తగ్గించగలిగామని అయన చెప్పారు. గత ఏడాది 1200 బస్సులు పనికిరాకుండా పోగా వాటి స్థానంలో 800 కొత్త బస్సులు ప్రవేశపెట్టామని అయన అన్నారు.

ప్రభుత్వం జాతీయం చేసిన రూట్లను ప్రయివేటు ఆపరేటర్లకు అప్పగించే ప్రసక్తేలేదని అయన స్పష్టం చేశారు.

ఆర్. టి. సి. యూనియన్ నాయకుల అరెస్ట్

హైదరాబాదు, జనవరి 17:

దిల్‌సుఖ్‌నగర్ డిపో కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. నారాయణను, మరో ఆరుగురిని పోలీసులు కారణం ఏమి లేకుండనే అరెస్టు చేసినట్లు ఆర్. టి. సి. మజ్‌దూర్ యూనియన్ ప్రతినిధి ఒకరు తెల్పారు.

ముషీరాబాదు డిపో డ్రైవర్ బస్సును గారేజిలో అప్పగించినప్పుడు డిపో మేనేజర్ సూచనపై పోలీసులు అతడిని కాలర్ పట్టుకొని పోలీసు స్టేషన్‌కి లాక్కొని వెళ్ళారని, మెకానికల్ కార్మికులు తదితరులు సదర్శన జరిపగా యాజమాన్యం వాడు చిక్కడపల్లి పోలీసు స్టేషనుకి ఫోనుచేసి డ్రైవరును తిరిగి డిపోకు రప్పించారని యూనియన్ ఒక ప్రకటనలో తెల్పింది.

యూనియన్ ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. సీతారామమూర్తి తమ పరిసన తెల్పారు.

అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం క్రింద యూనియన్‌కు చెందిన పలువురు నాయకులను తప్పుడు అరోపణలతో అరెస్టు చేసినట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమోహన్‌రావు చెప్పారు.

జనవరి 25 న కాని తర్వాత కాని సమ్మె ప్రారంభం కానున్నదని అందుకు తుదుకుగా ఎర్పాట్లు చేసుకోవాలని అయన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్. టి. సి. కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

రెండు దఫాలుగా మంత్రివర్గ విస్తరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 17:

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఈ నెలాఖరులో గాని, వచ్చే నెల మొదటివారంలో గానీ జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

కొత్త మంత్రుల సంఖ్య పది కంటే ఎక్కువగా ఉండదు.

వారందరినీ ఒకేదఫా మంత్రివర్గంలో చేర్చుకోకుండా రెండు దఫాలుగా తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 10వ తేదీ నుంచి మొదలు కావచ్చు. అంతలోగా మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రణాళికా చర్చలు ముగించుకొని ఢిల్లీ నుంచి మంగళవారం సాయంత్రానికి హైదరాబాద్ చేరుకొనున్నారు. బుధవారం తర్వాత అయన తన పార్టీలోని వివిధ వర్గాల వారితో చర్చించి కొత్త మంత్రుల పేర్లు ఖరారు చేస్తారు. కొత్త మంత్రులుగా ఇంతవరకు వినవచ్చిన పేర్లు దురదృష్టకరాలే తప్ప ఏ పేరునూ ముఖ్యమంత్రి ఇంకా నిర్ణయించలేదని అధికార పార్టీ వర్గాలు పేర్కొన్నారు.

మొదట దఫాగా నలుగురైదుగురిని గానీ, అంతకంటే కొద్దిగా ఎక్కువ మందినిగానీ ముఖ్యమంత్రి తన మంత్రి వర్గంలో చేర్చుకోవచ్చు రెండవ దఫాగా తీసుకొనే కొత్త మంత్రులను బడ్జెట్ సమావేశాల ముందే చేర్చుకొంటారో, తర్వాత చేర్చుకొంటారో ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

రెండు విశాలలో మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత మంత్రుల మొత్తం సంఖ్య 27 దాకా పెరగవచ్చు.

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యే లేదీని కూడా ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి తిరిగివచ్చాక ఈ వారంలో నిర్ణయిస్తారు.

అనుభవం లేని కొత్త మంత్రులను బడ్జెట్ సమావేశాల ముందుగా మంత్రి వర్గంలో చేర్చుకొంటే వారు శాసన సభలో నెగ్గుకు రావడం కష్టమవుతుందని పార్టీలో కొందరు సూచిస్తున్నప్పటికీ ఈ కారణంవల్ల మంత్రివర్గ విస్తరణ వాయిదా పడకపోవచ్చునని, కొత్త మంత్రులు శాసనసభలో అనుభవం పొందడానికి వీలుగా బడ్జెట్ సమావేశాల ముందే వారిని తీసుకోవాలని మరి కొందరు భావిస్తున్నట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి అత్యుత్సాహం తెలుగు యువత నాయకుడు డాక్టర్ డి. వెంకటేశ్వరరావును మంత్రివర్గంలో చేర్చుకోవడం కమర్యలకు దారితీస్తుందని పార్టీలో కొందరు భావిస్తున్నారు. అంతేకాక డాక్టర్ వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ తొలిరోజు నుంచి పార్టీ కోసం కృషి చేస్తున్నారని, పార్టీకి అధికారం వచ్చాక చేరిన వ్యక్తికాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో క్రమముగాని పని చేస్తున్న ఒక వ్యక్తి ముఖ్యమంత్రికి బంధువైనంత మాత్రాన మంత్రిగా ఉండడానికి అనర్హుడుగా పరిగణించరాదని వీరి వాదన.

మంత్రివర్గ విస్తరణ తర్వాత ప్రస్తుత మంత్రుల శాఖలలో గణనీయమైన మార్పులు జరుగుతాయి.

అధికారపార్టీ సభ్యులను కొన్ని కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమిస్తూ ముఖ్యమంత్రి త్వరలో ఒక ప్రకటన చేస్తారని కూడా పుకార్లున్నాయి.

19న తిరిగి ఆర్.టి.సి.సిబ్బందితో యాజమాన్యం చర్చ

హైదరాబాదు, జనవరి 17:

ఆర్ టి సి. యాజమాన్యానికి సిబ్బంది ప్రతినిధులకు ఈ రోజు లేబర్ కమిషనర్ వద్ద చర్చలు జరిగాయి. చర్చలు తిరిగి 19న కొనసాగుతాయి.

న్యాయమైనకోర్కెలపరిశీలనకు యాజమాన్యం సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 17:

సమ్మె చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన కోరికలన్నిటినీ పరిశీలించడానికి రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ యాజమాన్యం సిద్ధంగా ఉందని సంస్థ పర్సనల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. రామమోహన్‌రావు చెప్పారు.

ఉద్యోగులతో ద్వైపాక్షిక చర్చలు జరపడానికి కూడా యాజమాన్యం సుముఖంగా ఉందని, అయితే ఉద్యోగులు మొదట తమ అక్రమ సమ్మెను ఆపివేయాలని అయన మంగళవారం ఇక్కడి పత్రికా విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 70 శాతంపైగా బస్సు సర్వీసులను యాజమాన్యం నడుపగలుగుతున్నదని, ఈ సర్వీసులు మరో రెండు రోజులపాటు కొనసాగించి, తర్వాత తగు చర్యలు తీసుకొంటామని చెప్పారు.

మంగళవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా బస్సుల రాకపోకలలో అస్థిరత పరిస్థితి తొలగిందని, జంటనగరాలలో 800 బస్సులకుగాను 340 బస్సులు నడపగలుగుతున్నామని శ్రీ రామమోహనరావుచెప్పారు.

సమ్మె పరిస్థితిలో ఇబ్బందులను లెక్కచేయకుండా డ్యూటీకి హాజరవుతున్న డ్రైవర్లకు, కండక్టర్లవల్ల ప్రయాణికులు సానుభూతితో వ్యవహరించాలని, వారికి కొత్తఇబ్బందులు లేవి సృష్టించవద్దని అయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడి మెహదీపట్నంలో బస్సు అలసత్వంగా వచ్చినందుకు ప్రయాణికులు విన్న ఒక డ్రైవరును కొట్టినట్లు అయన తెలిపారు

ముషీరాబాద్ డిపోలోని 65బస్సులూ నేటి ఉదయం నడిచాయని, అయితే సమ్మె చేస్తున్న ఉద్యోగులు మధ్యాహ్నానికల్లా అక్కడ ఉద్రిక్తత సృష్టించి దౌర్జన్యానికి దిగారని, వలసంగా ఇద్దరు అధికారులు స్వల్పంగా గాయపడ్డారని అయన చెప్పారు. పోలీసులు జోక్యంచేసుకొని కొందరిని అక్కడినుంచి తొలగించారని అయన అన్నారు.

వేతనాలపై కొత్త ఒప్పందం కుదుర్చుకోవడం తప్పనిసరి కాదని, పాత ఒప్పందాన్నే కొనసాగించే అధికారం యాజమాన్యానికి ఉందని చెప్పారు.

సమ్మెదారులు లోపభూయిష్టంగా వున్నట్లు చెబుతున్న బస్సులపై మోటారు వాహనాల చట్టంక్రింద పెనాల్టీ విధిస్తే డ్రైవర్ చెల్లించ నవసరం లేదని, దానిని చెల్లించడానికికూడా యాజమాన్యం సిద్ధంగా వుందని అయన అన్నారు.

APPSC Advt. No.

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసు 1983 నందు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో జువాలజీ నందు జూనియర్ లెక్చరర్ల వుద్యోగాలకు నియామకము.

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసు నందు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో జువాలజీ నందు లెక్చరర్ల వుద్యోగాలకు నియామకము నకుగాను తేది 31-8-1983 న జరిగిన వ్రాత పరీక్ష ఫలితాల ఆధారంగా ఈ క్రింద ఇవ్వబడిన రిజిష్టరు నెంబరు గల అభ్యర్థులు వోరల్ టెస్టు (ఇంటర్వ్యూ)నకు అభ్యర్థులుగా అనుమతింపబడ్డారు. వోరల్ పరీక్ష కమీషను వారి కార్యాలయంలో తేది: 23 నుండి 28 జనవరి 1984 వరకు జరుగును. వోరల్ పరీక్ష యొక్క అసలైన తేది మరియు సమయము వగైరా తెలియజేయు నోటీసులు అన్హర్తగల అభ్యర్థులకు విడి విడిగా తెలియజేయబడుతున్నది.

రిజిష్టరు నెంబర్లు

39 53 55 67 68 69 77 117 118 173 218 269 301 315 318 393 473 498 621 673 675 776 783 948 969 986 1002 1006 1021 1032 1079 1080 1085 1086 1089 1140 1146 1166 1197 1200 1316 1321 1392 1433 1575 1590 1596 1624 1698 1704 1772 1834 1861 1871 1889 1907 1915 1943 1952 1993 1999 2025 2039 2177 2352 2354 2390 2401 2408 2425 2427 2486 2491 2527 2545 2596 2646 2633 2615 2684 2721 2751 2816 3832 2865 3088 3112 3156 3200 3238 3256 3322 3487 3488 3536 3575 3576 3619 3637 3639 3652 3655 3733 3935 3945 4048 4049 4132 4167 4349 4528 4609 4634 4644 4695 4746 4843 4877 4947 5099 5172 5309 5329 5400 5477 5512 5526 5548 5673 5763 5799 5861 5959 6102 6130 6176 6394 6398 6506 6512 6527 6621 6798 6894 6897 6930 7010 7021 7184 7232 7266 7309 7328 7372 (జువాలజీ) 7722 7850 8017 8089 8138 8204 8430 8524 8567 8754 8811 9152 9197 9397 9431 9435 9444 9457 9510 9553 9593 9675 9737 9755 9779 9804 9827 9831 9836 9904 10146 10204 10317 10398 10409 10562 10796 10893 10980 11091 11177 11188 11275 11299 11304 11507 11530 11731 11752 11803 11877 11893 11930 11986 11996 12093 12112 12153 12176 12185 12194 12199 12206 12209 12210 12286 12306 12351 12399 12448 12454 12456 12476 12519 12672 12685 12686 12687 12708 12902 12979 13032 13039 13093 13161 13282 13434 & 13744.

గమనిక: పైన లేని రిజిష్టర్ నెంబరు గల విజయం పొందని అభ్యర్థులనుండి ఎటువంటి వుత్తర ప్రత్యుత్తరము జరుపబడదు.

DIPR No. 116/Ad.I/02/84

హిందూస్థాన్ జింక్ లిమిటెడ్

పి. ఓ. బుండలమెట్టు - 522663

బాపూరు తాలూకా, గుంటూరు జిల్లా (ఆం.ప్ర.)

No Ag/Adm/2(22)/70 తేది: 7 జనవరి 1984

కావలెను

ఈ క్రింది ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి:

అసిస్టెంట్ ఫోర్‌మెన్: (ఎలక్ట్రికల్) కేటగిరి IX

జీతం స్కేలు: రూ. 830-45-1100-50-1500

ఖాళీల సంఖ్య: 1 (ఒకటి) వయస్సు: 35 యేండ్లకు లోపు.

అర్హతలు మరియు అనుభవం: (ఎ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగునందు 3 యేండ్ల డిప్లమా గల్గివుండి, ఒక భారీ పరిశ్రమలో సూపర్వైజర్ హోదాలో 3 యేండ్ల అనుభవం లేదా ఐ. టి. ఐ. తో పాటు 9 యేండ్ల అనుభవం గల్గి వుండి ఇందులో 6 యేండ్లు బాధ్యతాయుతమైన హోదాలో వుండవలెను. గనులకు మరియు ఫ్యాక్టరీలకు అవసరమైన ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ పొందివుండవలెను.

(బి) వ్యక్తులు ఎల్.టి మరియు హైటి ఎలక్ట్రికల్ ఓవర్ హెడ్ లైన్లు, కేబుల్స్, స్విచ్‌గేరు మరియు మోటార్లు పనిచేయుచుటలోనూ, మరియు నిర్వహించుటలోను అనుభవం గల్గివుండవలెను. అండర్‌గ్రౌండ్ మైన్ మిషనరీ. మరియు ఓర్ (ఖనిజం) బెనిఫికేషన్, బ్యాటరీ లోకోమోటివ్స్, హోలేజెస్, ఎం.సి.సి.లు వగైరా వంటి ప్లాంటు పరికరాలతో పరిచయం గల్గివుండవలెను.

సి) డిప్లమాదార్లకు మరియు అండర్‌గ్రౌండ్ మైన్స్‌నకు చెందిన సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ గల్గివున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

జనరల్

కనీస స్కేలుమీద ప్రస్తుతం రాగల మొత్తల రాబడులు (బేసిక్+డి.ఏ) రూ 1259.80. జీతం మరియు డి.ఏ. కాకుండా ఎల్. టి. సి., ఉచిత వైద్య సౌకర్యం / మెడికల్ సహాయం, లెవ్‌పను నందుగా మార్చుకొనుట, గ్రాట్యుయిటీ బోనస్, అటెండెన్స్ ఇన్సెంటివ్ వగైరాలు అనుమతించబడును యోగ్యులైన అభ్యర్థులకు ప్రారంభంలో హెచ్చుజీతమివ్వబడును.

ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థుల విషయంలో 5 యేండ్ల వరకు హెచ్చు వయోపరిమితి సడలింపబడును అత్యంత అనుభవజ్ఞులైన అభ్యర్థుల విషయంలో కూడా హెచ్చు జీతం అనుమతించబడును.

అన్ని విషయాలలోను సమానంగా వున్నప్పటికి. ఎస్‌సి/ఎస్.టి మరియు మాజీ సైనికులకు చట్టము విధి నిర్వహణలో మరణించినవారిపై ఆధారపడినవారికి ప్రాధాన్యత యివ్వబడును.

సాదా కాగితంపై దరఖాస్తులో పేరు, చిరునామా (వ్రస్తుత మరియు శాశ్వత) చేసిన ఉద్యోగాలు, ప్రస్తుత యజమాని పేరు, విద్యార్హతలు మరియు వృత్తి పరమైన అర్హతలు, అనుభవం, పుట్టిన తేదీ, జెన్డర్, నేషనాలిటీ, జత పర్చుతూ, రూ. 4 లకు (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులకు రూ. 1) మె. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, అగ్రిగుండాల రోడ్ పోస్టు. పి.ఓ. బండ్లమెట్టు 522663. గుంటూరు జిల్లా. (ఆం. ప్ర) వారి పేర్న తీసికొన్న క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతపర్చి, ఈ ప్రకటన ప్రచురింపబడిన 15 రోజులలోగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు చేరునట్లు పంపవలెను. ప్రభుత్వ డిపార్టుమెంట్/స్వతంత్ర సంస్థలు / ప్రభుత్వరంగ సంస్థలయందు పనిచేస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సరియైన మార్గంలో దాఖలుపర్చవలెను. ఇంటర్వ్యూనకు పిలువబడిన అభ్యర్థులకు విదర్భనం చూపిన పక్షంలో సమీపమార్గంలో జరుగు ప్రయాణంలో రెండవ తరగతి రైలు చార్జీలు / బస్ చార్జీలు (రైలు ద్వారా ప్రయాణం వీలుకాని సందర్భంలో) చెల్లించబడును.

సూపరింటెండెంటు ఆఫ్ మైన్స్

చలపతి-గణపతి — కళాభి



చెరకు కొనుగోలుపన్ను మినహాయించాలి

ప్రొద్దుటూరు, జనవరి 14: రాష్ట్రంలో ఈ సంవత్సరం గానుగ సీజనుకు చెరకు ధర టన్నుకు 195 రూపాయలుగా నిర్ణయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కడప జిల్లా చెరకు అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ యస్. సుబ్బరామిరెడ్డి కృతజ్ఞత తెలియజేశారు. అయితే గత సంవత్సరం వలె కొనుగోలు పన్నులు తరిగి కర్మాగారాలకు ఇస్తే ఎక్కువ ధర చెల్లించేందుకు వీలు కల్పించక పోవడం ఉత్పత్తి దార్లను తీవ్రనిరాశకు గురి చేస్తున్నదని గత సంవత్సరములో కూడా చెరకు పంటకు టన్నుకి 185 రూపాయలుగా ఇస్తూ కొనుగోలు పన్నునుండి 10 రూ. తరిగి కర్మాగారములకు ఇవ్వడంతో టన్నుకి 195 రూపాయలు చెల్లించందుకు వీలు పడ్డందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో అధిక వర్షాలవల్ల, వరదలవల్ల చెరకుపంట దిగుబడి బాగా పడిపోయిందని, గత సంవత్సరానికి మించిన ధర చెల్లించక పోతే ఉత్పత్తి దారుడు అర్థికంగా కృంగి పోయి చెరకు పంట సాగుకే తీవ్ర విఘాతం మేస్తుగిల ప్రమాదం వున్నదని, కేంద్ర ప్రభుత్వం కూడా చెరకు ఉత్పత్తిదారులకి అదనపు ధర చెల్లించ వలసిన అగత్యాన్ని గుర్తిస్తూ కొద్దిగా మనకు దరసు కూడా పెంచిన విషయం ఈ సందర్భములో గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో చెరకుఉత్పత్తి పడిపోకుండా చూచేందుకు ప్రభుత్వం చెరకు కొనుగోలు పన్ను ఉన్న ఒకటికి 16 రూపాయలను కర్మాగారాలకు తరిగి ఇచ్చి ఉన్న 1 కి 201 రూపాయలు చెల్లించి టట్లు వెంటనే ఉత్తర్వులు జారీచేసి అదుకోవాలని కోరారు. (కం)

మెదక్ జిల్లాలో గవర్నరు పర్యటన

హైదరాబాద్, జనవరి 17: గవర్నర్ శ్రీ రాంలాల్, గవర్నర్ సదీమణి శ్రీమతి రామ్‌ప్యారీ జనవరి 18 వ తేదీ ఉదయం 9.00 గంటలకు హైదరాబాదు నుండి సంగారెడ్డి వెళతారు.

మధ్యాహ్న భోజన అనంతరం గవర్నర్ దంపతులు హైదరాబాదు వెళ్లి సైనిక పౌరులతో పాల్గొంటారు. ఈ సమావేశాన్ని పురపాలక సంఘం నిర్వహిస్తుంది.

గవర్నర్ వారి సతీమణి గ్రామోదయ సంస్థ మంజూరుచేసిన పటాలు: ఖుణాలు వంపిణీ చేస్తారు తర్వాత గవర్నర్ దంపతులు పక్కూరి కర్మాగారం (మధుసూదన్) అతిథి గృహంలో బసచేస్తారు.

జనవరి 19వ తేదీన ఉదయం 11-30 గం. లకి తాజదాకి తరిగి వస్తారు.

అర్జంటీనా మాజీ అధ్యక్షుని అరెస్టు

బ్యూనస్‌ఎరిస్, జనవరి 17: అర్జంటీనా మాజీ అధ్యక్షుడు శ్రీ రేనాల్డో బిగ్నోనని మంగళవారం నాడు అరెస్టు చేశారు. నెల రోజుల క్రితమే ఆయన పదవి నుంచి తప్పుకున్నారు.

1976 సం.లో ఇద్దరు సైనికులు అధ్యక్షుడు కావడంలో శ్రీ బిగ్నోని ప్రమేయం వున్నదని ఆరోపిస్తున్నారు.

జనరల్ బిగ్నోని ఎడిమిదేళ్ళ పాటు అర్జెంటీనాకు సైనిక పాలకుడిగా వున్నారు ఎన్నికల అనంతరం గత మే 10వ తేదీన ప్రజా ప్రభుత్వానికి అధికారం అప్పగించారు.

కాంట్రాక్టు కారేజీల పన్నుల సవరణ

హైదరాబాద్, జనవరి 17: స్పెషల్ పెర్మిట్లతో నడుపుతున్న కాంట్రాక్టు వాహనాలు చెల్లించవలసిన పన్నును ప్రభుత్వం ప్రకటించింది. అంతర్రాష్ట్రాల రూటులలో నడిపించే వాహనాలు మూడునెలలకు ఒక్కొక్క ప్రయాణికుడికి రు. 275, లెక్కన చెల్లించాలనే వాహనాలు. లేదా ఒకే రూటుమీద తిరిగే వాహనాలు మూడు నెలలకు ఒక్కొక్క పాసింజర్ కి రు 175 చెల్లించాలి. ఈ కొత్త రేట్లు ఈ నెల మొదటి తేదీనుండి అమలులోకి వచ్చాయి.

సోమశిల ప్రాజెక్టుకు రూ. 7 కోట్లు విడుదల

హైదరాబాదు జనవరి 17: రక్షణ శాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డి పాలెం పంచాయతీ సమితికి చెందిన పనులలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ 1983-84లో సోమశిల ప్రాజెక్టు కోసం కేటాయించిన రూ 7 కోట్లుగాక అదనంగా 1984 మార్చిలోగా ఖర్చుచేసేందుకుగాను 7 కోట్లు విడుదల చేశారని ప్రకటించారు.

మంత్రి స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు నెల్లూరు, కోవూరు తాలూకాలలోని దెల్టా ప్రాంతాలలో రైతులు మైనర్ మరియు తుంగభద్ర అనికట్ట నీటిపై మాత్రమే ఆధారపడకుండా 1984 జూన్ నాటికి సోమశిల ప్రాజెక్టు ఖరీఫ్‌కు నీటి విల్వ సదుపాయం కల్పించడం జరగుతుందని మంత్రి అన్నారు. మార్చి నెలాఖరులోగా కావలి కాలువపని పూర్తవుతుందని ఆయన తెలియజేశారు.

తెలుగుగంగ పథకంలో ఇది ఒక భాగమైనందున సోమశిల ప్రాజెక్టుకు భవిష్యత్తులో ఓధుల కొరత సమస్య ఉండబోదని మంత్రి హామీ ఇచ్చారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు డా. సి. బాలచెన్నయ్య, ప్రముఖులు ప్రసంగించారు.

అదిలాబాద్ జిల్లాలో రికార్డుల స్వాధీనం పూర్తి

అదిలాబాదు, జనవరి 17: అదిలాబాద్ జిల్లాలో 1698 గ్రామాలలోను జనవరి 12 వ తేదీనాటికి రికార్డులు స్వాధీనం చేసుకున్నారని 13 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. కె. గోయల్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో జనవరి 13 వ తేదీ మధ్యాహ్నం 12 గం. లలోగా సుమారు 92 గ్రామాలలో అధికార పత్రాలు స్వాధీనం చేసుకోవడంతో 1,723 గ్రామాలకు 1,720 గ్రామాలలో రికార్డుల స్వాధీన కార్యక్రమం పూర్తియిందని ఆయన అన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ, నందికొట్కూరు

(కర్నూలు జిల్లా)

టెండరు నోటీసు

నందికొట్కూరు మార్కెట్ యార్డు నందు గల ప్రాగునీటి బావికి అవసరమగు 5 హెచ్.పి. విద్యుత్ మోటారు పంపు మరియు పంపు పిడిభాగములను సరఫరా చేసే మార్కెట్ యార్డునందుగల పంపు హౌసునందు బిగించు నిమిత్తము సీల్డు కొటేషనులు ఆహ్వానింపబడుచున్నవి. కొటేషనులు తే. 2-2-1984 సాయంకాలము 3 గం.ల వరకు పైకార్యాలయములో స్వీకరింపబడి అదేరోజు సాయంకాలము 3.30 గం.కు తెరువబడును. అర్హతగల విక్రయదారులు రూ. 300ల ధరావత్తు మొత్తమునకు బ్యాంకు డ్రాఫు జతపరచి కొటేషనులను పంపవలెను. విక్రయదారులు తమ చిరునామాల లేబరు కాగితముపై కొటేషనులను సవివరముగా అనగా వారు సరఫరా చేయగల మోటారు, పంపుయొక్క కంపెనీ పేరు మరియు పిడిభాగముల పట్టికను తప్పని సరిగా కనబరుస్తూ పంపవలెను.

అన్ని కొటేషనులను గాని, ఏ ఒక కొటేషనునుగాని ఏ కారణములేకుండా తిరస్కరించుటకు కమిటి వారికి అధికారముకలదు. ఇతర వివరములకు పై కార్యాలయమునుండి పనివేళలో పొందవచ్చును.

యస్ యం.డి ఇస్మాయిల్,
సహాయకార్యదర్శి.

తేది: 10-1-1984 నందికొట్కూరు

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఈ క్రింది పనికిగాను టెండర్లు ఆహ్వానించుటకు అమోదిత కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులు గ్యారిసన్ ఇంజనీర్ (పి)(ఐ) ఆర్ & డి, కాంటన్‌బాగ్, చంద్రాయణగుట్ట, హైదరాబాద్-500 005 వారికి తేది 21-1-1984 నాటికి చేరునట్లు కోరబడుచున్నవి. 1) కాంటన్‌బాగ్, హైదరాబాద్ వద్ద 4 కేప్టెన్ క్వార్టర్లను నిర్మాణం చేయుట. అంచనా కలవు: రూ. 9.60 లక్షలు. ధరావతు సొమ్ము డిపాజిట్: రూ.7500*. *ఎం ఇ ఎస్ వద్ద శాశ్వత సెక్యూరిటీ లేని కాంట్రాక్టర్లు. వివరాలకు 11-1-84 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(1356)/83

భారత ప్రభుత్వ మింట్, హైదరాబాద్

మింట్ అవసరాలలో గల యీ క్రింద తెల్పిన సామగ్రిని "వున్నదీ, వున్నవిధంగానే" అనే పద్ధతిపై కొనుగోలుగాను పోస్టుద్వారా మాత్రమే సీలు వేసిన టెండర్లు జనరల్ మానేజర్, ఇండియా గవర్నమెంట్ మింట్, హైదరాబాద్ (ఎ.పి.) వారికి కోరబడుచున్నవి. కవరు మీద "Tender No. K-1/DD/85-84/1/2, తేది 21-12.83 అని స్పష్టంగా వ్రాసి, 30-1-84 నాడు మ. 3 గం. లేదా అంతకు జనరల్ మానేజరు వారి చిరునామాకు చేరవలెను. టెండర్లు అదేరోజున సా. 4 గం లకు తెరువబడును. అల్యూమినియం మాంగనీసు మెల్టింగ్ ప్రోడ్ యాష్: పరిమాణం 60 మె. టన్నులు. ధరావత్తు సొమ్ము రు. 1000 లకు జనరల్ మానేజర్ వారిపేర్న డిమాండ్ డ్రాఫ్టును పంపవలెను.

(1) దరావత్తు సొమ్ము డిపాజిట్ లేని టెండరు తిరస్కరింపబడును (2) టెండరులు బాటు కాలం టెండరు తెరచిన తేదీ నుండి రెండు నెలలు వుండవలెను (3) తేదీ 16-1-84 నుండి 2-1-84 వరకు ఎవని దినమునైన ఉ. 10 గం. మరియు సా. 4 గం.ల మధ్య మింట్ ఆవరణలో సామగ్రిని లభ్యపరిచికోవచ్చును. (4) విజయం పొందిన టెండరు దారుడు టెండరు అంగీకరించబడినట్లు సమాచారం అందిన 5 రోజులలోగా పూర్తి ఖరీదును చెల్లింపవలెను. లేనిపక్షంలో దరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవుదురు మరియు అమ్మకం రద్దు పర్చబడును. (5) మొత్తం అమ్మకం విలువను పూర్తిగా చెల్లించిన పిదప మాత్రమే సేల్ డీడ్ అప్పగించు జరుగును (6) సేల్ అప్పగించిన 10 రోజులలోగా టెండరు దారుడు తన స్వంత ఖర్చులపై సామగ్రిని తీసికొని పోవలెను ఈ కాలంలోగా సామగ్రిని తీసికొని పోనిపక్షంలో గ్రౌండ్ రెంట్ క్రింద రోజూ ఒకటికి అమ్మకం విలువలో 1% సొమ్ము రాబట్టుకోబడును. (7) ఏకారణం తెలియ జేయకనే ఏదైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించు లేదా తిరస్కరించు అధికారం జనరల్ మానేజర్ వారు కల్గియున్నారు. (8) ఆంధ్రప్రదేశ్ స్టేట్ సేల్సుటాక్సు వర్తించు విధంగా అదనంగా పన్నులు చెల్లించబడును.

davp 531(151) 83.

నేవల్ సైన్స్ & టెక్నాలాజికల్ లేబొరేటరీ

విశాఖపట్నం - 6.

బహిరంగ టెండర్ నెం ఎస్ఎస్‌టిఎల్/301/ఎస్‌టి/83-84/ఇఇ/ఎస్‌సి/ఎల్/13: "బాటమ్ హీట్ సింక్ ప్లేట" ఫ్యాబ్రికేషన్ మరియు సరఫరాకుగాను డిజిఎస్ & డి/మిలిటరి & ప్రభుత్వశాఖల కాంట్రాక్టులలో అమోదిత కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు డైరెక్టర్ కోరబడుచున్నవి. (2) టెండర్ డాక్యుమెంట్లకై రూ. 10కు డిమాండు డ్రాఫ్టును డైరెక్టర్, ఎస్ఎస్‌టిఎల్ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణిపేట బ్రాంచి, విశాఖపట్నంపైపొంది డైరెక్టర్ ఎస్ఎస్‌టిఎల్, విశాఖపట్నం-530006 వారికి చెల్లించి పొందవచ్చును. సదరు డ్రాఫ్టును ఈ ప్రకటన తేదీ నుండి 20 రోజులలోగా పంపవలెను.

davp 681(110)/83

నోటీసు

ఈ కార్యాలయమునకు చెందిన ఎం ఇ ఎస్ 142354 శ్రీ సిహెచ్. కృష్ణమూర్తి, ఎస్ కె గ్రేడ్-II. 19-9-80 నుండి తానుగా విధులకు గైర్‌హాజరగుచున్నారు పై పేరు గల వ్యక్తి నుద్దేశించి జారీ చేయబడిన వారంటీలు అతని ఇంటి చిరునామాకి పంపగా, సదరు వ్యక్తి ఎక్కడ నున్నదీ తెలియనందున ప్రస్తుతానికి పంపుచున్నాము. ఇతడు ఇప్పటికి అధికారులు ప్రస్తావించిన వారంటీలు అతని ఇంటి చిరునామాకి పంపగా, సదరు వ్యక్తి ఎక్కడ నున్నదీ తెలియనందున ప్రస్తుతానికి పంపుచున్నాము. ఇతడు ఇప్పటికి అధికారులు ప్రస్తావించిన వారంటీలు అతని ఇంటి చిరునామాకి పంపగా, సదరు వ్యక్తి ఎక్కడ నున్నదీ తెలియనందున ప్రస్తుతానికి పంపుచున్నాము. వారంటీలు యొక్క మరొక కాపీని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వారి ద్వారాగూడ పంపినప్పటికి అది అందజేయకనే తిరిగి వచ్చివేయబడింది.

ఈ వ్యక్తి తేదీ 25 జనవరి 84 కు ముందుగా విధులకు హాజరుకావలసిందిగా కోరడమైనది. లేనిపక్షంలో క్రమశిక్షణ క్రింద అతనిని ఉద్యోగంనుండి తొలగించుటకు చర్యలు తీసుకొనబడును.

ఈ వ్యక్తియొక్క చిరునామాలు:

MES/142354
శ్రీ సిహెచ్. కృష్ణమూర్తి
SK Gde- II
ఇంటి నెం. 18-6-844
బాలాగంజి.
హైదరాబాద్-500 253.

MES/142354
శ్రీ సిహెచ్. కృష్ణమూర్తి
SK Gde- II
C/o తక్కుల యాదగిరిరావు
ఇంటి నెం. 18-7-827
గౌలిపురా వెలువల,
హైదరాబాద్-2 (ఎ.పి.)

davp 682(364)/83

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల (ప్రాజెక్టు విభాగము) శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు ఐ పి.డబ్ల్యు.డి.

జి. వి. సి. IV, ఎల్.ఎం.డి. కాలని.

టెండరు నోటీసు

No. 24/GVC - IV/83-84 తేది 10-1-84

1) ఈ క్రింది పనులు చేయుటకై II మరియు అపై కాంట్రాక్టర్ల నుండి మరియు ఈ తరహా పనుల నిర్వహణలో తగినంత అనుభవం వున్న ప్రఖ్యాతి గాంచిన కాంట్రాక్టింగు సంస్థల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరణ	పని విలువ రూ. లక్షలలో	1½%వంతున (EMD) ధరావతు సొమ్ము డిపాజిట్	అమ్మకం పత్రంతో చేరి టెండర్ డాక్యుమెంట్ఖరీదు	పని పూర్తికి గడువు
1)	కాకతీయ కాలువ యొక్క కి మీ. 138.00 నుండి 139.00 వరకు గట్టును ఎర్పాటు చేయుటలో మిగిలిన మట్టి త్రవ్వకం పని.	8.62	12,950	152.25	3 నెలలు

2) పై పనికి కాంట్రాక్టు స్వభావం:- లంప్‌సం.

3) (ఎ) టెండరు డాక్యుమెంట్లను ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో అన్ని పని రోజులలో తేది 27-1-1984 నుండి చూచవచ్చును. ఈ డాక్యుమెంట్లు తేది 1-2-1984 నుండి అమ్మకమునకు లభించును. టెండర్ డాక్యుమెంట్‌లకై పంపు దరఖాస్తులలోపాటుగా టెండరు డాక్యుమెంట్‌ల ఖరీదును పే & అకౌంట్స్ ఆఫీసర్, లోయర్ మానేరు డ్యాంకాలనీ పేర్న డిమాండు డ్రాఫు రూపంలో పొంది జతపర్చి 27-1-1984 తేది వరకు పంపవలెను. టెండర్ డాక్యుమెంట్ల ఖరీదును జతపరచని దరఖాస్తులు మరియు 27-1-1984 తేదీ పిదప నాటిన దరఖాస్తులు తిరస్కరించబడును. టెండర్ డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు. టెండర్ డాక్యుమెంట్‌ల ఖరీదు ఎట్టి పరిస్థితులయందును వాపసు చేయబడదు.

బి) టెండర్ షెడ్యూళ్ళు తేది 1-2-1984 నాడు మ. 3 గం. వరకు సప్లయి చేయబడును.

4) టెండర్లు ఈ క్రింది సంతకందారునికై తేది 6-2-1984 నాడు మ. 3 గం. వరకు అందుకొనబడి, అదేరోజు మ. 3-30 గం.కు తెరువబడును. టెండర్లు రిజిష్టర్డు పోస్టుద్వారా కూడా 6-2-84 మ 3 గం. వరకు అందుకొనబడును పై తేదీ మరియు సమయం దాటిన తర్వాత పోస్టుద్వారా అందుకోబడిన టెండర్లు వెంటనే తిరస్కరింపబడును.

5) ఎ) పైన తెల్పిన ధరావతు సొమ్మును (EMD) రెవెన్యూ డిపాజిట్స్ క్రింద జమచేసి, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎల్ఎండి కాలనీ పేర్న ఎండార్స్ చేయవలెను.

బి) చీఫ్ ఇంజనీర్, ఎస్.ఆర్.ఎస్.పి.తో రూ. 1.00 లక్ష (ఒక లక్ష రూపాయలు మాత్రం) ను నగదుగాగాని లేదా బ్యాంక్ గ్యారంటీ రూపంలోగాని స్థిరమయిన సెక్యూరిటిగా డిపాజిట్ చేయు టెండర్‌దారులకు పైన తెల్పిన విధముగా 1½% ధరావతు సొమ్మును బదులుగా గరిష్టంగా రూ. 75,000 లకు లోబడి 1% వంతున చెల్లించుటకు రాయితీ ఇవ్వబడును.

సి) టెండర్‌దారుడు చీఫ్ ఇంజనీర్, ఎస్ ఆర్ ఎస్ పి లో రూ. 1.00 లక్ష లంప్‌సం డిపాజిట్ గలిగివుండనిపక్షంలో అట్టి టెండర్‌దార్లు ధరావతులో పాత మరియు కొత్త రేట్ల ప్రకారం ఏర్పడు వ్యత్యాసపు సొమ్మును అనగా 1% సమమైన మొత్తానికి షెడ్యూల్ బ్యాంక్‌నుండి బ్యాంక్ గ్యారంటీపొంది దాఖలుచేయాలి.

డి) టెండర్ డాక్యుమెంట్‌లకై దరఖాస్తు చేయునపుడు టెండర్‌దారుడు తన రిజిస్ట్రేషన్ కాపీని జతపర్చవలెను.

5) ఏ కారణములు తెలుపకనే ఏదేని టెండర్‌ను పూర్తిగా లేక పాక్షికంగా తిరస్కరించి అధికారం ఈ క్రింది సంతకందారునికి గలదు.

(సం) ఎల్. వి. రావు
జి వి సి IV. ఎం.ఎల్.డి. కాలని

స్థలం: ఎల్.ఎమ్.డి.సి.కాలని

DIPR No. 111/C2/Advt 1/84

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సూపరింటెండింగు ఇంజనీరు (జనరల్) కార్యాలయం,
సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్సు,
టాంకి బండ్ రోడ్, హైదరాబాదు. ఏ. పి.

టెండరు నోటీసు

నెం. 19/SE(G)/MCH/83-84 తేది: 13-1-1984

1. ఈ క్రింది పనులు చేయుటకై సీలు వేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) వారిచే ఎం. సి. హెచ్. ఆఫీసు, సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్‌బిల్డింగ్, బ్యాంక్‌బండ్, హైదరాబాద్‌లో గల తమ కార్యాలయంలో ది. 15-2-1984 నాడు మ. 3 గం.వరకు అందుకొనబడి అదేరోజు మ. 3-30 గం. లకు తెరువబడును.
2. టెండర్ షెడ్యూల్ ఖరీదు వాపసు చేయబడదు, మరియు ఏదేని ఇతర పనులకు సర్దుబాటు చేయబడదు.
3. ఏ కారణములు తెలుపకుండగనే ఏదేని లేక అన్ని టెండర్‌లను తిరస్కరించు అధికారం ఈ క్రింది సంతకం దారునికి గలదు.

అర్హత: III వ తరగతి & అపైన.
టెండరుకై దరఖాస్తులు చేరుటకు ఆఖరుతేదీ: 25-1-84 సా. 4-30 గం.
షెడ్యూళ్ళు లభించు తేది: 2-2-84 నుండి 6-2-84 వరకు.

ఇతర వివరాలు సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్) వారి కార్యాలయం, ఎం.సి.హెచ్. నుండి పొందవచ్చును. ప్రతి బిడ్డరు కేటుడుగా తెల్పిన ధరావతు సొమ్మును చలానుద్వారా ఎం. సి. హెచ్. ట్రెజరీలో గాని లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిటీ బ్రాంచ్‌లో గాని చెల్లించవలెను. డిమాండుడ్రాఫ్టు అంగీకరించబడదు. షెడ్యూళ్ళు సప్లయ్‌కుగాను దరఖాస్తులో పాటు షెడ్యూళ్ళ ఖరీదుకు సంబంధించి చలానుయొక్క ట్రిప్లికేటు కాపీలను మాత్రమే జతపర్చి పంపవలెను. ఒకవేళ దరఖాస్తులోపాటు చలానుయొక్క ట్రిప్లికేటుకాని గాకుండావేరే ఏదైనా కాపీ జతపర్చి పంపినచో షెడ్యూళ్ళు సప్లయ్ చేయబడవు.

వ. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము మొత్తం	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	పని పూర్తికి గడువు
1	2	3	4	5
1)	ఎక్ మినార్ మసీదు నుండి ఐడాస్ ఫూట్ బ్రిడ్జి వరకు రోడ్డును బలపర్చుట మరియు రీకార్పెటింగ్ చేయుట. (హాట్ మిక్స్)	11,600	రూ. 55/-	1 నెల
2)	బకారీ ఫూట్ బ్రిడ్జ్ నుండి మలేపల్లి మసీదువరకు పాంపల్లి హాస్పిటల్ మీదుగారోడ్డును బలపర్చుట మరియు రీ కార్పెటింగ్ చేయుట. (హాట్ మిక్స్)	18,750	-డిటో-	-డిటో-
3)	మలేపల్లి మసీదునుండి నోబుల్ టాకీసు (అన్వరుల్ ఉలం కాలేజి వెనుక) వరకు రోడ్డును బలపర్చుట మరియు రీ కార్పెటింగ్ చేయుట. (హాట్ మిక్స్)	8875	-డిటో-	-డిటో-
4)	భోయిగూడ కమాన్ నుండి నాంపల్లి హాస్పిటల్ వరకు సుల్తాన్ నవాజ్ జంగ్ దేవిడి మీదుగా రోడ్డును బలపర్చుట మరియు రీకార్పెటింగ్ చేయుట. (హాట్ మిక్స్)	19,000	-డిటో-	-డిటో-
5)	మెహదీపట్నంనుండి అంబా టాకీస్ వరకు రోడ్డును బలపర్చుట మరియు రీకార్పెటింగ్ చేయుట. (హాట్ మిక్స్)	6575	-డిటో-	-డిటో-

(సం) ఎస్. సి. లక్ష్మణాచార్లు.
సూపరింటెండింగ్ ఇంజనీర్ (జనరల్)
ఎం. సి. హెచ్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు మరియు భవనముల శాఖ

ప్రజా పనుల విభాగము

ఫోన్ నెం. 863 తంతి : సూపర్ వేను-రోడ్సు విజ్ఞా.

సూపరింటెండింగు ఇంజనీరు [రహదారులు మరియు భవనములు]

శాఖ వారి కార్యాలయము, కర్నూలు సర్కిల్, కర్నూలు.

టిట్ టెండరు నోటీసు నెం. 18/83-84 తేది : 3-1-84

ఈ దిగువ తనబరచిన పనులకు లమ్సమ్ కంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు మరియు భవనముల) శాఖ మిక్యాంపు, కర్నూలు వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజా పనుల శాఖల తదను గుణమయిన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కంట్రాక్టర్లు మరియు పేరు పొందిన కంపెనీల వద్ద నుండి క్రింద 8వ కాలములో తనబరచిన కంట్రాక్టరుల నుండి 21-2-1984 తారీకున సాయంత్రము 3-00 గంటలవరకు (హిందూ దేశ కాలమానంప్రకారం) అందుకొనబడి, అదే రోజున సా. 3-30 గం.కు సూపరింటెండింగ్ ఇంజనీరువారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేతగాని తెరువబడును.

టెండరు షెడ్యూల్సు కొరకు వంపనున్న దరఖాస్తులను 6వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూల్ల కొరకు గాను 5వ కాలములో తనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి శాఖకు "882 ప్రజా పనులు రెమిటెన్స్ III అదర్ రిమిటెన్సు" జమాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీలో జమకట్టి సదరు చలాను మరియు కంట్రాక్టరుగా నమోదైన ధృవపత్రము వారి దరఖాస్తులతో తప్పక జత పరచవలయును. టెండరు పత్రముల ఖరీదు కాల్ డిపాజిట్లు రూపంలో గాని మరియు యితరమైన డిపాజిట్ల రూపములో గాని అంగీకరింపబడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళ పైకము వాపసు చేయబడదు.

(2) పై నుదహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూళ్ళ కొరకు గాను 4-2-84 తారీకున సాయంత్రము 5-00 గంటల వరకు స్వీకరింపబడును. ఆ తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు.

(3) అర్హత గల ధరకాస్తు దారులకు 15-2-84 నుండి 16-2-84 తారీకు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూళ్ళు యివ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టులో ఎట్టి పరిస్థితులలోను పంపబడవు.

(4) 3వ కాలములో తనబరచిన ప్రథమ దరావత్తు సొమ్ము 843 సివిల్ డిపాజిట్సు రెవిన్యూ డిపాజిట్సుకు ఆయా పనుల కెదురుగా 5వ కాలములో పైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి శాఖకు జమకట్టవలయును. చెక్కులు గాని మరియే ఇతర డ్రాఫ్టులు గాని అంగీకరింపబడవు. బ్యాంకు గ్యారెంటీ ద్వారా 4వ కాలములో జమపరచవలసిన సొమ్ము క్రాసు డిమాండు డ్రాఫ్టు ద్వారా ప్రథమ దరావత్తు కట్టిన రీతిగానే అగ్రిమెంటు వ్రాయు సమయమున జమపరచవచ్చును. చీఫ్ ఇంజనీయరు (ర.భ.) వారికి ఒకేసారిగా రూ. 1,00,000 లు దరావత్తు సొమ్ము కట్టి తదనుగుణ సదుపాయములు పొందియున్న వారు, 3వ కాలములో తనబరచిన దరావత్తు సొమ్ములో 2/3వ వంతు కట్టిన మెదల చాలును.

(5) ఆలస్యముగా కాని, ప్రథమ ధరావత్తు లేకుండ కాని సమర్పించబడిన టెండర్లు అచ్చిరముగా నిరాకరింపబడును.

(6) ఏ అవాంతర కారణముల చేతనైనను టెండరు స్వీకరించు తేదిన కార్యాలయము మూయబడిన యెడల తిరిగి కార్యాలయము పనిచేయు రోజున నిర్దేశింపబడిన వేళయందు స్వీకరింపబడును.

(7) సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజా పనులు రహదార్లు మరియు భవనములు. కర్నూలు వారు ఏ టెండరు అయినను, అన్ని టెండర్లను ఏ కారణమును నుదహరించికయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగియున్నారు.

వ. నెం.	పని పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము చలాన లేక డిమాండు డ్రాఫ్టు ద్వారా	ప్రథమ ధరావత్తు సొమ్ము బ్యాంకు గ్యారంటీ ద్వారా అగ్రిమెంటు వ్రాయు సమయమున	ధరావత్తు సొమ్ము చెల్లించ వలసిన ఇ.ఇ(ర.భ) వివరములు	టెండరు షెడ్యూల్సు ఖరీదు అమ్మకపు వన్నులో సహా	పని పూర్తి చేయుటకు నిర్ణయ కాలం	పనికి టెండర్ పెట్టుటకు అర్హుడైన కాంట్రాక్టరు తరగతి
1	2	3	4	5	6	7	8
1)	ఎదూరు-కర్నూలు రహదారియందు కి.మీ. 291/0 నుండి 307/0 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు.	రూ. 11400	రూ. 7600	ఇ.ఇ.(ర.భ) నంద్యాల	రూ. 52.15	నెలలు 2	2 వ తరగతి అపై
2)	బనగానపల్లి-పాణ్యంరహదారియందు కి. మీ. 0/0 నుండి 26/6 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు.	9000	6000	డిటో	డిటో	డిటో	డిటో
3)	కోయిలకుంట్ల-జమ్మలమడుగు రహదారి యందు కి.మీ. 15/0 నుండి 30/675వరకు ఉపరితలము బాగు చేయుట మరియు తాడురోడ్ చేయుట.	8250	5500	డిటో	డిటో	డిటో	డిటో
4)	ఆళ్ళగడ్డ-సుద్దవల్లి రహదారి యందు కి. మీ. 0/0 నుండి 4/0 వరకు ఉపరితలము బాగుచేయుట మరియు తారు రోడ్ చేయుట.	6900	4600	డిటో	డిటో	డిటో	3 వ తరగతి
5)	దాగలమర్రి-మహాదేవపురము రహదారియందు కి. మీ. 0/0 నుండి 25/0 వరకు ఉపరితలము బాగు చేయుట మరియు తారు రోడ్ చేయుట (భాగము కి. మీ. 0/0 నుండి 8/0 వరకు).	11475	7650	డిటో	డిటో	డిటో	2 వ తరగతి
6)	నెల్లూరు-బళ్ళారి-బాంబే రహదారి యందు కి. మీ. 226/0 నుండి 232/0 వరకు ఉపరితలము బాగు చేయుట మరియు తారురోడ్ చేయుట.	10500	7000	డిటో	డిటో	డిటో	డిటో
7)	నెల్లూరు-బళ్ళారి-బాంబే రహదారి యందు కి మీ. 220/2 నుండి 226/0 వరకు ఉపరితలము బాగు చేయుట మరియు తారురోడ్ చేయుట.	11250	7500	డిటో	డిటో	డిటో	డిటో
8)	నెల్లూరు-బళ్ళారి-బాంబే రహదారి యందు కి. మీ. 234/0 నుండి 248/4 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు.	9540	6360	డిటో	డిటో	డిటో	డిటో
9)	పొన్నపల్లి - బనగానపల్లి-గాజులపల్లి రహదారి యందు కి. మీ. 50/0 నుండి 72/2 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు.	8025	5350	డిటో	డిటో	డిటో	డిటో
10)	బంగారు-నంద్యాల రహదారి యందు కి మీ. 182/6 నుండి 192/5 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు	10980	7320	డిటో	డిటో	డిటో	డిటో
11)	గుత్తి-పత్తికొండ-ఆదోని రహదారియందు కి.మీ. 32/0 నుండి 50/0 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు.	9000	6000	ఇ. ఇ. (ర. భ) కర్నూలు	డిటో	డిటో	డిటో
12)	గుత్తి-పత్తికొండ-ఆదోని రహదారియందు కి.మీ. 50/0నుండి 70/0 వరకు కాలక్రమమున చేయు మరమ్మత్తులు	9000	6000	డిటో	డిటో	డిటో	డిటో
13)	గుంతకల్ - తుంగభద్ర రహదారి యందు కి. మీ. 57/0 నుండి 73/0 వరకు కాలక్రమమున చేయు మరమ్మతులు	9000	6000	డిటో	డిటో	డిటో	డిటో

(సం) యల్. బాల గంగాధర రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ర. భ)
కర్నూలు సర్కిలు, కర్నూలు.

DIPR No: 113/Advt.I/C2/84

నూజివీడులో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో విజేతలైన హైదరాబాదు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జట్టుకు ఆర్. డి. వో. శ్రీ పి. వి. రామారావు బహుమతి ప్రదానం గావించినప్పటి చిత్రం.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతం అభివృద్ధికి రు. 20 లక్షలు మంజూరు

హైదరాబాద్, జనవరి 17 :

పార్లమెంటు సభ్యుడు శ్రీ నంది ఎల్లయ్య ఇటీవల సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని ముదికివాడలను సందర్శించి అక్కడి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొన్నారు. కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ నవాబ్ మహబూబ్ ఖాన్, బోర్డు సభ్యుడు శ్రీ డి. నరసింగరావు ఆయనవెంట వున్నారు.

ఈ ప్రాంతంలో వీధిదీపాలు, రోడ్లు, డ్రయినేజి, మంచినీటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలు ఆయన్ను కోరారు. కంటోన్మెంటు అధికారులు నిధులకొరతవల్ల ఎలాంటి సదుపాయాలూ కల్పించడంలేదని వీరు ఫిర్యాదు చేశారు.

ఈ ప్రాంతం ప్రజలకు 20 నూతన వధకంకింద రక్షణశాఖనుంచి పట్టాలు ఇప్పించే ఎర్పాటు చేస్తానని శ్రీ నంది ఎల్లయ్య వారికి హామీఇచ్చారు.

2 లక్షల జనాభావున్న ఈ ప్రాంతానికి ప్రస్తుతం 11లక్షల గాలన్లనీరు సరఫరా చేస్తున్నారని, దీనిని 30 లక్షల గాలన్లకు పెంచాలని ప్రజలుకోరారు. కంటోన్మెంట్ ప్రాంతంలో వివిధ సదుపాయాల అభివృద్ధికి, వాహనాల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వంనుంచి ప్రత్యేక గ్రాంట్‌గా 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని, రక్షణశాఖ ఇలా గ్రాంట్ మంజూరు చేయడం ఇదే ప్రథమమని ఆయన తెలియ జేశారు.

ఈ ప్రాంతంలో వివిధ సదుపాయాల కల్పన గురించి రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ చర్చలు జరుపుతామని, ఎక్కువగా నిధులు మంజూరు చేయించడానికి ప్రయత్నిస్తామనీ పార్లమెంట్ సభ్యుడు హామీఇచ్చారు.

ఈ ఎర్పాటన అనంతరం రసూల్‌పురా ఇందిరమ్మ నగర్‌లో బహిరంగసభ జరిగింది. పౌరవిమానయాన శాఖను చేపడిన అక్కడి స్థలాలను గుడిసెల్లో ఉంటున్న వారికి పట్టాలుగా ఇవ్వాలని అక్కడివారు శ్రీ ఎల్లయ్యను కోరారు.

శ్రీ ఎల్లయ్య అక్కడ ఒక చర్చికి ప్రారంభోత్సవం చేశారు.

బహిరంగసభలో శ్రీయుతులు ఎల్లయ్య, డి. నరసింగరావు, నవాబ్ మహమ్మద్ ఖాన్ ప్రసంగించారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని బలపరచవలసిందిగా శ్రీ ఎల్లయ్య ప్రజలను కోరారు.

★ క్రొత్త తరహా టయ్యాబెట్టమీ

న్యూఢిల్లీ, జనవరి 17

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్‌వద్ద గల జిలా ఆసుపత్రిలో సర్జన్లు విజయవంతంగా క్రొత్త తరహాలో 300 మంది స్త్రీలకు కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు జరిపారు. ఇది చాలా సూక్ష్మమయిన పద్ధతి కూడా అని సర్జన్ శ్రీ గార్గ్ చెప్పారు.

పొత్తికడుపుపై అర్ధ సెం. మీ మేరకు చిన్న రంధ్రం చేస్తారు ఫెలోపియన్ ట్యూబ్‌లను పోర్సెప్ ద్వారా బయటకు తీసుకు వస్తారు. బయట్ మోస్తరుగా ఏర్పడిన అరంధ్రాన్ని ట్యూబెక్టమీ జరిగాక మూసివేస్తారు. అక్కడ కట్టుకట్టుతారు. ఇదిసులభతమయినది. ఐదారు గంటలయాక ఆ స్త్రీ మామూలుగా నడవవెళ్లి పోవచ్చు.

★ ఉద్యోగం రాదా? రానేరాదా?

బి. సాధ్వీమణి జోసెఫ్ అనే అమ్మాయి ఇంగ్లీషు లిటరేచరితో బి. ఏ. పాసైంది. ఏనాడో 1971లో హైదరాబాద్ ఉపాధికల్పన కేంద్రంలో ఆమె తన పేరు నమోదు చేయించుకుంది. ఆతరువాత అప్పుడప్పుడు ఆ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే వుంది. పేరు నమోదు చేసి (నెం. 3773/71) 13 ఏళ్ళు గడిచినా ఇంతవరకూ ఒక్కకాల్ లెటర్ కూడా ఆమెకు రాలేదు. ఈ 13 ఏళ్ళ కాలంలో ఎక్కడా ఏ ప్రభుత్వ కార్యాలయంలోనూ ఖాళీ రాలేదా? ఈ ప్రశ్న ఆమె అడుగుతోంది. ఉపాధికల్పన కేంద్రంవారు తనకు ఉద్యోగం చూపే లోపున వయసు దాటి పోతుందేమో నని పాపం ఆమె ఆందోళన చెందుతోంది.

మహిళలకు 30 శాతం ఉద్యోగాలు కేటాయించామని చెప్పుకుంటున్న తెలుగుదేశం ప్రభుత్వం అయినా ఈమెకు ఉద్యోగం ఇస్తుందేమో చూడాలి, మహిళల కోసం ఎన్నో పథకాలు చేపడుతున్నామని చెపుతున్న దృష్ట్యా ఇప్పటికైనా తనకు ఉద్యోగం వచ్చేటట్టు చూడాలని ఆమె కోరుతోంది

★ రక్తపు పోటుకు ప్లాస్టర్లు

లండన్, జనవరి 17 :

అధిక రక్తపు పోటును తగ్గించడానికి కొత్త చికిత్సావిధానం కనిపెట్టి ఉంది. ఈపద్ధతి ద్వారా రోగులు తమ వంటికి ప్లాస్టరు అతికించుకుంటారు. ఈ ప్లాస్టరు ద్వారా చర్మం గుండా రోగుల శరీరంలోనికి వారం రోజుల పాటు రక్తపు పోటును తగ్గించే మందు నిరాటంకంగా సప్లయ్ అవుతుందని వైద్య విషయాల వార పత్రిక "లాన్సెట్"లో ప్రచురించబడింది.

వారానికొకసారి ఈ ప్లాస్టర్లను రోగులే స్వయంగా మార్చుకోవచ్చును. ఈ స్టార్టర్లలో బ్లోనోడైన్ ఉంటుంది. నోటితో తీసుకునే మందులకన్నా ఈమందువల్ల ఏర్పడే ఇతర దుష్ఫలితాలు తక్కువ.

ఈపద్ధతిని అనుసరించడం రోగులకు తేలిక అని కూడా ఈరిపోర్టు పైసంతకాలు పెట్టిన నలుగురు అమెరికన్ డాక్టరు తెల్పారు.

లాంగ్‌బీచ్ (కాలిఫోర్నియా) లోని వెటరన్స్ అడ్మినిస్ట్రేషన్ సెంటర్‌లో ఇర్వినేలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఈ ప్లాస్టర్లను వాడిన 20 మంది రోగులలో 12 మందికి రక్తపు పోటు మామూలు స్థాయికి వచ్చినట్టు వారు తెల్పారు.

బస్సు బోల్తా : ఇద్దరి మృతి :

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17 :

కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట నుండి అశ్వరావుపేటకు వెళుతున్న ఒక ప్రైవేటు బస్ సింగరాయపాలెం వద్ద బోల్తాపడగా ఇద్దరు మరణించారు. అందులోని ప్రయాణీకులు గాయపడ్డారు.

గాయపడిన వారిలో ముగ్గురిని చికిత్స నిమిత్తం మచిలీపట్నం ఆసుపత్రిలో చేర్చారు. మిగతా ముగ్గురికి వైద్యం చేసి పంపించారు.

బస్సు ఇంటుమిడ్డి-పెదన రోడ్‌పై గురువారం మధ్యాహ్నం ఈ ప్రైవేటు బస్ రోడ్డు పైపుకు వచ్చి ఎలక్ట్రిక్ స్థంభాన్ని ఢీకొన్న పిదప తలక్రిందులు కాగా సూపర్‌వైజర్ శ్రీ తోట నాగేశ్వరరావు, కీనర్ శ్రీ వల్లభ ప్రసాదరావు అక్కడి అక్కడే చనిపోయినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానం వల్ల తెలుస్తోంది.

పెదన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి.

1వ బహుమతి : ఎల్జీ మోనో ప్రైజ్ రేటు రు. 13,000 నగదు. 2 రెండవ బహుమతులు : తలా రు రేటు రు 9,000 నగదు బహుమతులు : క్వార్టర్ ప్రైజ్ రేటు నగదుగాను రు. 900 నగదు బహుమతులు.

200 పిక్చర్-కమ్-గ్రీటింగ్‌కార్డు ప్రతి వారం !

- 100 మూడు స్పీడ్ పిక్చర్-కమ్-గ్రీటింగ్‌కార్డు తగ్గింపు రేటు రు 480/-.
- 100 రెండు స్పీడ్ పిక్చర్-కమ్-గ్రీటింగ్‌కార్డు తగ్గింపు రేటు రు. 315/-.
- 100 రెండు కాలర్ లాంప్ బ్రాండెడ్ తగ్గింపు రేటు రు 220/-.

పని చెయ్య లింక్ పరకం క్రింద అమ్మకాలు పెంచేందుకు ఉద్దేశించిన పథకం.

ఈ క్రింద మూడు పద్ధతుల్లో, ఏ పక్షమందు కూడా 57 పక్షే విధంగా 15 నుంచి 23 వరకే అంకెలు వాడేం.

18+23+16 = 57 ఉదాహరణకి
17 19 21
22 15 20

పూర్తి చేయవలసిందల్లా : ఇదే విధంగా ఎడు చూసినా 60 పక్షే విధంగా మూడు పద్ధతుల్లో 16 నుంచి 24 వరకూ అంకెలను వాడాలి.

మీ ఎంపికలను, తగ్గుగానికం పైన, లేదా పోస్ట్ కార్డు పైన బంగ్లీను లేదా కాంబినేషన్ మాత్రం వారి 15 రోజులలోగా పంపించండి. పక్షాన్ని నుంచి ఎవరికి ఎంపికలు లేదో వారికి బిల్లు కట్టకుండా పక్షాన్ని పిర్యాదుతో ఆ వారంలో అందిన కట్టు ఎంపికల ఆధారంగా ప్రతి వారం తగ్గింపు రేటుకు బహుమతులను యిస్తాము. ఎప్పటికంటే పోస్ట్ ద్వారా తెలియజేస్తాము బిల్లుకు నిర్ణయం తుది నిర్ణయం అన్న విధానాలు బిల్లు కార్యకలాపాల వివరాలు రోజు ఉంటాయి.

PRIMIER ELECTRONICS (TEL)
Post Box No. 6208, Ramesh Nagar, New Delhi-110015

రైల్వేసర్వీస్ కమీషన్ కార్యాలయం మార్పు

హైదరాబాద్, జనవరి 17 :

సికింద్రాబాదులోని రైల్వే సర్వీసు కమీషన్ ఆఫీసును సిస్టర్ ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆవరణలోని కొత్త భవనంలోకి మార్చారుండి. 18వతేదిని దీనికి దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ పి. ఎస్. మెహరి ప్రారంభోత్సవం చేస్తారు. కొత్తచిరునామా, రైల్వే సర్వీసు కమీషన్, బి ఆర్. బి. ఎస్. ఇ. టి. కాంప్లెక్సు, లాలాగూడ పోస్టు, సికిందరాబాద్ 500017.

కాంగ్రెస్ (ఐ) ఎమ్మెల్యే హత్య

పాట్నా, జనవరి 17 :

కాంగ్రెసు (ఐ) శాసనసభ్యుడు శ్రీ రాంసగినాసింగ్‌ను ఇటీవల కొందరు తుపాకితో కాల్చి చంపిన సందర్భంగా పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు.

పాండిచేరి ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, కారైకల్.

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలియ పర్చిన పనులకు అర్హత గల కంట్రాక్టర్ల నుంచి సీలువేసిన టెండర్లను భారత రాష్ట్రపతి తరపున కోరబడుచున్నవి.

వ. నెం.	పని పేరు.	సుమారు అంచనా విలువ.	ధరావతు డిపాజిటు.
1.	యానాంవాటర్ వర్క్సునందుకొత్తగా నిర్మించిన వాటర్ ట్రీట్ మెంటు ప్లాంటుకు బోర్డెడ్‌వైర్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట.	రు. 49006	రు. 1225

టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. I ప్రజాపనులశాఖ, కారైకల్ వారిచే 6-2-84 సా. 3-30 గంటల వరకు స్వీకరించ బడి అదేరోజు సా. 4.00 గంటలకుతెరువబడును. టెండరుఫారములు, కంట్రాక్టు నిబంధనలను 27-1-84 సా. 5 గంటల వరకు అసిస్టెంట్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. యానాం. మరియు ఇ. ఇ. I పి.డబ్ల్యు.డి ప్రజా పనుల శాఖ, కారైకల్ వారి నుంచి రూ 25+సేల్సు టాక్సు (ఇరవై యైదు రూపాయల మాత్రం మరియు అమ్మకం పన్నుతో) చెల్లించి పొందవచ్చును.

ధరావతును నిర్ణయించిన పద్ధతిలో చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు నిరాకరించబడును.

ఎం. పేకి మొహిద్దీన్, బి. ఇ.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ I.
డివిజన్ I, పి. డబ్ల్యు. డి. కారైకల్.

No Info/453 SE[T]/Advt/83.

కేరళ స్టేట్ లాటరీస్

No. Pub/190/Results/84/DSL Dt. 12-1-1984

తేది 12-1-1984 న సెయింట్ థామస్ హైస్కూల్, మరంగట్టుపిల్లి, కొట్టాయం జిల్లాలో జరిగిన కేరళ స్టేట్ లాటరీస్ 190 వ క్రిస్టమస్ క్రొత్త సంవత్సర బంపర్ డ్రా ఫలితములు :—

XX MX AX SX NX YX

మొదటి బహుమతి : రూ. 27,00,000. 175048

కన్సోలేషన్ బహుమతి రూ. 1000/—
175048 175048 175048 175048 175048

రెండవ బహుమతి :
రూ. 2,00,000. 758459

మూడవ బహుమతి రూ. 50,000.
487652 842286 782571 721266 626042 818772

నాల్గవ బహుమతి :రూ. 10,000.
295696 419973 659512 866449 232712 608284

అయిదవ బహుమతి : రూ. 5000.
106682 687861 114714 622566 592922 529688

ఆరవ బహుమతి : — రూ. 1000.
364807 260751 452737 124951 583571 463350
560182 534700 350204 184572 234927 818736
391872 600840 293089 662369 574811 258843
226659 592818 395610 111665 545724 512751
536792 598515 414905 761402 571197 805991

ఏడవ బహుమతి : రూ. 500.
340605 542802 281277 824491 346859 405423
827721 161332 526942 384697 559294 720295
585377 753378 450571 681441 388103 115626
328164 209161 137136 506482 837931 290112
747535 387934 318145 337558 325407 116182
259305 385083 520568 620400 198877 161894
226609 831827 700057 701881 120148 571999
425029 209136 103771 417982 592511 619778
364808 343920 776924 495963 251258 463840
210880 446812 727537 718190 816353 586417

ఎనిమిదవ బహుమతి రూ.100. మొదటి బహుమతి గెలుపొందిన నెంబరుకు చివరి మూడు సంఖ్యలు '048' తో అన్ని సీరీస్‌లలోనూ అంతమగు అన్ని టిక్కెట్లకు.

తొమ్మిదవ బహుమతి: రూ. 50. రెండవబహుమతి గెలుపొందిన నెంబరుకు చివరి మూడు సంఖ్యలు '459'తో అన్నిసీరీస్‌లలోనూ అంతమగు అన్నిటిక్కెట్లకు.

పదవ బహుమతి : రూ. 20. అన్ని సీరీస్‌లలోనూ ఈ క్రింది మూడు సంఖ్యలతో అంతమగు అన్ని టిక్కెట్లకు : '055'.

పదకొండవ బహుమతి రూ. 10. అన్ని సీరీస్‌లలోనూ ఈ క్రింది రెండు సంఖ్యలతో అంతమగు అన్ని టిక్కెట్లకు : '95'

బహుమతి విజేతలు అతని/ఆమె సంతకమును లేదా వేలిముద్రనువేసి, పూర్తి పేరు, చిరునామాను బహుమతి లభించిన టిక్కెట్టు వెనుకభాగమున వ్రాయవలెను. బహుమతి లభించిన టిక్కెట్లు దాఖలపర్చు విషయంలో టిక్కెట్లు వెనుక ముద్రించిన సూచనలు చూడండి. ఖచ్చితమైన ఫలితాల ప్రకటనలో మిక్కిలి శ్రద్ధ గైకొనబడినది. అయినప్పటికీ విజేతలు కేరళ రాష్ట్ర ప్రభుత్వ గజెట్‌లో ప్రకటించిన ఫలితాలను తమ నెంబర్లతో సరిచూసుకొన వలెను.

మొదటి, రెండవ బహుమతి గెలుపొందిన టిక్కెట్లు కౌంటర్ ఫాయిల్స్‌ను ఈ డైరెక్టరేట్‌లో విక్రేతలు దాఖలుచేసుకొనవలెను. మూడు నుంచి 7 వ బహుమతి గెలుపొందిన టిక్కెట్లు కౌంటర్ ఫాయిల్సును ఆయా డిస్ట్రిక్ట్ లాటరీ ఆఫీసులలో బహుమతి క్లెయిము కోసం దాఖలు చేసుకొనవలెను.

7 లక్షలకు మించి టిక్కెట్లు అమ్మినందుకు అంబాసిడర్ మార్కు—4 కారు బహుమతికి అర్హత పొందిన ఏజెంట్లు :

1. పి. విద్యాధరన్, సుంబలా బేకరి, జెట్టిరోడ్, అలెప్పీ.
2. ఎస్. ఎస్. మెమోరియల్, గెస్ట్‌హౌస్, రాబిన్‌సన్ రోడ్, పాల్గాట్.

గరిష్టసంఖ్యలో టిక్కెట్లు అమ్మినందుకు బహుమతికి అర్హులైన ఏజెంట్లు :

(1) పి. విద్యాధరన్, సుంబలా బేకరి, జెట్టిరోడ్, అలెప్పీ. రు.5000.
(2) ఎస్. ఎస్. మెమోరియల్, గెస్ట్‌హౌస్, రాబిన్‌సన్‌రోడ్, పాల్గాట్. రు. 2500
(3) జి. షణ్ముగం, సరస్వతి విలాసం, సులయప్పన్‌సిగన్, తిరుచి—10 రు.2500
(4) ఎం. మహమద్ ఖాన్ లండ్ (బయర్స్), లక్కీ సెంటర్, తంపన్‌పార్కు, తిరువేంద్రం, రు. 1000. (5) సబితా ఎం.అబెన్, స్టేట్ లాటరీడిస్ట్రిబ్యూటర్స్ హౌస్‌కట్ల, మంగుళూరు — 575001. రూ. 1,000. (6) ఎం. కే. అబీజ, కైరాలి ఏజన్సీ, తంపన్‌పార్కు, తిరువేంద్రం. రు. 500. (7) కె. ఎస్. సత్యనారాయణ, భాగ్యలక్ష్మి ఏజన్సీస్, రాయల్ టాకీస్ ఎదుట, సులాన్‌బజార్, హైదరాబాద్—1. రూ. 500. (8) పారస్ కుమార్, 13/3, పంచ్‌వార్, న్యూఢిల్లీ—రు. 500. (9ఎ) జి. ఎస్. భాటియా, భాటియా లక్కీ సెంటర్, ఎదారోడ్, అహమదాబాద్—10, రు. 250. (9 బి) సతీష్ భారతి, 3/2, తన్జ్ అన్ కైలాస్, డి. డి. ఏ. ఫ్లాట్, న్యూఢిల్లీ—24, రు. 250. (10) బాలాజీ ఏజన్సీస్, 75/1, పాస్టిటల్‌రోడ్, బాలేపేట (కాస్, బెంగుళూరు—53, రూ.500. (11) విష్ణుఏజన్సీస్,నెం.11,కె.జి.రోడ్,బెంగుళూరు—9. రూ.250.

191 వ డ్రా తేది 31-1-1984
యొక్క ప్రయిజులతో
టిక్కెట్లు S, T, U, W & X సీరీసులో
టిక్కెట్టు వెల రూ. 2/-మాత్రమే
Gram: 'Keriot' Phone: 65230/61195/65448

వికాస్ భవన్,
తిరువేంద్రం— 695033.

కె. మాధవన్ నాయర్
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. పౌష శు. పూర్ణిమ: బుధవారం

1984వ సం. జనవరి 18 బుధవారం, శు. పూర్ణిమ : సా. 7.35, పునర్వసు : సా. 6.27, వర్జ్యం : ఉ. 7.39 ల 9.05 కు. రా. 1.33 ల 2.58 వరకు

1984వ సం. జనవరి 19 గురువారం, బ. పాడ్యమి: సా. 4.09, పుష్యమి : వ. 3.45, వర్జ్యం : రా. 3.03 మొదల 4.28 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. పౌష శు. పూర్ణిమ, బుధవారం

కాశ్మీరులో అల్లర్లు

కాశ్మీరులో పెద్దఎత్తున అల్లరులు చెలరేగుతున్నాయి. రెండు వేలమందికి పయిగా గాయపడ్డారని, తొమ్మిదిమంది మరణించారని కాంగ్రెసు (ఇందిర) పార్టీవారు అంటున్నారు. పోలీసు అధికారులు ఇంతమంది చనిపోలేదనీ, అందరు గాయపడలేదనీ అంటున్నారు. కాశ్మీరులో డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వం ప్రజలకి మేలు చేకూర్చలేకపోయినందుకు తమ నిరసనని తెలుపుతూ కాంగ్రెసు (ఇందిర) వారు ప్రదర్శనలు జరపటం మొదలుపెట్టారు. ప్రదర్శనలు శాంతియుతంగా జరగలేదు. కొట్లాటలూ, దోపిడీలూ, లాఠీఛార్జీలూ, తుపాకి కాలుపులూ జరిగాయి. ఎందరు గాయపడ్డారో, ఎందరు మరణించారో ఇంకా సరిగ్గా తెలియటంలేదు కాని పరిస్థితులు బాగా లేవని మాత్రం ఊహించవచ్చు. పోయినవారమే డాక్టరు ఫరూక్ అబ్దుల్లా, ఆయన తల్లి బేగమ్ అబ్దుల్లా కొత్తఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధీని కలుసుకున్నారు. ఈ సమావేశం ఫలితంగా నేషనల్ కాన్ఫరెన్సు, కాంగ్రెసు (ఇందిర) పార్టీల మధ్య విరోధాలు కొంత చల్లారుతాయని ఎందరో అనుకున్నారు. భారత దేశంలోని పెద్దరాష్ట్రాలలో కాశ్మీరు అతిముఖ్యమయినది. ఇది ఒక దేశంలో దేశంలాగ చెలామణి అవుతోంది. భారతదేశంనుంచి విడిపోతామని అంటూరని భయంతోనేనేమో కేంద్రంలో అధికారంలో ఉన్నవారు కాశ్మీరుకి చాలా ఎక్కువసహాయం చేస్తూవచ్చారు. ఇటువంటి రాష్ట్రంయొక్క ముఖ్యమంత్రితో కేంద్రంలో అధికారంలో ఉన్నవారు తగువు పెట్టుకోవటం ఆశ్చర్యకరంగానే ఉంటుంది. అయితే ఒకప్పుడు పండిత నెహ్రూ కాశ్మీరు నాయకుడు షేక్ అబ్దుల్లాని జెయిలుకి పంపటానికి వెనుతియ్యలేదు. కొన్ని సంవత్సరాలపాటు కారాగృహవాసం అనుభవించి కూడా చివరికి కాంగ్రెసువారితో సంధి కుదుర్చుకున్నారు. ఆయన కుమారుడు డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా వైఖరి భిన్నంగాఉన్నట్టు తోస్తుంది ఆయన ప్రతిపక్షాలవారితోనే ఎక్కువ స్నేహంగా ఉంటున్నారు. శ్రీమతి గాంధీ పార్టీవారు తమకి వ్యతిరేకంగా ప్రచారంచేసి ఉద్యమాలని ప్రోత్సహించేవారికి వ్యతిరేకంగా ప్రతి ప్రదర్శనలు చేయించినా ఆశ్చర్యంలేదు.

ప్రతిపక్షాల మధ్య ఐకమత్యం సమస్య

ప్రతిపక్షాలవారు కొందరు అచిరకాలంలోనే మదరాసులో సమావేశమవపోతున్నారని వార్తలు తెలుపుతున్నాయి. ఈ సమావేశానికి భారతీయజనతా, లోకదళం పార్టీలనేకాకుండా ఇతర ప్రతిపక్షాలవారిని కొందరిని సయితం తాము తీసుకురాగలమని తెలుగుదేశం నాయకులూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రీ అయిన శ్రీ రామారావు కలకత్తాలో పత్రికల విలేఖరులకి చెప్పారు. జనతావారు కొందరు కమ్యూనిస్టుపార్టీవారిని విమర్శించినా, ద్రావిడ కళగమ్ నాయకులు శ్రీ కరుణానిధి తమ శత్రువూ, అఖిలభారతీయ అన్నాద్రవిడ మున్నేత్రకళగమ్ నాయకులూ, తమిళనాడు ముఖ్యమంత్రిఅయిన శ్రీ రామచంద్రన్‌ని మదరాసు సమావేశానికి పిలవకపోయినా తాము ప్రతిపక్షాలమధ్య సమయిక్యతని పెంపొందించటానికి కృషిచెయ్యగలమని శ్రీ రామారావు అన్నారు. ఆయన మాటలలో కాంగ్రెసు (ఇందిర)పార్టీని వ్యతిరేకించటమే అతిముఖ్యం అన్న భావం బాగా బయటపడుతోంది. ఈ మధ్యనే భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ వాజపేయికూడా కాంగ్రెసు (ఇందిర) పార్టికి వ్యతిరేకంగా ఉండటమే ముఖ్యం అన్నారు. దేశంలో ప్రతిపక్షాలు పెద్ద ఐకమత్యంతో వ్యవహరించటం లేదు. శ్రీమతి గాంధీ నడుపుతున్న కాంగ్రెసు చీలికపార్టీని మించిన కాంగ్రెసుపక్షం ఇంకొకటి ఏదీలేదు. పశ్చిమబెంగాలులోని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని మినహాయిస్తే చెప్పుకోదగిన వేరే సిద్ధాంతాలమీద నిలబడి శ్రీమతి గాంధీతో పోటీపడగలిగిన రాజకీయపక్షమూ కనిపించదు. శ్రీయుతులు రామచంద్రన్, రామారావులు చలనచిత్ర నటులుగా ప్రజాదరణని పొందగలిగారు. వారులేని వారపార్టీలు గట్టిగా నిలబడగలవని నమ్మటం కష్టం. కాశ్మీరు సంగతి వేరు. ఆ రాష్ట్రంలో అధికారంలోఉన్న నేషనల్ కాన్ఫరెన్స్ ఒకే ఒక వ్యక్తిమీద ఆధారపడేపార్టీ కాకపోయినప్పటికీ దానికి షేక్ అబ్దుల్లాకీర్తి బాగా తోడుపడుతోందంటే సత్యదూరం కాదు ఈ పరిస్థితులు భారతదేశంలో పార్లమెంటరీ పద్ధతి ప్రజాస్వామ్య వ్యవస్థని పెంపొందించేట్లుగా లేవనే అనాలి. పాశ్చాత్యదేశాలలోవలే ఏ రాజకీయపక్షం వచ్చిపోయినా, ఎవరు అధికారంలోఉన్నా లేకపోయినా తామంతట అవే కొనసాగగలిగిన సంస్థలు రూపొందితే బాగా ఉంటుందని పిస్తుంది. ఇన్ని చీలిక రాజకీయపక్షాలు ఉండటమూ మంచిదికాదు.

దైనందిన జీవితంలో వికిరణాల ప్రభావం

శక్తి ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి ఏ పద్ధతి మయిన యానకము అవసరాలేకుండా ప్రయాణంచేసే భౌతిక దృగ్విషయానికి వికిరణము అని పేరు. అంటే శక్తి శూన్యంగుండా ప్రయాణంచేసే పద్ధతిని వికిరణం అంటారు.

నిత్యజీవితంలో మనం అందరమూ సహజ జనకాలు, కృత్రిమ జనకాలనుండి విడుదలకాబడుతున్న వికిరణాలమధ్య జీవిస్తున్నాము. ఈ వికిరణాలలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఎక్సుకిరణాలు, గామాకిరణాలు అల్పాకిరణాలు. వీటికిరణాలు న్యూట్రానులు. ఈ వికిరణాలన్నీ అయనీకరణ వికిరణాలు. అంటే ఈ వికిరణాలు పదార్థంగూడా ప్రయాణించినపుడు అవి పదార్థంలో ఉండే తటస్థ కణాలను విద్యుదావేశిత అయానులుగా మారుస్తాయి.

సహజవికిరణాలు మనమీద అనేకరకాలుగా వచ్చి పడుతున్నాయి. బాహ్యారోదసినుండి వచ్చే కాస్మిక్ కిరణాలు మనం నివసించేభూమిలో నిక్షిప్తమై యున్న రేడియో ధార్మిక పదార్థాలు విడుదలచేసే వికిరణాలు ఈ తరగతికి చెందినవి. ఈ విధమయిన వికిరణాలు మనమీద పడడంవల్ల మన ఆరోగ్యానికి హాని కల్గుతుంది.

వికిరణాలు మన మీద పడడంవల్ల మనకు కలిగే హాని అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. జనక స్వభావము. వికిరణతీవ్రత, మన మీద వికిరణంపడిన కాలమువంటి అంశాలనుబట్టి మన ఆరోగ్యానికి కలిగే హాని ఆధారపడి ఉంటుంది.

కృత్రిమ జనకాలయిన అణుబరియాక్టర్లు, ఎక్సురే గొట్టాలు విడుదలచేసే వికిరణాలవల్ల కూడా మనకు ఆపద సంభవిస్తుంది. సహజవికిరణానికి ఈ కృత్రిమ వికిరణం తోడవుతుంది. ఈ రకంగా సంభవించే విపత్తులను బాహ్యవిపత్తులు అంటారు.

మనం భుజించే ఆహారంలోఉండే రేడియోధార్మిక పదార్థాలవల్ల మనకు సంభవించే విపత్తును అంతర్ విపత్తులు అంటారు.

ఎక్సుకిరణాలు, గామాకిరణాలు మంచి చోదక శక్తిగల వికిరణాలు బాహ్యవిపత్తుల జాబితాలోగల ఈ రెండు వికిరణాలు పేర్కొనదగినవి. ఈ వికిరణాలు మన శరీరంమీద ఒకస్థాయిని మించి పతనం చెందితే మన శరీర ఆరోగ్యస్థితికి ప్రమాదం వాటిల్లుతుంది. న్యూట్రానులుకూడా ఈ తరగతికి చెందినవే.

పతనంచెందే న్యూట్రానుల శక్తిని బట్టి అవి కల్గించే ఆపద ఆధారపడి ఉంటుంది. న్యూట్రానులకు అధికశక్తి గల్గిఉంటే అవి కల్గించే ఆపద హెచ్చుగా ఉంటుంది. న్యూట్రానులు శరీరంలోని జీవకణంతో సంపర్కం పొందితే గౌణకణాలను ఉత్పత్తి చేస్తాయి.

బాహ్యవిపత్తుల వల్ల వచ్చే ఆపదల తీవ్రతలను పీరియా మానిటరింగ్, పర్సనల్ మానిటరింగ్ వంటి పరికరాలతో సులువుగా అంచనాలు వేయవచ్చు.

మరణం ఎలా తెచ్చిపెడుతుంది ?

మనిషి మొత్తం శరీరం గామాకిరణాలకు అందుబాటులో ఉంటే కేవలం అరువందల రేడ్ల వికిరణం అతని శరీరంమీద వక్రిహేమరోజులు పడితే అతడు మరణిస్తాడు. నిజంగా ఈ వికిరణతీవ్రత స్వల్పము. ఈ వికిరణ తీవ్రతవలన మనిషి శరీర ఉష్ణోగ్రత చాలా తక్కువగా మాత్రమే పెరుగుతుంది. మరి అటువంటి ఈ వికిరణం మనిషికి మరణాన్ని ఎట్లా తెచ్చిపెట్టగల్గుతోంది ? అనేది పెద్ద చిక్కుప్రశ్నగా తయారయింది. ఈ విపరీతానికి సమాధానంకోసం రేడియో జీవశాస్త్రవేత్తలు కృషిచేస్తున్నారు.

ప్రస్తుతానికిలభించిన ఆధారాల పరంగా ఈవికిరణాలు సృష్టించే ఫలితాలకు కారణం అని శరీరంలోని ఎంజైముతో జరిపేచర్య మూలమయినదని తెలిసింది. వికిరణాలకు శక్తి చాలాహెచ్చు. వీటిశక్తి మిలియను ఎలక్ట్రానువోల్టులకు మించిఉంటుంది. అందువల్ల ఇవి పదార్థంగుండా ప్రయాణం చేసినపుడు పదార్థాన్ని అయనీకరణం చెందింపగలవు.

వికిరణం పనిచేసే తీరు

ఎంజైమ్‌లు అంటే ప్రోటీనులు ఇవి అహార జీర్ణ ప్రక్రియలో జరిగే సంక్లిష్ట రసాయనమార్పులను జరిగేటట్లు చేస్తాయి. వీటిలో ప్రాథమిక బంధాలు ఉంటాయి. ఈ బంధాలవల్ల అనుఘటక మూలకాలయిన కార్బను, నైట్రోజను, ఆక్సిజను, హైడ్రోజను, సల్ఫర్‌వంటి మూలకాలు పట్టిఉంచబడతాయి. వీటిలో గౌణహైడ్రోజనుబంధాలు కూడా ఉంటాయి. ఈ గౌణహైడ్రోజను బంధాలు బలహీనంగా ఉంటాయి. వికిరణం శరీరంమీద పడినపుడు అది ఈ గౌణహైడ్రోజను బంధాలను నాశనం చేస్తుంది. ఈ నాశనం కాబడే ప్రక్రియ ప్రత్యక్షంగా గాని, అప్రత్యక్షంగా గాని జరుగుతుంది.

మనిషి జీవితకాలం అతని శరీరంలో నాశనంకాబడ్డ ఎంజైముల శాతంమీద ఆధారపడి ఉంటుంది. నిత్యం మనం నిర్వహించుకునే పనులకు కావలసినశక్తి శరీరంలోజరిగే అనేక రసాయనచర్యలవలితంగా సమకూరుతుంది. ఈ రసాయనచర్యల నిర్వహణ ఎంజైముల అదుపులోఉంటుంది. మనశరీరంలో అనునిత్యం ఎన్నో కణాలు మరణిస్తూఉంటాయి. కొత్తకణాలు ఎన్నో పుడుతూఉంటాయి.

రక్తంలోకనిపించే ఎర్రకణం పగటు జీవితకాలం బల్లనెలలు. కొత్తకణాలు పుట్టడాన్నిబట్టి శరీరపోషణం ఆధారపడిఉంటుంది. పరోక్షంగా శరీరపోషణం శరీరంలోఉండే ఎంజైములమీద ఆధారపడిఉంటుంది.

[ఇంకావుంది]

—సి. వి. సర్వేశ్వరశర్మ

యుద్ధకాండ

యోగిజాల పద్మనాభస్వామి

67 వ సర్గ

తే నివృత్తా మహాకాయాః శ్రుత్వాంగ దవచస్తదా
నైష్ఠికీం బుద్ధిమాసాద్య సర్వే సంగ్రామ కాంక్షిణః 1

నిజంగా చెప్పాలంటే ఆ వానరవీరులు సామాన్యులుకారు. ఒక్కొక్కడు కొండంత ఎత్తు నిండుదనం ఉన్నవాడే. అయితేనేం. కుంభకర్ణుడి వికారాకారం వారిని హడలగొట్టింది. ఎలాగైతేనేం - అంగదుని మాటలతో యుద్ధం చెయ్యాలనే కోరికతో ఏమయితే అదేకానీ చావో రేవో చూడాలి అనే నిర్ణయానికి వచ్చి వెనుదిరిగారు

సముదీరిత వీర్యాశ్చ సమారోపిత విక్రమాః
పర్యవస్థాపితా వాక్యైః అంగదేన పరీక్షుభాః 2

అంగదుని మాటలు బాగా పనిచేశాయి. ఆ మాటలతో వానరులు సమధికోత్సాహం శౌర్యం, విక్రమం పెనవేసుకున్న వీరమూర్తులై రణోన్ముఖులైనారు.

ప్రయాతాశ్చ గతాహర్షం మరణే కృతనిశ్చయాః
చక్రుః స్తుతుములం యుద్ధం వానరాస్త్యక్త జీవితాః 3

హర్షాతిశయముతో ముందుకి ఉరికారు. ప్రాణాలమీద ఆశ వదులుకున్నారు. వీర్యం, శౌర్యం, ధైర్యం రూపొందినట్టున్నారు. సంకుల యుద్ధం చేయనారంభించారు.

అథ వృక్షా నృహాకాయా స్యానూని సుమహాంతి చ
వానరా స్తూర్ణముద్యమ్య కుంభకర్ణ మభిద్రుతాః 4

మంత్రం వేసినట్టు అంతంతలేసి శరీరాలతో తెగ పెరిగిపోయారు. పెద్ద పెద్ద చెట్లూ, సువిశాలములైన చరియలూ పట్టుకుని కుంభకర్ణుడికి ఎదురుగ పరుగెత్తారు.

[ప శేషం]

తేఖయ

ఏమున్నది గర్వకారణం ?

అయ్యా, ఎన్. టి. ఆర్. నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఈ ఏడాదికాలంలో ప్రజోపయోగమైన పని ఒక్కటికూడా చేయకపోగా పెక్కు అవకతవకలు చేసి రాష్ట్రాన్ని 10 ఏళ్ళ వెనక్కు తీసుకుపోయింది.

రాష్ట్రప్రభుత్వం అనేక రద్దులు చేసి రద్దుల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది.

మధ్యాహ్న భోజన పథకం తమిళనాడులో "సత్యానో సత్యవిష్యతి"గా అమలు చేస్తుంటే ఎన్. టి. ఆర్. ప్రభుత్వం దాన్ని "మధ్యాహ్న భోజన పథకం"గా దిగజార్చివేసింది. ఇక తరచు కుదింపులతో సబ్సిడీ బియ్యం పథకాన్ని వీరుగార్చివేసారు. కాపిటేషన్ ఫీజులు రద్దు చేస్తామని ట్యూషన్ ఫీజులు పెంచడం హాస్యాస్పదం. శాంతి భద్రతల గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. రాజధానిలో మతకలహాలు. శివార్లలో బందిపోటు దొంగతనాలు ఎక్కువైనాయి. ఎన్నికల్లో అడవదుచులపట్ల మొనలి కన్నీరు కార్చిన అన్న పాలనలో పరకట్నం చావులు ఎక్కువైనాయి.

ఇన్ని లోపాలున్నా అన్న ఎవరెన్ని విమర్శలు చేసినా లెక్కచెయ్యక అడుగడుగునా బందుప్రీతి, కులతత్వం ప్రదర్శించడం మానలేదు.

కె. వెంకటేశ్వర్లు, కచేరీ వీధి, పి. రామచంద్రపురం.

సినిమా రేట్లు

అయ్యా, సినిమారేట్లు పెరిగినాయని విని చాల నిరుత్సాహ పడినాను. అతి సామాన్యునికి కూడా అందుబాటులో వుండే సినిమారేట్లు పెరుగుట బాగుండలేదు. పోనీ పెంచితే పెంచినారు మరీ అంత పెంచకుండా ఒక్కొక్క క్లాసుకు 15 పైసలు, 25 పైసలు 50 పైసలు చొప్పున పెంచినా బాగుండేది. కావున దయవుంచి కొంతైనా రేట్లు తగ్గించగలరని ప్రభుత్వం వారికి నా మనవి.

పేర్ని బాలాజి (ప్రెసిడెంట్), "సూపర్ స్టార్ కృష్ణ అభిమాన సంఘం". పడమరవీధి, చల్లపల్లి—521 126

"వెనుకబడినవారు"

అయ్యా, స్వాతంత్ర్యం వచ్చి ముప్పయి ఆరేళ్ళు గతించినా, ఆర్థికంగా వెనుకబడిన "అగ్ర" కులాల వారికి ఇంకా నిజమైన స్వాతంత్ర్యం రాలేదనే చెప్పాలి. కుల, మత రహిత లౌకిక రాజ్యంలో నివసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి విద్యారంగంలో ఉపాధులు కల్పించడంలో, కులాల్ని బట్టి యిస్తున్న రిజర్వేషన్లు ఎంతో అన్యాయం చేస్తున్నాయి. పోనీ ఈ రిజర్వేషన్లు నిజంగా అందాల్సిన వారికి అందడము లేదు. కనుక కులాల్ని బట్టి యిచ్చే రిజర్వేషన్లను పూర్తిగా రద్దుచేసి (కులాల నిమిత్తం లేకుండా) ఆర్థికంగా వెనుకబడిన వారందరికీ రిజర్వేషన్లు కల్పిస్తే అందరికీ సమాన న్యాయం కలిగించిన వారౌతారు. ఈ విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి తక్షణమే అమలు జరపాలి. 4-1-84న ప్రచురించిన శ్రీ బత్తుల వెంకట రామిరెడ్డిగారి వ్యాసం ఎంతైనా సమంజసం, సమర్థనీయం.

తాడిగణపతి రామారెడ్డి, మహేంద్రవాడ, రాయవరం తాలూకా—533342.

అమోద ముద్రలు

అయ్యా, రాష్ట్రంలోని ఎగ్జిబిటర్లు నిర్వహించిన ప్రదర్శన చూచి వెంటనే సినిమా టిక్కెట్ల రేట్లను పెంచటం దారుణం. సామాన్య మానవునికి సినిమా చూడటం చాలకష్టం కాగలదు; రైతు గిట్టుబాటు ధరకావాలని ప్రదర్శనలు జరిపితే కాల్పులతో సమాధానం, పెట్టుబడిదారులు ప్రదర్శన జరిపితే నిముషాలమీద అమోద ముద్రలు. ఈ ప్రభుత్వాలు పెట్టుబడిదారుల ప్రభుత్వాలో. ప్రజా ప్రభుత్వాలో ఓట్లువేసి గెలిపించే ప్రజలంతా ఆలోచించాలి;

తిరుమల రాజు బాబూరావు, స్వీట్స్ మాస్టర్, బేస్తవార పేట—523 334.

వీడియోలు

అయ్యా ఆంధ్రపత్రిక దినపత్రికలో వీడియోలపై వస్తున్న విమర్శలను చదివాక ఇది వ్రాయాలనిపించింది. వీడియోల ప్రవేశ రుసుము రు. 5-00 మాత్రమే కూల్‌డ్రింక్‌తో సహా. అదే, ప్రస్తుతం సినిమారేట్లయితే 7-00వరకు ఉంది. ఇందులో ఏది లాభదాయకం? ఆకర్షణకోసం బ్లూ ఫిల్ములను ప్రదర్శిస్తున్న వీడియోపార్లర్ యజమానులను కఠినంగా శిక్షించి అందులో ప్రభుత్వపు కన్సెషన్ రేట్లను ప్రవేశపెట్టన అది ఎంతో ఫలదాయకమగును. ఇది మినహాయించిన వీడియోలు సినిమాహాళ్ళకంటే వెయ్యిరెట్లు మెరుగు.

సి. ప్రతాప్, 47-7-32, ద్వారకా నగర్, విశాఖపట్నం—530016.

ఇళ్ళ స్థలాలు — పంటభూములు

అయ్యా, ప్రభుత్వం వారు పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తున్నారు. పండేభూములను, రెండు పంటలు పండే భూములను ఇస్తున్నారు. ఇళ్ళ స్థలాలకి బీడులను, మైదానాలను, పంటలు లేని స్థలాలను ఇళ్ళకు ఇవ్వవలెను. పంటలు పండే భూములను ఇళ్ళస్థలాలకు కేటాయించిన యెడల పంట భూములు పుండవు. ప్రభుత్వం వారు నాకున్న రెండు ఎకరముల భూమిని ఇళ్ళ స్థలాలకి ఇచ్చివేసినారు. నాకున్న ఆస్తి మొత్తం రెండు ఎకరాల భూమి మాత్రమే. నా భర్తకు ఉద్యోగము లేనందున భూమిని సాగు చేసుకొని రెండు పంటలు పండిస్తున్నాడు. మా భుక్తి కేవలము ఈ భూమిపైనే ఆధారపడి యున్నది. నాకు ఇద్దరు పిల్లలు.

అర్.నాగలక్ష్మి, రైసుమిల్లు దగ్గర, ఇంద్రపాలెం, కాకినాడ తాలూకా.

ఈ లేఖలో కొంతభాగం పొరపాటున విన్నటి పత్రికలో పడ్డది. ఇక్కడ పూర్తిగా తిరిగి వేస్తున్నాము. సం.

ప్రభుత్వమే సినిమా టిక్కెట్ బ్లాక్ మార్కెట్ చెయ్యవచ్చుగా!

హైదరాబాదు, జనవరి 17 : బ్లాక్ మార్కెట్ రేట్లు కన్నా పెంచిన సినిమా టిక్కెట్ రేట్లు ఎక్కువ కావు అని సమాచార శాఖమంత్రి శ్రీ హరిరామ జోగయ్య అనడం విడ్డూరంగా వుందని కృష్ణసేన ప్రధానకార్యదర్శి శ్రీ కె. చంద్రారెడ్డి, నిర్వాహకులు శ్రీ టి. ఎస్. గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రజలు సినిమా విడుదలైన మొదటి వారం మహాఅయితే రెండవవారం వరకూ బ్లాక్‌లో టిక్కెట్లు కొంటారని దాన్ని అరికట్టే చట్టం లేదు అనడం మరీ విడ్డూరంగా వుందని, సినిమా థియేటర్ల యజమానుల అనుమతి పొందిన బ్లాక్‌మార్కెటీర్లు, పోలీసుల రక్షణలో దర్జాగా బ్లాక్‌లో అమ్ముతూ వుండగా జీవనోపాధికి వేరేమార్గం లేక తన కోసం తీసుకున్న ఒకే ఒక్క టిక్కెట్టుని అమ్మేవార్ని, పట్టుకుని కేసులు బనాయించిన సందర్భాలను రుజువులతో సహా చూపగలమని వీరు పేర్కొన్నారు.

క్రింది తరగతి టిక్కెట్లు పెంచవద్దని ఎన్నోసార్లు తాము చేసిన విజ్ఞాపనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని వీరన్నారు.

థియేటర్లలో క్రింది తరగతులకి నామమాత్రంగా ఏవో కొన్ని సీట్లు మాత్రం కేటాయిస్తున్నారని, ఎక్కువ డబ్బాచ్చే పైతరగతులంటే ఎక్కువ సీట్లుంటున్నాయని వీరు తెలిపారు. నిజంగా ప్రభుత్వానికి పేద ప్రజలంటే ప్రేమ వుంటే 70శాతం సీట్లు క్రింది రెండుతరగతుల వారికి కేటాయించాలని వీరు కోరారు. అలాకాక డబ్బు సంపాదించడమే ముఖ్యమైతే ఎవరో ఎందుకు ప్రభుత్వమే బ్లాక్ మార్కెట్ చేసి ఎక్కువ డబ్బూ సంపాదించుకోవచ్చునన్నారు. పన్నులు వేసి ప్రజలను పీడించి రామరాజ్యం స్థాపిస్తాము అని అంటే అందుకేమీ చెప్పలేమని తగు సమయంలో ప్రజలే సమాధానం, చెపుతారని శ్రీ చంద్రారెడ్డి, శ్రీగౌడ్ అన్నారు.

టిక్కెట్లు పెంచిన తరువాత కుటుంబ సమేతంగా వచ్చిన అనేకమంది రేట్లు చూసి హడలి ఇళ్ళకు తిరిగి వెళుతున్నారని, కడుపు మండిన వారు థియేటర్ సిబ్బందిని తిట్టి మరీ వెళుతున్నారని, పోలీసులు రక్షణలో థియేటర్లు నడుపుతున్నారంటే టిక్కెట్లు పెంపుదల ప్రజలను ఎంతగా బాధించిందో అర్థం చేసుకోవచ్చునని వీరు పేర్కొన్నారు.

శ్రీ జోగయ్య థియేటర్ల వద్దకు వెళ్ళి ప్రజలే మనుకుంటున్నారో తెలుసుకోవాలని ఆయన ముఖాన్ని ప్రజలెలాగూ ఎరుగరు గనుక మారువేషం వేసుకోవలసిన అవసరం కూడా లేదని వీరన్నారు.

ప్రభుత్వం కేవలం అరికాలు పైనే ఆధారపడి, వారు చెప్పేదే జనాన్ని నమ్మాలే, వారు ప్రభుత్వాలను మార్చగలరు కూడా వెనుకాడని హెచ్చరించారు.

ఎథెలెటిక్స్ ప్రోత్సహించాలి

కొన్ని ఆటలలో జట్టుకలిసి ఆడడం ముఖ్యం. "ఎథెలెటిక్స్" (పరిగెత్తడం ఎగరటం పగయిరా) లో వ్యక్తిగత కృషి ముఖ్యం. దృఢ సంకల్పం, పల్చబడని క్రమశిక్షణ, తగిన పద్ధతుల పాడకం—ఇవన్నీ ఒక యువ క్రీడాకారుడిని లేదా క్రీడాకారిణిని ఒలింపిక్ బంగారానికి దగ్గరగా తీసుకుపోగలవు ; ప్రపంచం అంతటా ఈ యథార్థాన్ని అవగాహనచేసుకుంటున్నారు కాని మన ఈ పెద్దదేశంలో దానికి గుర్తింపులేక మనకికావలిసినన్ని పతకాలు రావటంలేదు. ఎందుకని,

భారతదేశంలో వివిధ క్రీడలకి ప్రోత్సాహం లభిస్తోంది. ఎథెలెటిక్స్‌కి లభించటంలేదు. అసలు మనదేశంలో ఎథెలెటిక్స్ ప్రదర్శనలకి పెద్దగుంపులే రావు—ఒక్క రేరళని మినహాయిస్తే.

శారీరిక నైపుణ్యాలని మామూలుగా ప్రదర్శిస్తే చాలదు ఈ రోజులలో. ప్రదర్శనలకి కొంత హడావిడి చెయ్యాలి.

ఎథెలెటిక్స్‌లో పోటీ చేసేవారికి ప్రాముఖ్యం లభిస్తోంది. ప్రోత్సాహిక ప్రోత్సాహం ఉండాలి. ప్రోత్సాహం అంటే, సరయిన పోషకాహారమూ, మంచి తరిఫీదూ, ఆరోగ్యకరమయిన పోటీయీ, జనం అమోదం—ఇవన్నీ కూడాను.

మనది ప్రజాస్వామ్యం. ఇక్కడ అన్ని కార్యక్రమాలకీ ప్రభుత్వంవారి ప్రోత్సాహం కావాలి. ఆటలలోనూ అంతే. క్రీడలలోనూ అంతే. సంఘ సంక్షేమాన్ని ప్రధానలక్ష్యంగా పెట్టుకున్న రాజ్యంలో క్రీడారంగానికి స్థానం ఏమిటి? ఇటు లేనివారినే అడుకుంటారా అటు క్రీడాకారులనే పోషిస్తారా? అందుకనే క్రీడారంగంలో 'ప్రయివేటు రంగం' పాత్రకి అవకాశం కావాలి.

శ్రీ ఎ. పి. బి. వాయ్.ర్,
ఐ. పి. ఎస్.
డి. ఐ. జి. పోలీసు, గుంటూరు.

దినఫలం

18-1-1984 బుధవారం శక సం. 1905 పుష్యం-28

* మేషం : అపేక్షతో చూచేవారే మనసుకు కష్టం కలిగిస్తారు. ఆదాయానికి ఎలాంటి లోటు లేదు. ఉద్యోగ విషయంగా మంచిమాట వింటారు. ఆరోగ్యలోపంలేని దినం.
* వృషభం : చాలకాలంగా వేధించే ఒకానొక వ్యాపార విషయం ఆనందదాయకంగా పరిణమిస్తుంది. ధనలబ్ధి. సుఖసంతోషాలకు లోపంలేని దినం. మాటకు విలువ పెరుగుతుంది.
* మిథునం : అందగలదనుకొన్న ఆదాయం అందకపోగా అధికవ్యయం చేయవలసిన పరిస్థితులుంటాయి. ఉద్యోగ వృత్తులు సుకరంగా సాగిపోతాయి.
* కర్కాటకం : దాయాదుల వలనగాని, కాని వారి వలనగాని ఏదైనా యిబ్బంది జరుగవచ్చు. ప్రయాణాల్లో ఎంత జాగ్రత్త వహిస్తే అంతమంచిది.
* సింహం : రాబడికి లోపంలేదు. ప్రయాణం చేయవలసిన పరిస్థితులుంటాయి. మాటకు విలువ పెరుగుతుంది. ప్రజా బాహుళ్యంలో పేరు పెంపొందుతుంది.
* కన్య : రచనా విధానంలో దక్షతవున్నా, కళారంగంలో ప్రీతివున్నా, అనేక పదవకాశాలు లభించబోతాయనే చల్లని మాటవింటారు. ధనలబ్ధిగల దినమే.
* తుల : గ్రహించండి వ్యాపార విస్తరణకు అవకాశం, మాతవ సంస్థలయందు సభ్యత్వం వహించటం, పరివారం వలన గౌరవించబడటం మీకు దినఫలం.
* వృశ్చికం : ఉత్తమ ఫలదాయకదినం. ధనవిషయంలో ఎలాంటి లోపం లేదు. అధికారుల వలన జరుగవలసిన పనులుంటే సుకరంగా నెరవేరుతాయి.
* ధనుస్సు : ఉద్యోగం కొరకు యిటీవల యత్నం చేశారుగా మీకు అనుకూలమే అనే వార్త వింటారు. సుఖశాంతులకు లోపంలేదు. వ్యాపారం యథాతథమే.
* మకరం : ధనం లభిస్తుంది. వివిధములైన విలువగల వస్తువులు కొనుగోలు చేయగలరు. అప్పులున్నా వసూలు కాగలవు, యత్నించండి.
* కుంభం : పెద్దల అనుగ్రహాన, దైవబలాన అన్ని విషయాలలో మీకు అనుకూలమే! అని గ్రహింపగలరు, ఉద్యోగలబ్ధికి అనుకూలమే, గ్రహించండి.
* మీనం : ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి. దీర్ఘ వ్యాధులతో సతమత మయ్యేవారు మరీ జాగ్రత్త పడాలి. యత్నించిన వ్యవహారం విజయవంతమే! గ్రహించాలి.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

విశ్వనాథ ప్రతిభ

[గత సంచిక తరువాయి]

4

ఈ కావ్యావతరణ హేతువులు రెండింటిలో మొదటిది- తండ్రి అనతి నిర్వర్తించుట యనునది—

"వ్రాసిన రామచంద్రు కథ వ్రాసితినంచనిపించుకో! వృథాయాసముకాక కట్టుకథ లైహికమా! పరమా! యటంచుఁదాఁ జేసిన తండ్రి యానతి"

కావ్య నాయకుఁడైన శ్రీరామచంద్రునికో- కవికిఁ గల పితృవాక్య పరిపాలన రూప సమాన ధర్మము మాత్రమే కాక - కవికిఁ గల ధార్మికమైన రామాయణ రచనాధికారముమగూడ నిరూపించుచున్నది. ఆ తండ్రి సంకల్ప బలమట్టిది!

"రామాయణమ్ము వ్రాయు స
సామాన్యపుఁగవన శక్తి సమకూరునొ! లే
దో! మత్పుత్రున కనియెడు
యే మాత్రపు శంక లేక యెవుడో నేనున్-
పద్యములు గిల్కు వేళ నర్పణము చేసె
నీ మహాకృతి మా తండ్రి యీశ్వరునకు"

(శిల్పవృక్ష బాల కాండము)

రెండవది 'జీవుని వేదన' అనునది కల్పవృక్ష భావుకులలో పరిష్టులైన బ్రహ్మశ్రీ ధూళిపాళ శ్రీరామ మూర్తిగారినేత ఇతః పూర్వము చిరకాలము క్రిందటనే బహుధా వ్యాఖ్యాతమైయున్నది.

రామాయణ కథా గత వివిధ సన్నివేశములలో- దేవతిర్యఙ్మానవాసవ రూపములైన విభిన్న పాత్రములలో- నైకవిధ ప్రసన్న చిత్త వృత్తులలో- నానారస భావములలో- ఒకచో సమతలముల యందు- ఒకచో నిమ్నోన్నత స్థలుల యందు- అరణ్య గర్భములలో- శైలాఘాతములలో- గుహలలో ఘూర్ణమానమై- ఆరు కాండములు మువ్వది ఖండములు పన్నెండువేల పద్యములుగా మువ్వది యేండ్లు ప్రవహించి ప్రవహించి తెనుఁగు నేల మూల మూలలోని భావుక హృదయకేదారములను తన రస స్పర్శచేత ఉత్పులకిత మొనరించిన యీ జీవవేదనా స్వరూపమైన మహాకావ్యనది హృదయ కుహరము మంది నదీముఖద్వారమును చేరునరికి ఆత్మాభిముఖమైన-

"సద్యోనిరతమైన సర్వ కవితాసంభారమున్ నీకు నై
వేద్యం బిచ్చితి రామచంద్ర! ప్రభువా!
విశ్వాసమున్ జూపవే!
ఆద్యంబై చను జీవలక్షణము సంహారంబు గావింపవే!
హృద్యంబై చను నీదు వెల్లులను సారింపన్ గదే!
గుండియన్—"

అన్న — ఈ అభ్యర్థన- "ఆత్మ నిత్యమ్మకాలాద్యవచ్ఛిన్నమ్మ" అను కావ్యాది ప్రతిజ్ఞతో అనుసంధితమై యీ మహాకావ్యమున కంతటికి— ఏక వాక్యతను సమకూర్చుటలో చరితార్థమగుచున్నది.

శ్రీ విశ్వనాథ మువ్వది యేండ్ల కవితా రూప తపస్సులో తన రామాయణమును— తాను వాల్మీకి నుద్దేశించి యన్న రీతిగనే—

"సర్వ కావ్య వాక్కు- జనియించెనే మౌని
వదన నీమ నుండి వానిఁ దెలఁతు
సర్వ శిల్ప భూమి సర్వలక్షణలక్ష్య
నవ విధాతృభూతు నాకు జాతు"

సర్వ శిల్పభూమిగ సర్వలక్షణలక్ష్య నవవిధాతయై సంస్కృతాంధ్ర సారస్వత సరణత విశేషశేముషీభర రసస్వీకృత భాషామయముగా నిర్మించి—

"ఈ సంసారమిదెన్ని జన్మములకేనీ! మౌని
వాల్మీకి భా
షా సంక్రాంత ఋణంబు దీర్పఁగలదా? సత్కావ్య
నిర్మాణ రే
ఖా సామగ్రి ఋణంబు దీర్పఁగలదా? కాకుత్స్థుఁడౌ
స్వామి గా
థా సంపన్నము భక్తి తీర్చినను ద్వైతాద్వైత
మార్గమ్ములన్"

[ఇంకా వుంది]

మల్లంపల్లి శరభయ్య శర్మ.

గుంటూరులో జరిగిన రాష్ట్ర ఎథెలిటిక్ పోటీలలో పోయిన శుక్రవారం ఉదయం జరిగిన 50 కిలోమీటర్ల నడక పందెంలో అనంతపూరుకు చెందిన మహబూబ్ పాషా 6 గంటల 15 నిముషములలో పందెమును పూర్తిచేసి బంగారు పతకమును గెలుచుకొన్నారు.

కొత్త సృష్టి ఎందుకు? సంగీతకళానిధి ప్రశ్న

విశాఖపట్నం, జనవరి 17 : కర్ణాటక సంగీతం ఒక సముద్రం వంటిది. దీనిలో లోతుపాతులు అవగాహన చేసుకొని, కొన్ని తరాలు అనుదించడానికి సరిపోయే సంపద దాంట్లో వుంది. వున్న దాన్ని పూర్తిగా అవగాహన చేసుకోకుండా ఏవేవో కొత్త బాణీలు కొత్త రాగాలూ సృష్టిస్తాం అని కొందరు తయారు అవడం నేను అర్థం చేసుకోలేక పోతున్నాను అని ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, మదరాసు సంగీత అకాడమీ వారి "సంగీత కళానిధి" బిరుదు గ్రహీత, మదరాసు సంగీత అకాడమీ వార్షిక సభల అధ్యక్షుడు అయిన డా. శ్రీపాద పినాకపాణి అన్నారు.

ఆయన ఇలా అన్నారు : "శాస్త్రీయ కర్ణాటక సంగీతంలో 35,000 వరకూ రాగాలు వున్నట్లు మన శాస్త్ర గ్రంథాలు తెలియచేస్తున్నాయి. అయినా మనకి తెలిసి, పాడుతున్న రాగాలు 200 కన్నా ఎక్కువ లేవు. మిగిలిన రాగాలన్నీ పరిశోధించి తెలుసుకోడానికి మన జీవిత కాలం సరిపోదు. ఇవన్నీ పదలి ఏవో కొత్త రాగాలు సృష్టిస్తాం, కొత్త భావాలు రూపొందిస్తాం అనడంలో అర్థం లేదు" అని ఆయన అన్నారు. శ్రీ పినాకపాణి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా వారిని "ఆంధ్రపత్రిక" ప్రతినిధి కలిసి "మన, సంగీతంలో "రిఫార్మ్" రావాలి, లేకపోతే "స్టాగ్నేషన్" వస్తుందని ప్రఖ్యాత వైణిక విద్వాంసులు శ్రీ రావుని శంకరశాస్త్రి చెప్పిన అభిప్రాయం, కొత్త కొత్త రాగాల్ని సృష్టిస్తున్నట్లు ప్రఖ్యాత గాయకుడు శ్రీ బాల మురళీకృష్ణ చెబుతున్న విషయం ప్రస్తావించగా, డా. పినాకపాణి ఇలా అన్నారు : "అందుకు (5) స్వరాలు వుండనిదే రాగం అవదని సంగీత శాస్త్రం చెబుతుంది. మరి వాలుగు (4) స్వరాలతోనే రాగం సృష్టించి, నట్లు మన బాణుమూరక్రిష్ణ అంటున్నాడు. ఇది ఎలాసాధ్యమో నాకు అర్థం అవడంలేదు. కొత్తగా రాగాలు సృష్టించినంతమాత్రాన మి రాగాలు అవవు. సమకాలీన విద్వాంసులు వాటిని అంగీకరించి, వారు కూడా పాడాలి. సమకాలీన విద్వాంసులు అంగీకరించని కొత్త రాగాలకి విలువ వుండదు. ఎవరూ అంగీకరించనిది కొత్త సృష్టి ఎలా అవుతుంది?" "మన సంగీతంలో "రిఫార్మ్" కాని, కొత్త సృష్టి కాని పనికి రాదంటారా" అని ప్రశ్నించగా కారణజన్ములు అవదగిన శ్రీ త్యాగరాజస్వామి వంటి వారు సృష్టించిన సంగీతం మనది. ఆ సాంప్రదాయంలో "రిఫారం" తీసుకు రావాలంటే వారిని మించిన వారు వుండాలి. శ్రీ త్యాగరాజస్వామి వంటి "కారణజన్ములు" మళ్లీకరు జన్మించి ఆ పని చేస్తే నాకు అభ్యంతరం లేదు.

"శాస్త్రీయ సంగీత కచేరీచేస్తున్నపుడు సంగీత విద్వాంసులో సాహిత్యం దెబ్బ తింటున్నది అనే భావం చాలామంది శ్రోతలలో కలుగుతోంది. కచేరీలో సంగీత, సాహిత్యాలలో దేనికి ప్రథమస్థానం ఇవ్వాలి?" అని ప్రశ్నించగా, ఆయన ఇలా అన్నారు: "ఈ ప్రశ్నపై వాదోపవాదాలు వున్నాయి. కచేరీలో సాహిత్యానిదే ప్రాధాన్యం అయినా కొన్ని సందర్భాలలో సంగీతం వల్ల సాహిత్యం

దెబ్బతినవలసి వస్తుంది. ఉదాహరణకి, సాహిత్యంలో ఒక పదానికి సంగీతంలో ఒక అవృత్తానికి కొంత సమయం వుండాలి. అవృత్తం దగ్గర పదం పూర్తి అవకపోతే పదం విరవవలసి వుంటుంది. అటువంటప్పుడు సాహిత్యం దెబ్బతినవచ్చు. ఇది తప్పనిసరి. ఇక పోతే సాహిత్యం వినపడకుండా ప్రక్కవాద్యాలు ధ్వనులు మితిమీరి వుండవచ్చు. కాని సాంప్రదాయం తెలిసిన ప్రక్కవాద్యకారులు సాధారణంగా గాయకుని సంగీతానికే ప్రాధాన్యం ఇచ్చి వ్యవహరిస్తూ వుంటారు" అన్నారు.

"ఇటీవల ప్రఖ్యాత బాల కళాకారుడు శ్రీ యు. శ్రీనివాస్ మాండలిన్ కచేరీ జరిగినపుడు, ప్రక్కవాద్యాల ధ్వనులలో శ్రీనివాస్ మాండలిన్ వినబడడం లేదని సభలో కొందరు లేచి గోల చేశారు. దీని గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించగా "ప్రక్కవాద్యకారులు ఎంత విద్వాంసులు అయినా కచేరీ చేసే వారిని మించరాదు. ఇది సాంప్రదాయం". "మాండలిన్ వినబడనిస్థాయిలో ప్రక్కవాద్యాలు ఏర్పాటు చేస్తే అది నిర్వాహకుల పొరపాటు అవుతుంది" అని డా. పినాకపాణి అన్నారు.

"భారతీయ సంగీతం అంటే దక్షిణాదిలోని కర్ణాటక సంగీతమేనని, ఉత్తరదేశ, శాస్త్రీయ సంగీతం భారతీయ సంగీతం కాదని, ఉత్తరదేశంలోని సంగీతం అంతా మొగల్ సామ్రాజ్య కాలంలో పర్షియన్ దేశాల నుంచి దిగుమతి అయినదే అని కొందరు సంగీత విమర్శకులు అంటున్నది నిజమేనా?" అని ప్రశ్నించగా, డా. పినాకపాణి ఇలాచెప్పారు? "ఇది కొంత వివాదాస్పదమయిన విషయం. ఉత్తరదేశ సంగీతంపై పర్షియన్ ప్రభావం ఎక్కువగా వుండవచ్చు. కాని ఉత్తరదేశ సంగీతం భారతీయం కాదని అనడానికి వీలు లేదు. కారణం: కర్ణాటక సంగీతంలోని అనేక రాగాలు ఉత్తరదేశంలోని శాస్త్రీయ సంగీతంలోకూడా వున్నాయి" అన్నారు. "మొగల్స్ పరిపాలనకిముందు ఉత్తరదేశంలోని సంగీత స్వరూపం ఎటువంటిదో మనకి తెలియదు" అనికూడా డా. పినాకపాణి అన్నారు.

"సంగీతం జనసామాన్యం ఆనందించేదిగా వుండాలి అనే వాదన గురించి మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించగా "శాస్త్రీయ సంగీతం పాటకజనం కోసంకాదు. కాళిదాసు, శంకరాచార్యులు, షేక్స్పియర్ రచనలు పాటకజనం కోసం వ్రాయలేదు. అదేవిధంగా శాస్త్రీయ సంగీతం కూడా. రసికులకే సంగీతం" అన్నారు. తాను మద్రాసు 800 కృతులకి "టీచేసున్న" వ్రాసి వుంచానని తాను వ్రాసిన కొన్ని గ్రంథాలకి తెలుగు దేశంలో ఆర్థిక సహాయం అందకపోవడం వలన, తమిళదేశంలో ఆర్థిక సహాయం అందడం వలన మదరాసులో అచ్చువేయడం జరిగిందని డా. పినాకపాణి తెలియచేశారు.

— ఆంధ్రపత్రిక విశాఖ ప్రతినిధి

గొప్పలు... దొంతులాటలు...



గొప్పలు చెప్పుకునే వారు తత్సంబంధమైన దాఖాలాలు ఏవయినా దగ్గరుంచుకోటం ఎందుకైనా మంచిదని భావిస్తుంటారు. తాము చెప్పే గొప్పలు కొందరు అమాయకులు లుంట్టే నమ్మేస్తారు. కొందరు గడుసువాళ్లు మాత్రం నువు చెప్పేదంతా నిజమేనా? అన్నట్లు చూస్తారు. అలాంటపుడు కొన్ని దాఖలాలు విధిగా చూపించవలసి వస్తుంది. అప్పుడా "సందేహాల" వారు కట్టేసినట్లవుతుంది. శ్రోతకు సందేహించే అవకాశమే ఇవ్వకుండా ముందుంటే దాఖలాలు అతని ముందుంచుతూ గొప్పలు చెప్పుకుంటే, అతడి సందేహించే గుణాన్ని మొగ్గలోనే తుంచేయవచ్చు. దాఖలాలతో సహా గొప్పలు ప్రకటిస్తూ ఉంటే నల్లేరు మీద బండి సాగిపోతున్నట్లుగా ఉంటుంది.

నా చిన్నతనంలో నాకన్నా పదేళ్లు పెద్దయిన ఒకాయన తన జీవితానుభవాలు నాకు చెబుతూంటే నేను నోరు తెరచుకు వింటుండేవాణ్ణి. తాను బెంగుళూరు మహానగరానికి వెళ్లే సందర్భంలో ఎన్ని నాళ్లు అక్కడ నివసించింది, ఆనందర నగరంలోని లాల్‌బాగ్, కబ్బన్‌పార్క్‌లో వృక్ష వైభవం గురించి చెప్తుంటే ఏదో అద్భుత ప్రపంచాన్ని గురించివర్ణిస్తున్నాడని, అనుకునేవాణ్ణి. తాను బెంగుళూరులో కొన్నాళ్లు నివసించినట్లు, ఆ పూరిలో చురుగ్గా తిరిగినట్లు ఆయన అక్కడ కొన్నటువంటి అణన్నర, బేడ (అనాటి నాణాలు) బస్సు టిక్కెట్లన్నీ ఒక నోటు పుస్తకంలో నుండి తీసి చూపించాడు. ఆ బస్సు టిక్కెట్లన్నీ ఆయన ఎంత జాగ్రత్తగా ఉంచుకున్నాడో! బహుశా ఆయన జీవితంలో అలాంటి మహానగరంలో ఉండటం అదే ప్రథమమేమో! ఆ అనుభవం మరపురానిదిగా ఆయన మనోఫలకం మీద చెరగని ముద్రవేసి ఉండవచ్చు. ఆ మధురానుభూతికి చిహ్నంగా అక్కడి తన దినచర్యకు సంబంధించి ఏదో ఒకటి ఉంచుకోవాలని అనుకోనుంటాడు. రైలు టిక్కట్లయితే గేట్ల దగ్గరే వసూలు చేసేస్తారు. ప్రయాణం పూర్తిచేసిం తరువాతమనం కొన్నటువంటివి మనవద్దే ఉంచుకొనే సదుపాయం బస్సు టిక్కెట్లకు మాత్రమే ఉంది. కాబట్టి, వాటిని భద్రంగా దాచి ఉంటాడు. వాటి మీద అనాటి ప్రైవేట్ యాజమాన్యంవారి పొడి అక్షరాలు, బెంగుళూరు అనే ముద్ర ఉంది కాబట్టి అవి ఆ మహానగరానికి చెందిన టిక్కట్లే అనే రుజువు ఎలాగూ కనిపిస్తున్నది. ఇక ఈ పెద్దమనిషే ఆ టిక్కెట్లతో ఆ పూళ్లతిరిగి ఉంటాడని మనం నికరంగా నమ్మవచ్చు. ఎక్కడి నుండోతం టిక్కెట్లు సేకరించి మనవద్ద గప్పాలు కొట్టాడని మనం అనుమానించవలసిన పనిలేదు. ఇలా ఇతరుల దూర ప్రయాణ బస్సు టిక్కట్లను అడిగి తీసుకొనటం నేటి కాలంలో లీవ్ ట్రావెల్ కన్సెషన్ కోసం కొందరు ఉద్యోగులెచ్చరైనా చేస్తూ ఉండవచ్చుగానీ అనాటి వా స్నేహితుడి ఉద్దేశమల్లాతను చెప్పేమాటలకు దాఖలాగా ఈ టిక్కెట్లు చూపించడంవలనుకే.

'నేనూ శ్రీశ్రీ ఒకేసారి ప్రారంభించాం'

ముప్పై ఏళ్ల క్రిందట నేను గుంటూరులో ఉండే రోజుల్లో కవిగాయక వైతాళికుల మందరం స్టేషన్ వద్దరైలు ఎట్టాల ప్రక్కనే ఉన్న యార్డులో పోయి కూర్చునేవాళ్లం. రైళ్లకన్నిటికీ ఆ రోజుల్లో స్టీమ్ ఇంజన్లు. వాటి పొగ వాతావరణాన్ని ఎంతగా కలుషితం చేసేదో, ఈ నటవిట కవిగాయక బృందం యొక్క ధూమపానం వల్ల జనించిన పొగకూడా అంతగానూ కలుషితం చేస్తుండేది. అందరమూ ఎవరికి వాళ్లం టాగోర్, శరత్, విశ్వనాథ, శ్రీశ్రీలమనుకుంటుండే వాళ్లం. మాలో ఒకాయన "నేనూ శ్రీశ్రీ ఒకే సంవత్సరంలో కవిత్వ మారంభించాం. మా ఇద్దరి భావాలూ ఒకటే. కాకపోతే అతడికి పేరువచ్చాయి. నాకైతే రాలేదనుకోండి. కానీ కవిత్వం వ్రాయడం ప్రారంభించింది మాత్రం ఇద్దరం ఒకసారే సుమా!" అంటుండేవాడు. ఆయన తరచూ "ఒకే సంవత్సరంలోనే ప్రారంభించాము" అనే విషయాన్ని చాలా ముఖ్యమయినది గాను, మేమిందరం జాగ్రత్తగా గమనించదగినది గాను చెబుతుండేవాడు. కొందరు తామూ మరొక ప్రముఖుడూ ఒకే క్లాసులో చదువుకున్నామనో, ఒకే కటకటాల వెనుక నివసించామనో చెప్పుకున్నట్లు ఏకాలమందు, ఈ పెద్దమనిషి, ఆ శ్రీశ్రీ కవిత్వానికి శ్రీకారం చుట్టామని గొప్ప ప్రకటిస్తుంటే ఎవరం మాత్రం ఏమనగలం?

కానీ ఆయన మరో గొప్ప కూడా ప్రకటించేవాడు. పల్నాటి రైలు సాయంత్రం వేళ గుంటూరు స్టేషనుకు చేరకముందే అప్టర్ సిగ్నల్ దగ్గర ఆగినపుడు, అక్కడే రైలు దిగి పేరుగా మా రైల్వే యార్డులోని కూడలిలోకి వస్తూ "ఇప్పుడే సెకండ్ క్లాస్ నుండి దిగి ఇటు వస్తున్నాను" అనేవాడు. "సెకండ్ క్లాస్‌లో వచ్చారో థర్డ్ క్లాసులోవచ్చారో మాకేమి ఎరుకలెండి" అనేవారు ఒకరు, తనయన అహంకార బెలూన్‌ని సూదితో గుచ్చినట్లుగా. దోవలోనే దిగినందువల్ల రైలు టిక్కెట్టు ఆయన జేబులోనే ఉండేది. అందుచేత అది బయటికి తీసి మాకళ్ల ముందర దానిని ఝుళిపిస్తూ "అచార్యా, నువ్వీ మాట అంటావని తెలిసే టిక్కెట్టు పారెయ్యకుండా తోటే తెచ్చాను" అనేవాడు రుజువు చూపించాను గదా అనే విజయగర్వంతో నవ్వేవాడు గానీ, ఇదంతా ఎంత అసందర్భంగా ఉందో అతడికి తట్టేదికాదు. తానూ శ్రీశ్రీ ఒకేమారు వ్రాత ప్రారంభించినా, శ్రీశ్రీ వ్రాత ఎలా రూపొందిందో తన విధి వ్రాత ఇలా ఎందుకైందో స్ఫురించింది గనకా, ఈ అసందర్భం అతడికి స్ఫురించడానికి!

(ఇంకా వుంది)

—నీల ప్రసాద్.

విశాఖపట్నం వార్తలు

సెలెక్షన్ గ్రేడ్ మున్సిపల్ స్కూల్సు: ఉపాధ్యాయ సంఘం వినతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

'ఆంధ్రప్రదేశ్ టీచర్సు అసోసియేషన్' (విశాఖ పట్టణశాఖ) సమావేశం అయి, ఉపాధ్యాయులకి సెలక్షన్ గ్రేడ్, ప్రమోషన్ గ్రేడ్ ఏర్పాటు చేసి, వారికి ప్రత్యేక వేతనాల స్కేలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంకార్యదర్శి శ్రీ యు. ఎ. నరసింహం సమావేశానికి అధ్యక్షత వహించారు. క్రిందటి జూలైనెలలో ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకీ మధ్య జరిగిన అంగీకారాన్ని ఆలస్యం లేకుండా సత్వరం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఎయిడెడ్ స్కూల్సులోనూ, మునిసిపల్ స్కూల్సులోనూ "థ్రీ గ్రూప్ పే" అమలు పరచవలసినదిగా జిల్లా విద్యాధికారిని, మ్యునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకో బడింది. అధ్యక్షుడు : శ్రీ ఎ.లక్ష్మణ రావు, ఉపాధ్యక్షులు : శ్రీ డి. వెంకటేశ్వర రావు, శ్రీ ఎమ్. వి. మోహన్, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. మల్లికార్జున రావు, కార్యదర్శులు : కె. నారాయణస్వామి, శ్రీ వై. జి. జార్జి, జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. ఎమ్. మూర్తి కూడా సభలో ప్రసంగించారు. శ్రీ బి. వి. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణ గావించారు.

పోర్టు ఎంప్లాయీస్ ఊరేగింపు

"ఆల్ ఇండియా పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్" పిలుపుని అనుసరించి విశాఖపట్నం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ వారు జనవరి 6 న పెద్ద వూరేగింపు, ప్రదర్శన, సభలూ జరిపారు. కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ డి. వి. కె. శాస్త్రి నాయకత్వం వహించారు.

ఈ సందర్భంలోఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, అఖిలిండియా పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ బి. ధర్మారావు ప్రసంగిస్తూ, జనవరి 11న సమ్మె చేయమని ఫెడరేషన్ ఆదేశం ఇచ్చినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్త నిజం కాదని, "కార్మికుల వారం" మాత్రమే జరిపి, చిరకాలంగా పరిష్కారం అవకుండావున్న ఉద్యోగుల కోరికలను అధికారుల దృష్టికి తేవడమే ప్రస్తుత కార్యక్రమం అని, అన్నారు. గుర్తింపు లేని యూనియన్‌లని కొందరు పెట్టే బాధ్యతారాహిత్య మయిన ప్రకటనలు చేస్తున్నారని, అటువంటి ప్రకటనలని చూచి మోసపోవద్దని కూడా శ్రీ ధర్మారావు ఉద్ఘాటించారు. కుక్కగొడుగుల వలె పుట్టుకకు వస్తున్న కొన్ని యూనియన్‌లని గుర్తించవలసిన అవసరం లేదని కూడా ఆయన అన్నారు.

కాకినాడలో సాహితీ సమ్మేళనం

కాకినాడ, జనవరి 17 : "విద్యుత్సంస్కృతనీయ భవ్య కవితావేశం గల మహాకవిమదూర భవిష్యత్తును, విస్ఫులకరమైన మార్పును ప్రసంగం పరికింపలేని దాన్ని పరికించాలి. హృదయాహ్లాదాన్ని పూర్తిత కథాసహితరసాభ్యుదయాన్ని ప్రసంగించే సాహిత్యాన్నే ప్రజనాత్మక శక్తి మంతుడైన కవి సృష్టిస్తాడు. అప్పుడతడు ఈశ్వరుని కంటె గొప్పవాడు అవుతాడు" అని రోటరీ క్లబ్బులో జరిగిన సాహితీ సమావేశంలో అధికార భాషా సంఘ సభ్యులు డాక్టర్ సురగాలి తిమోతి జ్ఞానానందకవి ఉపన్యసిస్తూ అన్నారు.

రోటేరియన్ శ్రీ జయరాం సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి రోటేరియన్ శ్రీ యస్. కె. మెహిద్దీన్ స్వాగత వచనాలు పలికారు. డాక్టర్ జ్ఞానానందకవి రోటేరియన్ శ్రీ సి. వి. కృష్ణారావు సభకు పరిచయం చేశారు. (క)

గుడివాడ పట్టణ కాంగ్రెసు (ఐ) కన్వీనర్

గుడివాడ, జనవరి 17 : గుడివాడమునిసిపల్ కౌన్సిల్ శ్రీ కె. పాండు రంగ నాయకులను గుడివాడ పట్టణ ఇందిరా కాంగ్రెసు కన్వీనర్‌గా పార్టీ ఆధిష్టాన వర్గం నియమించినట్లు ఆయన తెలియ జేశారు. (క్రో)

ఏడాది గడిచినా లెక్చరర్లు లేరు

అనంతపురం, జనవరి 17: అనంతపురం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల యందు 82—83 సంవత్సరములో ముస్లిం బాలికల శ్రేయస్సును కోరి విద్యాభివృద్ధిని కాంక్షించి ప్రభుత్వం ఉర్దూ మీడియుమును ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. ఉర్దూ భాషకు మాత్రము జూనియర్ లెక్చరును నియమించి, హిస్టరీ, సివిక్సు బోధించుటకు సంవత్సర కాలమైనను ఇంతవరకు జూనియర్ లెక్చరర్లను నియమించక పోవడం చాల శోచనీయమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్సు ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యం. జలీల్ ఒక ప్రకటన చేశారు.

వదనీ నిరమణ చేసిన ఉపాధ్యాయులకు ఆంటిసిపేటరీ పెన్షన్ మంజూరుచేసి అధికారులు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పలితం శూన్యము. కారణం జిల్లా ట్రెజరీ అధికార్లు ఉపాధ్యాయులకు ఆంటిసిపేటరీ పెన్షన్ ఇవ్వలేమని తెలిపినట్లు తెలియుచున్నది. ప్రభుత్వం మరి ఉత్తర్వులు ఎందు కిచ్చినట్లు? కేవలం కన్నీటి తుడుపుకేనా?

ప్రతి నెలా జీతాలు సక్రమంగా వచ్చునపుడే జీవించుటయే కష్టంగా వుంది. జీవితావసర వస్తువుల ధరలు చుక్కలంటుచున్న ప్రస్తుత పరిస్థితులలో దాదాపుగా ఆరు మాసముల నుండి జీతము లేదు. పెన్షన్ లేకపోతే ఉపాధ్యాయ కుటుంబాలు పస్సిఇబ్బందులకు గురి అయినవుంటారో వూహ కందని విషయం. ఉపాధ్యాయులకు వట్టిన ఈ దుర్గతికి ప్రతి యూవత్తు సిగ్గు పడాలి.

ఆంటిసిపేటరీ పింఛన్ ఇవ్వలేదు

అనంతపురం, జనవరి 17: వదనీ నిరమణ చేసిన ఉపాధ్యాయులకు వదనీ నిరమణ చేసిన తరుణములో డ్రా చేసిన జీతములో 4/10వ వంతు ఆంటిసిపేటరీ పెన్షన్ మంజూరు చేసి పూర్తి పెన్షన్ మంజూరు చేసినపుడు ఆంటిసిపేటరీ పెన్షన్ మేరకు యిచ్చిన పెన్షన్ను మినహాయించి ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. కాని ఇంతవరకు ఉపాధ్యాయులకు ఆంటిసిపేటరీ పెన్షన్ మంజూరుచేసి పైకం ఇవ్వక పోవడం చాల విచారకరమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్సు ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యం. జలీల్ ఒక ప్రకటన చేశారు.

వదనీ నిరమణ చేసిన ఉపాధ్యాయులకు ఆంటిసిపేటరీ పెన్షన్ మంజూరుచేసి అధికారులు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ పలితం శూన్యము. కారణం జిల్లా ట్రెజరీ అధికార్లు ఉపాధ్యాయులకు ఆంటిసిపేటరీ పెన్షన్ ఇవ్వలేమని తెలిపినట్లు తెలియుచున్నది. ప్రభుత్వం మరి ఉత్తర్వులు ఎందు కిచ్చినట్లు? కేవలం కన్నీటి తుడుపుకేనా?

ప్రతి నెలా జీతాలు సక్రమంగా వచ్చునపుడే జీవించుటయే కష్టంగా వుంది. జీవితావసర వస్తువుల ధరలు చుక్కలంటుచున్న ప్రస్తుత పరిస్థితులలో దాదాపుగా ఆరు మాసముల నుండి జీతము లేదు. పెన్షన్ లేకపోతే ఉపాధ్యాయ కుటుంబాలు పస్సిఇబ్బందులకు గురి అయినవుంటారో వూహ కందని విషయం. ఉపాధ్యాయులకు వట్టిన ఈ దుర్గతికి ప్రతి యూవత్తు సిగ్గు పడాలి.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

రీజనల్ హౌసింగ్ ఇంజినీరు (సెంట్రల్ డివిజన్) వారి కార్యాలయము

ఏ. పి. హౌసింగ్‌బోర్డు, భరత్‌నగర్ కాలనీ, ఫతేనగర్, హైదరాబాద్.

టెండరు నోటీసు

No. 8/R. H. E.C/83-84 Dated: 4-1-1984

ఈ దిగువ పనులు చేయుటకు గాను ఏ. పి. హౌసింగ్ బోర్డువందు రిజిస్టరై వున్నట్టి కాంట్రాక్టర్ల నుండి తేది : 16—2—84 సా. 3—00 గంటల వరకు ఈక్రింది సంతకపు దారునిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు అదేరోజు సా. 3—30 గంటలకు హాజరైన టెండరు దార్లు లేదా వారి ప్రతినిధుల సమక్షములో రీజినల్ హౌసింగ్ ఇంజనీరు (సెంట్రల్ డివిజన్) ఎ.పి. హౌసింగ్ బోర్డు వారిచే తెరవబడును.

వ.నెం.	పని పేరు.	ధరావతు సొమ్ము 1½% వంతున.	ధరావతు ఈ క్రింది వారి పేర్ల చెల్లించాలి.	టెండరు డాకుమెంటు ఖరీదు.	పని పూర్తి చేయుకాలం.	అర్హులైన కంట్రాక్టర్ల తరగతి.
1.	హైదరాబాదు—కూకట్‌పల్లి వద్ద దశ—IV స్కీము క్రింద గ్రూపు I నందు 3 అంతస్థుల 16 MIG బ్లాకులకు (మొత్తం 96 డ్వెల్లింగ్ యూనిట్లు) లోపల నీటిసరఫరా మరియు శానిటరీ బిగింపులు ఏర్పాటు చేయుట.	రూ. 4,320	ఆర్.హెచ్.ఇ. సి. ఆర్.	రూ. పై. 160.00 ఎస్. టి. 7.20 167.20.	ఒకసంవత్సరం.	క్లాస్—I.
2.	హైదరాబాదు—కూకట్‌పల్లి వద్ద దశ IV స్కీము క్రింద గ్రూపు—III లో 3 అంతస్థుల 23 LIG బ్లాకులకు (మొత్తం 276 డ్వెల్లింగ్ యూనిట్లు) లోపల నీటిసరఫరా మరియు శానిటరీ బిగింపులు ఏర్పాటు చేయుట.	6,800	ఆర్.హెచ్.ఇ. సి. ఆర్.	160.00 ఎస్. టి. 7.20 167.20.	—డిటో—	క్లాస్—I.
3.	హైదరాబాదు—కూకట్‌పల్లి వద్ద దశ—IV స్కీము క్రింద గ్రూపు VIII లో 3 అంతస్థుల 18 LIG బ్లాకులకు (మొత్తం 216 డ్వెల్లింగ్ యూనిట్లు) లోపల నీటిసరఫరా మరియు శానిటరీ బిగింపులు ఏర్పాటు చేయుట.	5,320	ఆర్.హెచ్. ఇ. సి. ఆర్.	160.00 ఎస్. టి. 7.20 167.20	—డిటో—	క్లాస్—I.
4.	హైదరాబాదు—కూకట్‌పల్లి వద్ద దశ—IV స్కీము క్రింద గ్రూపు XII నందు 3 అంతస్థుల 24 LIG బ్లాకులకు (మొత్తం 288 డ్వెల్లింగ్ యూనిట్లు) లోపల నీటి సరఫరా మరియు శానిటరీ బిగింపులు ఏర్పాటుచేయుట.	7,100	ఆర్.హెచ్. ఇ. సి.ఆర్.	160.00 ఎస్. టి. 7.20 167.20	—డిటో—	క్లాస్—I.
5.	హైదరాబాదు—కూకట్‌పల్లి వద్ద దశ—IV వ స్కీము క్రింద గ్రూపు XIII నందు 3 అంతస్థుల 20 LIG బ్లాకులకు (మొత్తం 240 డ్వెల్లింగ్ యూనిట్లు) లోపల నీటి సరఫరా మరియు శానిటరీ బిగింపులు ఏర్పాటు చేయుట :—	5,910	ఆర్.హెచ్. ఇ. సి.ఆర్.	160.00 ఎస్. టి. 7.20 167.20	—డిటో—	క్లాస్—I.

నిబంధనలు:

1. టెండరు డాక్యుమెంట్ల కొరకు పంపు దరఖాస్తులతో పాటుగా టెండరు డాక్యుమెంట్ల ఖరీదును నగదుగా గాని లేదా మనియార్డర్‌ద్వారా గాని తేది : 31—1—1984 వరకు ఇందుకోబడును. కాంట్రాక్టర్లు అర్హించినచ

ప్రధాని ప్రకటనకు ద్రవ్యనిధి వర్గాల హర్షం

వాషింగ్టన్, జనవరి 17

భారతదేశానికి విదేశీద్రవ్యం విల్వల పరిస్థితి మెరుగైనందువల్ల అంతర్జాతీయ ద్రవ్యనిధి ఋణం క్రింద తాను తీసుకోవలసి ఉన్న చివరి విడత ఋణం 1.1 బిలియన్ డాలర్లను భారత్ తీసుకోకుండా వదిలివేస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రకటన ఈ ద్రవ్యనిధి వర్గాలు హర్షాన్ని ప్రకటించాయి.

మూడు కారణాలవల్ల భారత నిర్ణయం ఐ. ఎం. ఎఫ్. కు ఎంతో ఉపయుక్తంగా ఉన్నట్లు వారు చెప్పారు. మొదటికారణం ఏమిటంటే ఐ. ఎం. ఎఫ్ పై భారం తగ్గుతుంది. 1984-85వ సంవత్సరానికి ఇతరదేశాలకు ఈ మొత్తాన్ని విడుదల చ్రయోగలగుతుంది.

మరో కారణం ఏమిటంటే ఐ. ఎం. ఎఫ్. పెట్టిన నిబంధనల ప్రకారం ఋణాన్ని సద్వినియోగం చేసుకున్నదేశం ఈ నిర్ణయాన్ని ప్రకటించడం ఐ. ఎం. ఎఫ్. వర్గాలకు మరింత ఆనందదాయకంగా ఉన్నది. ఐ. ఎం. ఎఫ్. నిబంధనలను నెరవేర్చలేక సోయిన దేశాలు అ యాటను పైకి చెప్పినా చెప్పకపోయినా అాము ఐ. ఎం. ఎఫ్. ఋణాన్ని వదులుకుంటామని ప్రకటించడంకష్టం. కాని ఐ. ఎం. ఎఫ్. నిబంధనలను నెరవేర్చ ఐ. ఎం. ఎఫ్. వద్దకు వస్తుంటాయి.

డంలో భారత్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగలేదు.

తాను ఇచ్చిన ఋణాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఐ. ఎం. ఎఫ్. పెట్టిన నిబంధనల నన్నిటిని భారత్ నెరవేర్చింది, తాను బేరం కుదుర్చుకొన్న ఋణం అంతటినీ తీసుకోనే అర్హతను భారత్ సంపాదించుకున్నది.

ఇప్పుడు భారత్ వదులుకున్న మొత్తంలో కొంత ఋణావసరాలు ఎక్కువగా ఉన్న దేశాలకి ఇవ్వబడుతుంది.

భారత నిర్ణయం అంతర్జాతీయ సహకారానికి నిదర్శనంగా కూడా ఉన్నది. ఐ. ఎం. ఎఫ్. కొత్త నిధుల కోసం వెకుక్కునే పనిలేకుండా అనేక చిన్న దేశాలకి ఐ. ఎం. ఎఫ్. ఋణం లభించడానికి వీలుగా భారత్ చాలా పెద్ద మొత్తాన్ని వదిలి పెట్టాలనుకొంది.

మరో విషయంపై కూడా ఐ. ఎం. ఎఫ్. వర్గాలు సంతోషాన్ని వ్యక్తం చేశాయి.

భారత్ దిక్కుతోచని పరిస్థితిలో కాకుండా బాగా ముందే ఐ. ఎం. ఎఫ్. ఋణాన్ని అడగడం ఈ వర్గాలకి సంతోషాన్ని కలిగించాయి. ఐ. ఎం. ఎఫ్. సహాయాన్ని కోరే ధోరణి సాధారణంగా విదేశీ పెట్టుబడిదారులు, స్వదేశీ పెట్టుబడిదారులపట్ల నమ్మకం పోయాక ఆలస్యంగా ఐ. ఎం. ఎఫ్. వద్దకు వస్తుంటాయి.

ఆర్థికంగా తాము బాగా చితికి పోయామని పైకి లేవడం కష్టమని ఆ దేశాలు ఆలస్యంగా తెలుసుకుంటాయి.

భారత్ తన ఆర్థిక వ్యవస్థకు ఎటువంటిహాని కలుగకముందే ఐ.ఎంఎఫ్ ను ఋణ సహాయం అడిగింది. అందువల్ల భారత ఆర్థిక వ్యవస్థ అనుకున్న దాని కన్న బాగా తొందరగా పుంజుకున్నది.

భారతదేశం ఆర్థికరంగంలో సాధించిన అభివృద్ధిని ఐ. ఎం. ఎఫ్. వర్గాలు ఎంతో ప్రశంసిస్తున్నాయి. భారత్ ద్రవ్యోల్బణాన్ని తగ్గించగలిగింది. విదేశీ ద్రవ్య నిల్వల పరిస్థితిని మెరుగు పరుచుకున్నది, వంటబాగా పండించింది.

జ్యోతిబసు విమర్శ

ఐ. ఎం. ఎఫ్. ఋణంలో చివరి వాయిదాను భారత్ తీసుకోకుండా వదిలి వేస్తుందని శ్రీమతి గాంధి చేసిన ప్రకటనలో కొత్త ఏమీలేదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఏమన్నారు.

ఆయన కలకత్తాలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నిర్ణయం గతం లోనే జరిగిందని, ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ ఆ విషయమై ఎప్పుడో చెప్పారని తెల్పారు. కేంద్రం ఇప్పుడు ఎంతో ఇబ్బందిలో ఉన్నదని, ఐ ఎం.ఎఫ్. ఋణం తీసుకున్నాక కేంద్రం ఏమి సాధించగలదని అనుకున్నదో అది జరిగ లేదని ఆయన అన్నారు. మరో వాయిదా ఋణాన్ని తీసుకుంటె మరిన్ని కష్టాలు సంప్రాప్తం అవుతాయి కాబట్టి కేంద్రం దానిని తీసుకోవడం లేదనీ ఆయన వ్యాఖ్యానించారు.

ప్రమాదకరం బంగ్లాదేశ్ చర్య

కలకత్తా, జనవరి 17:

అమెరికా సప్తమ నౌకా దళానికి చిటగాంగ్ రేవువద్ద సౌకర్యాలు కల్పిస్తామని బాగా అధ్యక్షులు హామీ ఇచ్చినట్లయితే ఈ ప్రాంతంలో శాంతికి ముప్పు ఏర్పడవచ్చని రక్షణ సహాయ మంత్రి శ్రీ సింగ్ దేవ్ హెచ్చరించారు. అవిధంగా శ్రీ ఎర్షాద్ గత అక్టోబర్‌లో అమెరికా వెళ్లినపుడు హామీ ఇచ్చారని వెలువడిన వార్త నిజమైతే హిందూ మహాసముద్ర ప్రాంతానికి ప్రమాదం తప్పదని చెప్పారు. ఢిల్లీ మండి భువనేశ్వర్ వెడుతూ ఇక్కడ విమానాశ్రయం వద్ద మాట్లాడుతూ శ్రీ సింగ్ దేవ్ ఆ విధంగా వ్యాఖ్యానించారు.

ఇటీవల హైదరాబాదులో జరిగిన ఏ.వి వెంకటి అవార్డుల బహూకరణ సభలో వార్షిక ప్రసంగం చేస్తున్న డా. ఇరివెంటి కృష్ణమూర్తి. చిత్రంలో ఉన్నవారు శ్రీ బుర్గ సుబ్బరాయన, శ్రీ రామకృష్ణ, శ్రీ శ్యామ దామోదరరెడ్డి.

పొన్నూరులో రాష్ట్రస్థాయి రచయితల సభలు

విజయవాడ, జనవరి 17:

రాష్ట్ర సాంస్కృతి సమాఖ్య (యువ సాహితి విశాఖపేటిక) ఆంధ్రప్రదేశ్ వారు గుంటూరు జిల్లా పొన్నూరు కోటరీ సమాజ సేవా కేంద్రం ఆడిటోరియంలో ఈనెల 28, 29 తేదీలలో రాష్ట్రస్థాయి యువరచయిత రచయిత్రుల ద్వితీయ మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ సభల్లో రచయిత (త్రు) లైన ప్రతినిధుల సమావేశం. ప్రాచీన సాహిత్యం, దానవద సాహిత్యం, మినీకథ, వినీ సాహిత్యం తెలుగు కవిత్వం, ఆధునిక సాహిత్యం, అకాడెమీల పనితీరు విషయాలపై సదస్సు కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి.

ఈ మహాసభల కార్యనిర్వాహకులుగా శ్రీ రావులపర్తి సాంబశివరావు, శ్రీ ఉత్సల వసంతరాజు, శ్రీ బూసా కోటయ్య, శ్రీ ఉద్రవ్ విజయకృష్ణ తదితరులతో ఒక కమిటి ఏర్పడి సభల నిర్వాహణ ఏర్పాటు చేస్తున్నారని సమాఖ్య రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కిరీష్ కుమార్ తెలియ చేస్తున్నారు. ఈసభల వివరములు కోరువారు జిల్లా విభాగం, కార్యదర్శి శ్రీ ఉత్సల వసదూరా, పొన్నూరు గుంటూరు జిల్లా చిరునామాకు వ్రాసి తెలుసు కోవచ్చునని ప్రకటనలో తెలియజేశారు.

ఏడాదిపాలనకు నిరసనగా ఊరేగింపు

హైదరాబాద్, జనవరి 17:

తెలుగుదేశం మొదటి ఏడాది అక్రమ పాలనకు నిరసనగా యువజన కాంగ్రెస్ (ఐ) జంటనగరాలలో 50 మంది కార్యకర్తలు 20 నిరహారదీక్ష శిబిరాలలో కూర్చొని జరపడమే కాకుండా ఊరేగింపుగా రాజభవన్ వరకు వెళ్లి గవర్నర్‌కి మెమోరాండా సమర్పించినట్లు అధ్యక్షులు శ్రీ జి. విశ్వారెడ్డి తెరిపాడు. శ్రీయుతులు జి. విశ్వారెడ్డి, పి. జనార్దన రెడ్డి, బి. రాందేవ్. నాగంకృష్ణ ఇతర కార్యవర్గ సభ్యులు ఊరేగింపుకి నాయకత్వం వహించారు.

ముఖ్యమంత్రిపై హత్యా ప్రయత్నాన్ని యువజన కాంగ్రెస్ ఖండించింది. అది కాంగ్రెస్ (ఐ) కార్యకర్తే తేని ఉంటాడని ఆరోపించిన జె. డి. కార్యదర్శి శ్రీ ఉపేంద్ర ప్రకటనను తీవ్రంగా ఖండించింది. మాజీమంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డికూడా ఆరోపణను ఖండించారు.

ప్రతి మూడు నెలలకూ చైతన్య యాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 17:

చైతన్య యాత్రలలో తమ దృష్టికి వచ్చిన విభిన్న సమస్యలు. ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడానికి కృషి జరుగుతున్నదని తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర చెప్పారు.

గత డిసెంబర్ 25తో చైతన్య యాత్ర దాదాపూర్తయ్యాయి. అ త ర్వా త, అ భి వృ ద్ధి సమీక్ష సంఘం రెండు వారాలపాటు ఈ సమస్యలను, ఫిర్యాదులను పరిశీలించి కార్యాచరణ కోసం మూడు నివేదికలు తయారుచేసింది వీటిలో మొదటిది: ప్రభుత్వ విధానాలు. కార్యక్రమాల అమలుకు సంబంధించినది, రెండవది: పార్టీ వ్యవస్థకి సంబంధించినది. మూడవది: అధికారులపై, అనధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించినది. అభివృద్ధి సమీక్ష సంఘం జిల్లాలవారీగా ఫిర్యాదులను పరిశీలించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలను కూడా సూచించిందని శ్రీ ఉపేంద్ర తెలిపారు.

ఈ నివేదికల ఆధారంపై ప్రభుత్వ విధానాలు కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చలను అయా జిల్లాల వ్యవహారాలు చూస్తున్న మంత్రులు వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని శ్రీ ఉపేంద్ర తెలిపారు. పార్టీ క్రియాశీల సభ్యులు ఉన్నారని అధికారులపై వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి అధికారయంత్రాంగాన్ని ఆదేశిస్తారు. అనధికారులపై వచ్చిన ఆరోపణలపై ఎలా చర్యలు తీసుకోవాలో ముఖ్యమంత్రి నిర్ణయించవలసి ఉందని శ్రీ ఉపేంద్ర అన్నారు.

చైతన్యయాత్రలు ప్రతి మూడునెలల కొకసారి నిర్వహిస్తామని, శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే రెండవసారి చైతన్యయాత్రలు మొదలు పెడతామని ఆయన అన్నారు.

అభివృద్ధి సమీక్ష సంఘంలో 21మంది సభ్యులున్నారని, వారిలో విద్యావేత్తలు పార్టీ క్రియాశీల సభ్యులు ఉన్నారని ఆయన తెల్పారు.

నగరంలో 3 రక్షణ సంస్థల సిబ్బంది ధర్నా

హైదరాబాద్, జనవరి 17:

నగరంలోని మూడు రక్షణ పరిశోధనాగారాల సిబ్బంది సోమవారంనాడు ధర్నా జరిపారు. మూడవ వేతనసంఘం సిఫారసులు అమలు తదితర సమస్యలకు సాధనకు వారు ఆందోళన జరుపుతున్నారు.

డిఫెన్స్ మెటలర్జికల్ రీసర్చ్ లాబరేటరీస్ (డి. యం. ఆర్. ఎల్.) డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ రీసెర్చ్ లాబ్స్ (డి. యల్. ఆర్. యల్.) డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ లాబ్స్ (డి. ఆర్. డి. యల్.) ఉద్యోగుల సంఘాలు జారీచేసిన ప్రకటనలో రక్షణ మంత్రిత్వశాఖ క్రేడ్ యానియస్‌లను గుర్తించాలని డిమాండ్ చేశారు.

హత్యా ప్రయత్నం: మాజీ రాష్ట్రపతి సంజీవరెడ్డి ఖండన

హైదరాబాద్, జనవరి 17:

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుపై హత్యా ప్రయత్నాన్ని ఖండిస్తూ మాజీ రాష్ట్రపతి ఎన్. సంజీవరెడ్డి, కేంద్ర వ్యవసాయ మాజీమంత్రి మరజన్ సింగ్ బర్నాలా, మాజీగవర్నరు కె. సి. అబ్రహాం ముఖ్యమంత్రి ఆఫీసుకు సందేశాలు పంపారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 17:

హైదరాదాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

బియ్యం:	
సుజూరి పొడవి	రు. 407.00
కొత్తవి	రు. 305.00
హంస పొడవి	రు. 270.00
కొత్తవి	రు. 255.00
జొన్నలు తెల్లవి	రు. 245.00
పచ్చవి	రు. 148.00
మొక్కజొన్న లోకల్	రు. 148.00
రాగులు	రు. 142.00
సజ్జలు	రు. 147.00
గోధుమ:	
ఐస్పితి	రు. 350.00
మర్పి	రు. 290.00
పెసరపప్పు	రు. 465.00
అముదాలు	రు. 525.00
నువ్వులు	రు. 800.00
మిర్చి పేలిరకం	రు. 600.00
పసుపు కొమ్ములు	
బొట్టివి	రు. 1260.00
ఉల్లిపాయలు	రు. 120.00
చింతపండు	రు. 500.00
ధనియాలు	రు. 500.00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 355.00
విజాగాపట్నం రకం	రు. 275.00
కూరగాయలు 10 కేజీల ధర	
మిరాలం మండి	
బంగాళాదుంపలు	రు. 20.00
టమాటాలు	రు. 8.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 16.00
పచ్చిమిర్చి	రు. 26.00
సబ్జిమండి:	
బంగాళాదుంపలు	రు. 19.00
టమాటాలు	రు. 8.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 20.00
పచ్చిమిర్చి	రు. 24.00
హిల్సాంగంజ్:	
బంగాళాదుంపలు	రు. 18.00
టమాటాలు	రు. 9.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 21.00
పచ్చఅరటి పళ్ళు గెల	రు. 21.00
యాపిల్స్ బంద	
రాయల్ డెలిషియస్	రు. 170.00
మహారాజా	రు. 80.00
మోసంబి	రు. 45.00
దాక్షి కె.జి. అనాబ్‌షాహి	రు. 4.00

ప్రణాళికా సంఘంతో ముఖ్యమంత్రి చర్చలు: రాష్ట్రానికి చవాన్ సూచనలు

న్యూఢిల్లీ, జనవరి 17:

1984-85 వ సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ వార్షిక ప్రణాళిక పెట్టుబడిని రూ. 918 కోట్లుగా ప్రణాళికా సంఘం నిర్ణయించింది. ఇది వర్తమాన ప్రణాళికా పెట్టుబడికన్నా రూ. 92 కోట్లు ఎక్కువ.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రణాళికా సంఘం అధికారుల మధ్య నేడు చర్చలు జరిగిన పర్యవసానంగా వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 918 కోట్లుగా నిర్ణయించబడింది.

శ్రీ రామారావు కేంద్ర ప్రణాళికా మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. బి. చవాన్ మధ్య జరిగిన సమావేశంలో వచ్చే ఆర్థికసంవత్సరపు వార్షిక ప్రణాళిక పెట్టుబడి ఖరారు చేయబడింది.

శ్రీ రామారావు సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినముఖ్యమైన ఏర్పాటులకు అమోదం లభించిందన్నారు.

ఇవి: హైదరాబాదు నగర అభివృద్ధి పథకం, ఉద్యోగినుల సంక్షేమ పథకం శాశ్వత గృహ నిర్మాణ పథకం, ప్రతి గ్రామంలో పరిశుద్ధ్య సౌకర్యం కలిగించే పథకం.

గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని, బలహీన వర్గాలకు ఉద్దేశించి ఇందిర గృహ నిర్మాణ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ అమలు పరుచున్న తీరును ప్రణాళికా సంఘం ప్రత్యేకంగా మెచ్చుకొన్నదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎన్. భాస్కర రావు తెలియజేశారు.

ఈ గృహ నిర్మాణ పథకాన్ని నమూనాగా తీసుకోవాలని తాము ఇతర రాష్ట్రాలకు సూచిస్తామని కూడా ప్రణాళికా సంఘం చెప్పిందని ఆయన తెల్పారు.

పెద్దూళ్లు కులాలు, పెద్దూళ్లు తెగల ఉన్నతికి 20 అంశాల కార్యక్రమాన్ని అమలు పరచడంలో రాష్ట్రం సాధించిన ప్రగతిని కూడా ప్రణాళికా సంఘం ప్రశంసించిందని ఆయన చెప్పారు.

ప్రణాళికా పథకాల కేటాయింపులను పెంచడానికి అదనపు ద్రవ్యాధారాల సమీకరణకు రాష్ట్రం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ శంకర్ గోస్వామి తెల్పారు

చాలావరకు పూర్తయిన విద్యుత్, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిని సాగించి వాటిని సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో ప్రణాళికా శాఖ మంత్రి చెప్పారు.

వర్తమాన వార్షిక ప్రణాళిక అమలు చేయబడిన తీరును సమీక్షిస్తూ విద్యుత్ ప్రసారంలోనష్టాలుదాలా ఎక్కువగా ఉన్నాయని శ్రీ చవాన్ తెల్పారు. విద్యుత్ ప్రసారం పంపిణీపై ఎక్కువప్రద్ధ చూపించాలని ఆయన రాష్ట్రానికి సూచించారు. ఇది పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ఉత్పత్తిని పెంచడమే కాకుండా పేదుదీకరణ కార్యక్రమాన్ని అమలు పరచడానికి సాయపడుతుందని ఆయన తెల్పారు.

10 అంశాల కార్యక్రమం గురించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం అమలు మొత్తం మీద బాగానే ఉన్నప్పటికి జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద, గ్రామీణ విద్యుదీకరణ రంగంలోను సరైన ప్రగతి కనబడటం లేదని శ్రీ చవాన్ అన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి లక్ష్యాలను సాధించడానికి కృషి చేయవలసిందిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెరిగేటు, మధ్యలో చదువు మానివేసేవారి సంఖ్య తగ్గేట్లు చూడవలసిందని శ్రీ చవాన్ సూచించారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా దానిని మరింత పెంచే అవకాశంవుందని ఆంధ్రప్రదేశ్‌లో ఎకరానికి వరి దిగుబడి తక్కువగా వుందనీ ఆయన అన్నారు.

నూనెగింజలు, కాయధాన్యాల ఉత్పత్తిని పెంచటానికికూడ రాష్ట్రం కృషి చేయాలని ఆయన అన్నారు. చేసవి వరి విస్తీర్ణం, దిగుబడి పెంచే అవకాశం వున్నదన్నారు.

నీటిపారుదలకు సంబంధించి లక్ష్య సాధనకు పూనుకోవలసిందని ఆయన రాష్ట్రాన్ని కోరారు. రిహాబార్ల నిర్మాణంలో కూడ లక్ష్యాలను సాధించాలనీ, అర్. టి. సి. పథకాలు పనిచేసేట్లు చూడాలనీ ఆయన అన్నారు.

శ్రీ రామారావు వచ్చే ఆర్థికసంవత్సరంలో కనీసఅవసరాల కార్యక్రమాలకూ, సామాజిక సేవలకూ అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగలమని శ్రీ చవాన్‌కు చెప్పారు.

పోలీస్ కాంపులా? కాలేజీలా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 17:

వరంగల్ పట్టణంలోని కళాశాలన్నిటిని పోలీస్ క్యాంపులుగా మార్చి వేసి, విద్యార్థులను పోలీసులు చిత్రహింసలకు గురి చేస్తున్నారని వరంగల్‌లోని అన్ని కళాశాల విద్యార్థుల సంఘం ఆరోపించింది. ఈ సంఘం కన్వీనర్ శ్రీ బి. జ్ఞానప్రకాశ్‌తో పాటు పది కళాశాలల విద్యార్థి ప్రతినిధులు సోమవారం ఇక్కడ విలేకరులకు తమ పరిస్థితి వివరించారు.

జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ శాంతిభద్రతల పాకతో ప్రిన్సిపాళ్ళను నిస్సహాయులను చేసి కళాశాలలపైకి పోలీసులను ఎందుకు పెత్తనం చేలాయిస్తున్నారని, ప్రభుత్వేతర సంస్థలతో ఎన్నుకొన్న విద్యార్థి సంఘాలు తమ ప్రాంతంలోత్సవాలు జరుపుకోవడం కూడా పాడ్యం కావడం లేదని ఈ విద్యార్థి నాయకులు చెప్పారు.

కళాశాలలో పోలీసులు అక్రమంగా ప్రవేశించి, అక్రమ అరెస్టులకు, లాఠీ ఛార్జీలకు దిగడం వల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర అటంకం కలుగుతున్నదని వారు చెప్పారు.

కళాశాలలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని, ఏ విద్యార్థిని అరెస్టు చేస్తారో, ఎప్పి చిత్రహింసలు పెడతారో అని విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురి అవుతున్నారని వారు చెప్పారు.

ఉదాహరణలు చెబుతూ గత శుక్రవారం 21న స్పెషల్ క్లాసుల కోసం పిలిచి చేస్తున్న విద్యార్థులపై అమానుషంగా లాఠీ ఛార్జీ చేశారని, అడ్డం వచ్చిన అధ్యాపకులను కూడా కొట్టారని తెలిపారు. వివరణ ప్రిన్సిపాల్ రూములో, క్లాసు రూములో ఉన్న వారిని కూడా బయటికి లాగి కొట్టారని, దాదాపు మంది విద్యార్థుల తలలుపగిలి, చేతులు విరిగి అస్పత్రిపాలయ్యారని చెప్పారు.

పరిశ్రమలాభివృద్ధి సంస్థ డైరెక్టర్ల నియామకం

హైదరాబాద్, జనవరి 17:

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమాభివృద్ధిసంస్థకు గవర్నింగ్ బాడీలో నియమించిన డైరెక్టర్ల బోర్డులో అధనంగా 1. శ్రీ శంకరి గుడుస్వామి ఆర్థిక ప్రణాళికాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి 2. శ్రీ టి. ఆర్. ప్రసాద్ మేనేజింగ్ డైరెక్టర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థలను ప్రభుత్వం నియమించింది.

సభలు-సమావేశాలు

సాయంకాలం 5.30కి కోటిలోని గుజరాతి విద్యామందిర్ హైస్కూలులో పండిత్ ధర్మానందన్ ఉచిత సంస్కృత శిక్షణ పంతులుతీరాడ్ మంత్రి కరణం రామచంద్రరావు "మార్గదర్శిక" వుస్తకాన్ని పబ్లికరణ ప్రతిభోత్సవాన కార్యదర్శి శ్రీ జి. వి. రామకృష్ణ తదితరులు ప్రారంభోత్సవం, రిపాణా మంత్రి, శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షులు.

* * *

సాయంకాలం 6.30కి రవీంద్ర భారతిలో కాకతీయనగర్ శ్రీ రామదేవాలయ నిర్మాణార్థం డా. పెంపటి చిన సత్యం బృందం. శ్రీ పద్మావతి శ్రీ నివాసనేల నృత్యనాటక (1వ నాటి ఇదేకార్యక్రమం.)

* * *

సాయంకాలం 7.45కి పబ్లిక్ పైన్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టరు శ్రీ ఇ. పి. సుబ్బారావు ప్రారంభం జనాబ్ తాజదుల్ హుసేన్ అధ్యక్షులు.

* * *

అకిలభారత పారిశ్రామిక ఎగ్జిబిషన్‌లో "పోలీసు స్టాల్"ను సిటి పోలీసుకమిషనర్ శ్రీ కె. విజయరామారావు సా॥ 6.30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

లోపిల్లేజి ప్రాంతాలకు బోరు వివరణ

హైదరాబాద్, జనవరి 17:

కరీంనగర్, పోచంపాడు, ఆదిలాబాద్, నిజామాబాదు ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల ప్రవహించడంవల్ల అనేక విద్యార్థులు అందుకున్నాయని బోర్డు వారు తెలియజేశారు.

ఈ ప్రాంతాలలోని పనయి తక్కువ వరదలకి 1979 లో మణుగూరుకుండి రామగుండానికి 132 కె. వి. డబుల్ సర్క్యూట్ లైను పథకం కేంద్రానికి పంపగా ఇంతవరకు మంజూరు కాలేదని బోర్డు తెలిపింది.

ఈలోగా రామగుండం 210 మె. వా. యూనిట్ పని ప్రారంభించడం మొదలు పెట్టింది. ఇంకా వినియోగదారులకు చేరడంలేదు ప్రయోగాత్మకంగా జరుగుతోంది. ఇంకా స్థిరపడవలసి వుంది. త్వరలో వాణిజ్య వినియోగానికి విద్యుత్ సరఫరా చేయటం జరుగుతుంది.

ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసింది ఒకటి ఉంది, మోటారుతో మోటార్ స్టార్టరు త్వరలో సప్లయి చేయటం జరుగుతుంది కొత్తలేజి ఉన్నప్పుడు మోటార్ పడిపోకుండా ఇవి కాపాడతాయి. నకిలి స్టార్టర్ లను వాడటం, వరి పొలాలను జాగ్రత్తగా ఉపయోగించక పోవడం వలన మోటారు పడిపోవే ప్రమాదం ఉంది.

సొమ్మొకడిది సోకొకడిదా?

బాంకులిస్తున్న రుణాలు కేంద్రప్రభుత్వం ఇస్తున్నవేనని తెలుపాలి: పెండేకంటి

కర్నూలు, జనవరి 17

బలహీన వర్గాలకు బాంకులద్వారా ఇస్తున్న ఋణాలు కేంద్ర సహాయంతో ఇస్తున్నవేనని, ఈ విషయాన్ని బలహీన వర్గాలవారికి తెలియజేయడం బాంకుల కర్తవ్యమనీ దేశవ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య చెప్పారు ఈ విధంగా తెలియజేయక పోతే సొమ్ము ఒకడిది సోకు ఒకడిది పొమెరగా ఉండగలదన్నారు.

శ్రీ వెంకట సుబ్బయ్య నేడిక్కడ జేసీస్ అధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి శ్రీమతి గాంధి చేస్తున్న కృషిని వివరించారు. ఇందులో బాంకులను జాతీయం చేయడమేగాక ఎలాంటి పూచీ లేకుండా బలహీన వర్గాలకు ఋణాలు నేరుగా అందే ఏర్పాటు చేసారన్నారు. అయితే ఈ ఋణాలు ఇవ్వడంలో బాంకు అధికారులు అవలంబిస్తున్న వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. దరఖాస్తులు అందిన తరవాత నెల తరబడి వారిని బాంకుల చుట్టూతిప్పుతున్నారనీ, ఈ పద్ధతికి స్వస్తి చెప్పి వారంరోజులలో ఋణాలు ఇవ్వాలనీ చెప్పారు.

జేసీస్ వారు బలహీన వరాలకి కూలి గాయల తోపుడుబండ్లు సీసా సెంట్రిపిన్ సామగ్రి, హ్యాండ్లు ఉపకరణాలు చెప్పారు. ఆటో ఎక్స్‌చేంజికోసం వచ్చిన కొందరు, కెనరా ఇండియన్ ఓవర్సీస్ స్టేట్ బాంకుల ఆర్థిక సహాయంతో యీ వస్తువులను అందిస్తారు. ఈ బాంకుల అధికారుల్లు శ్రీ కె. ఎల్. ఎన్. మూర్తి శ్రీ కె. ఎస్. ఎస్. శర్మ శ్రీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాజీమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. మాజీమంత్రి శ్రీ శేషయనరెడ్డి ఋణాలను వెంటనే ఇవ్వాలని నొక్కివారు.

జేసీస్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వరరావు నివేదిక సమర్పించారు తొలుత డాక్టర్ సుమంత స్వాగతం చెప్పారు. జేసీస్ కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

సెప్టెంబర్‌లోగా ఆటో ఎక్స్‌ఛేంజ్

వచ్చే సెప్టెంబర్ 24 వ తేదీలోగా కర్నూలులో ఆటో ఎక్స్‌చేంజిని ఏర్పాటు చేయనున్నట్టు డివిజినల్ ఇంజనీర్ శ్రీ ఎల్. ఎస్. మూర్తి నేడు పత్రికల వారితో చెప్పారు. ఈ విషయాన్ని తాము విన్న కేంద్ర మంత్రి శ్రీ కె. విజయ భాస్కర రెడ్డికి ఢిల్లీలో తెలియజేశామని, ఇందుకాయన హర్షం తెలిపారనీ, చెప్పారు. అటో ఎక్స్‌చేంజికోసం పట్టణ ప్రజలు ఎంత కాలంగానో ఎదురుచూస్తున్నారనీ, వారి కోర్కె నెరవేరేసమయం వస్తోందనీ శ్రీ విజయ భాస్కర రెడ్డి చెప్పారన్నారు. నిధుల విషయంలో జాప్యం ఏదయినా జరిగితే అది జరగకుండా తాము చూడగలమని ఆయన హామీ ఇచ్చారు.

తంతి, తపాలా వారోత్సవాల సందర్భంగా తమశాఖ తరపున శుభాకాంక్షలు అందిస్తున్నామని శ్రీ మూర్తి చెబుతూ, కొత్త ఎక్స్‌చేంజి భవననిర్మాణం పూర్తి అయిందనీ, కేబుల్స్‌నని అరుగుతోందనీ చెప్పారు. ఈ ఉత్సవాలలో తమ డివిజనులో 47 కొత్త పెట్టెపోసులు ఇచ్చామనీ, వీటిలో 11 ఒ.పి.టి.లనీ అన్నారు.

జిల్లాలో మరో 5 జంక్షన్లను బనగానపల్లి-బేతంచర్ల, పాణ్యం-నంద్యాల ఆళ్ళగడ్డ-ఉయలవాడ, ఆళ్ళగడ్డ-దొర్నిపాడు, తిమ్మాపురం - నంద్యాల మధ్య ఎర్పాటుచేస్తున్నామన్నారు.

కొత్త డైరెక్టరీని కూడా శ్రీ మూర్తి విడుదల చేశారు. ఎస్. డి. ఓ. శ్రీ నారాయణ, డిప్యూటీ డి ఇ. టి. శ్రీ ఎం. కె. శాస్త్రి. జె. ఇ.లు శ్రీ చెన్నారెడ్డి, శ్రీనివాసులు చెట్టి. బాలమునీ కూడా పాల్గొన్నారు. (వి)

బస్‌లో సీటు తగాదాకు రెండు ప్రాణాలు బలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17

బస్‌లో సీటుకోసం వచ్చిన తగాదా కిల

★ అనాథ శిశువుల నిలయం సర్వీస్ కమిషన్

ఇటీవల ఆయుర్వేద వైద్యఅధికారుల ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తుల కోసం వ్రాసుకోగా కొందరికి పబ్లిక్ వర్క్స్ జూనియర్ సూపరింటెండెంట్ వైద్య ఉద్యోగాలకి సంబంధించిన దరఖాస్తులొచ్చాయి. ఇక ఇలా కాదని కొందరు స్వయంగా హైదరాబాదు వెళ్ళి రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం లోనే దరఖాస్తులు తీసుకొన్నారు. అలా వెళ్ళలేనివారు పోస్టేటి లేక అవకరణ కలంతలయైన కమిషన్‌ను మోసిస్తూ, తమ ప్రయత్నాలకి వెంటనే పూర్తి పోయారు. (కం)

★ పురిటి మంచంపై ఇంటర్‌వ్యూ

టీచర్ పోస్టుకోసం ఇంటర్‌వ్యూకి గుర్తింపుగా అనంతపురంలోని ఇన్నా మేరీ ఇంటర్‌వ్యూకి వెళ్ళకుండానే అనంతపురం ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది.

తనకు నొప్పులు వస్తున్నట్లు లక్షణాలు కన్పిస్తున్నాయని ఇంటర్‌వ్యూకి తగిలిన వ్యక్తి ఇవ్వాలని ఆమె తల్లి డాక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. ప్రసవానంతరమే అనుకోకుండా వచ్చిన సెలక్షన్ కమిటీ దయచూపిస్తోంది.

జిల్లా కలెక్టరు శ్రీమతి రాజేశ్వరి చక్రవర్తి, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రుద్రన్న రెడ్డి, ఇంకా సభ్యులు అనుమతితో పబ్లిక్ కార్యాలయం వద్దనే ఆమె మంచం మీద కూర్చుని ఇంటర్‌వ్యూ జరిగింది.

★ గుండెకాయలో ప్రోటీన్ తయారీ

గుండెకాయకి రక్తాన్ని అందించడం తీసుకుపోవడమే కాకుండా ఇంకా ఇతరమైన పనులు రక్తాన్ని పంపించే "పంపు"కి ఉన్నాయని బోరింలో విశ్వ విద్యాలయంలోని ఒక శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడు. అయన నుమారు పదివేల ఎలుకల, గినీపందుల గుండెకాయకు బిళ్ళలుబొడిచి ఈ వివరాన్ని తెలుసుకున్నాడు.

గుండెలోని ఎగువభాగం ప్రత్యేకమైన ప్రోటీన్‌ను తయారు చేసింది. శరీరానికి కావలసిన నీరు, ఉప్పు ఎంత కావాలో మూత్ర పిండాలకు యీ ప్రోటీన్ సజ్జలద్వారా తెలియ జేస్తుంది.

ఇన్నాళ్లు గుండెకాయకు శరీరానికి రక్తం ప్రసారం చేయటమే ప్రధాన ధర్మంఅని అనుకుంటూఉండేవాళ్ళం. కృత్రిమంగా తయారు చేసిన ప్రోటీన్ కంటె సహజంగా తయారయిన ప్రోటీన్ వల్ల గుండెజబ్బువల్ల బాధపడే వ్యక్తులకు ఇది దన్వంతరిగా పనిచేస్తుంది. అయితే గుండెకాయ తయారుచేసే సహజమైన ప్రోటీన్‌పై ఇంకా పరిశోధన జరుగుతోంది.

★ అరబ్ సామాజిక జీవనంపై విదేశీ 'ఆయా'లప్రభావం

బాగ్దాద్, జనవరి 17:

పిల్లల్ని సముదాయించి అక్కంచే విదేశీ అమ్మాయిలు దివరకు అ పసి కందుల తండ్రులనే వివాహం చేసు కోవడం జరుగుతున్నందున అరబ్ కుటుంబాలపై కలిగే ప్రభావం పట్ల గల్ఫ్ రాజ్యాలు చాలా ఆందోళన చెందుతున్నాయి. ఇక్కడి గల్ఫ్ రాజ్యాల కార్మిక, పారిశ్రామిక వ్యవహారాల మంత్రుల సమావేశం ఈ వివరాలు పరిశీలించాలని నిశ్చయించింది. అరబ్ గల్ఫ్ ప్రాంతాలలో ఈ పద్ధతి బాగా న్యాపించిందని, తీవ్ర మయిన సామాజిక పరిణామాలు పిత్ర పిస్తున్నాయని సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఎక్కువగా భారత ఉపఖండం నుంచి తీసుకు రాబడుతున్న ఈ "ఆయా"లు అరబ్ పిల్లలకి తప్పులు భాషలు కూడా నేర్పుతున్నారని గల్ఫ్ పత్రికలు వ్రాశాయి.

పాడ్యం శాసన సభ్యుడు శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ప్రోత్సాహముతో పాడ్యం సిమెంట్స్ యాజమాన్యం, సిబ్బంది వరదబాధితుల సహాయార్థం ఒకటిన్నర లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ యన్ టి రామారావుకు అందజేసినప్పటి చిత్రం. ఇందులో శాసన సభ్యుడు శ్రీ రెడ్డి, పాడ్యం సిమెంట్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మా చా ని సో మ న్న వు న్నా రు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

యుద్ధం - సుదర్శన్-70, శ్రీదేవి, శ్యామ్, ప్రభాత్, జీవన్, సత్యం, రాధిక, నిత్యశ్రీ, సప్రింగ్, వెంకటరమణ, మేనక, శ్రీరమణ, రాజ్యలక్ష్మి, పాంథైత్, భరమల, ప్రభాత్
ఇద్దరు దొంగలు -దేవి, రాడా డీలక్స్, మీరా, గోకుల్, శోభన, రామ్, కృష్ణచిత్ర సుందర్, జనంత్, కోనార్క్, అరుణ, అప్సర, కమల్, అశోక్, స్కైలైన్, చిత్రాంజలి, అనంత
మనకు పుడిక - బాలాజీ
పాగారి సంగమం - లక్ష్మీటాకీస్
పట్టాల - సుందరిగుడి 35, రీగల్, అలంకార్
శ్రీరంగనీతులు - సత్య
కోటీశ్వరుడు - సంధ్య-35, రాజేశ్వర్
కరుకటాల దుర్దయ్య, - దీపక్, నేటి భారతం - వెంకటేశ
సంఘర్షణ - సంధ్య 70, అంజలి.
మంత్రిగారి పియ్యకుడు - మల్లిక్
ఖయిది - శాంతి
సర్కస్ రాముడు - సంగం
పోరాటం - కేష్‌మహల్
అడవాళ్ళే అలిగితే - సుధ

హిందీ:

జస్టిస్ చౌదరి గంగాబహాతి హై- సరదాత్
యారానా - రాడారీడ్స్
ధరంవీర్ - జీయా
అంధాకానూన్- ప్రకాష్
బికరార్ - శాంతకరామ
ఖుదా కసమ్ - రామకృష్ణ 35
నౌకర్ బీవీకా - సంతోష
హీరో - సప్న
కాలీ - పరమేశ్వరి 35
లంబా 70,
మా బేటీ - చిత్రాంతి,
అగర్ తుమ్ నహోతే - రాయల్
ముఝే ఇన్‌సాఫ్ చాహియే - దిల్‌షాద్,
బేతాబ్ - మహేశ్వరి
మేరీ అదాలత్ - రామకృష్ణ 70,
ఆనంద్, మీరా డీలక్స్, అల్కా, ఇమ్రా, మిలన్,
కసీసే నాకహో - పరీహీస్, మంజూ సుదర్శన్
చీర్ మాదాయే షోర్- - జహ్నుద్,
దర్ద్-ఎ-దిల్ - సూరజ్
మొగల్-ఎ-అజాం - ప్రభాత్-35
రామ్ అవుర్ శ్యామ్ - ప్లాజా
షాగిర్ - లత
సనం తేరీ కసం - అమర్
క్రాంతి - కల్పన
అబిలాష్ - యశోధర

ఇంగ్లీషు:

గోయింగ్ స్టేడీ - శ్రీనివాస
ది డర్టీ డజన్ - లిబర్టీ
అతూర్ - టివోలి
ది లాస్ట్ స్టాట్యూ - లైట్‌హౌస్
హీట్ అండ్ డస్ట్ - సంగీత్
హూవుసీ అప్ బాక్స్ - అమరావతి
అక్టోపుస్సీ - ప్రభాత్ 70
రవ్‌కట్ - పద్మావతి
డామిన్ వోమన్ 2 - షాహిన్
ది బాల్ టిమోర్ జులట్ - స్టెర్లింగ్
పోర్స్ ఆఫ్ విన్ డన్స్ - రీజోర్
కాన్సల్ అండ్ విడి. - డ్రీంలాండ్
హీరో - సరదాత్
దోస్త్ - ప్రభాత్-35
అచ్చాబురా - ఇమ్యుద్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
బేతాబ్ - లంబా
అర్థ సత్య - మహేశ్వరి
దర్దు-ఎ-దిల్ - దిల్‌షాద్, సంగీత్

ఇంగ్లీషు:

ది పరాపిక్ టైట్స్ అఫ్ డ్రాకులా - సంగీత్ (1-45)
"10" - ప్రభాత్ 70 (1-45)

అనంతపురంలో టీచర్ల ప్రదర్శన

అనంతపురం జనవరి 17:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ యిచ్చిన పిలుపు మేరకు ఇటీవల అనంతపురం మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ప్రదర్శన జరిగినది. జిల్లాలోని వివిధ శాఖల శాఖలనుండి కార్యకర్తలు వచ్చినారు. పదవీ విరమణ వయసు 58 ఏళ్లకు పెంచాలని, ఎఫ్.ఆర్. 2 ప్రాయిజను పునరుద్ధరించాలని సెలక్షన్ గ్రేడు, ప్రమోషన్ గ్రేడ్ స్కేల్సు వెంటనే ప్రకటించాలని, ప్రభుత్వ బడ్జెట్టులో విద్యారంగానికి కేటాయింపు పెంచాలని, జాతీయ విద్యా విధానం రూపొందించి, విద్యా సంస్థలను ప్రజాతంత్ర విద్యాబోర్డుల ద్వారా నిర్వహించాలని, ఉపాధిరక్షణ, లేక నిరుద్యోగ భృతి యివ్వాలని, అదికదరలను అరికట్టాలని, ప్రజాస్వామ్యాంతి వర్ధిల్లాలి అని ప్రదర్శకులు నినాదాలిచ్చినారు.

రాష్ట్ర యస్ టి. ఎస్. కార్యదర్శి శ్రీ జటిల్ శివ రామకృష్ణ ప్రారంభించినారు. అధ్యక్షులు పి.నర్సప్ప, వరసింహారావు వై. శేషారెడ్డి, కె. పి. సుబ్బారాయుడు, పి. హనుమప్ప, సి. అబుల్ రసూల్, పి.యం. గౌస్. వై.వెంకటయ్య, జయ.ఎలారెడ్డి ప్రసంగించారు, శివిధాన్ మునిసిపల్ టైచ్చర్స్ కౌన్సిలర్లు సందర్శించి, ఉపాధ్యాయుల సమస్యలను గురించి తెలుసుకొన్నారు. శ్రీ పి ఉస్తగిరి వందన సమర్పణ చేశారు.

ఉదయం సినిమాలు

తెలుగు:

కొంటె కోడళ్ళు - శాంతి
అడుగుజాడలు - చెంగల్‌రావు
అమరశిల్పి జక్కన్న - సత్యం
మాస్టర్ కిలాడి - నవరంగ్
వెడగుసినిదలు - శ్రీదేవి
జాలిగాడు - అంజలి
బంధి - పారదైజ్
మెహర్ శంకర్ - శ్రీరమణ
అరిదాబా 40 దొంగలు - బాలాజీ
మేనకోడలు - వెంకటేశ
యుద్ధం - లత
ఆశిబొట్టు - సంగం
మనిషిలో నరక్రి - సద్భావతి
చంద - చాదుండి - లక్ష్మీ టాకీస్
నేరము - శిక్ష - సంధ్య
ఆరాధన - దీపక్
పిముక్తి కోసం - సుదర్శన 35
సర్కారీ - విక్రాంతి
భక్తప్రహ్లాద-మార్కండేయ - సంధ్య 70 రాజేశ్వర్
నేటి భారతం - అమరావతి
దీనికి మొనగాడు - సంధ్య 35
గూడుపుఠాణి - శ్రీనివాస
సర్కస్ రాముడు - సుధ 35
బంగారు తిమ్మరాజు - కల్పన

హిందీ:

ఇద్దరు కామ్రా - మంజు
హమ్రాహ్ - సంతోష్, ఆనంద్
వారిస్ - ప్రభాత్-70
లిత్తి మంటల్ - కోకిల్
బెనిగో తెనా - అశోక్
తి దా దిల్ - మీరా డీలక్స్
దిల్ కా రిస్తా - సప్న
దాదా - ప్రభాత్
జీత్ అమూలి - సప్న

ఒరిస్సాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

భువనేశ్వర్, జనవరి 17:

ఒరిస్సాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. పోలింగు నేడు ప్రారంభమైంది పోలింగు మొత్తం 9 రోజులు జరుగుతుంది. 1975 తర్వాత ఈ ఎన్నికలు మళ్ళీ ఇప్పుడే జరుగుతున్నాయి.

రాళి సిమెంట్ సిబ్బంది విరాళం

హైదరాబాద్ జనవరి 17:

వరద బాధితుల సహాయార్థం రాళి సిమెంట్ కంపెనీ ఉద్యోగులు రూ. 6500 లకు డి. డి.ని ముఖ్యమంత్రి సహాయనిధికి గాను కార్మికశాఖ మంత్రి శ్రీ రామచంద్రారావుకు అందజేశారు.

లోకల్ రైళ్ల వేళలు మార్పు

సికింద్రాబాద్, జనవరి 17:

బొలారంనుంచి ఇక్కడికు సాయంత్రం 6గంటలకు వచ్చే లోకల్ రైలుకు కనెక్షన్ ఇవ్వడానికిగాను ఉందానగర్ రైలు 6-05ని లకు సికింద్రాబాదునుంచి బయలు దేరే ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు ఈ రైలు 5-55ని.లకు బయలు దేరుతున్నది. ఈ మార్పు 10వతేదీన అమలులోకి వస్తుంది. ఉందానగరం నుంచి సాయంత్రం 7-30ని లకు బయలుదేరే రైలు సికింద్రాబాదుకు 8-40ని.లకు చేరుతుంది.

అనంతపురంలో గుండెకాయ మార్పిడి

అనంతపురం, జనవరి 17:

అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం ఒక గుండెకాయ మార్పిడి జరిగింది. ఇక్కడి ఆసుపత్రిలో ఒక వ్యక్తికి గుండెకాయ మార్పిడి చేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఇక్కడి ఆసుపత్రిలో ఇటీవల ఒక వ్యక్తికి గుండెకాయ మార్పిడి చేసినట్లు తెలిపారు. ఇక్కడి ఆసుపత్రిలో ఇటీవల ఒక వ్యక్తికి గుండెకాయ మార్పిడి చేసినట్లు తెలిపారు. ఇక్కడి ఆసుపత్రిలో ఇటీవల ఒక వ్యక్తికి గుండెకాయ మార్పిడి చేసినట్లు తెలిపారు.

మండలాల ఏర్పాటు: గుడివాడ సదస్సు నిరసన

గుడివాడ, జనవరి 17: తెలుగుదేశ్యరుస్సంకల్పంలో ప్రభుత్వం చేరు తల పెట్టిన మండలాల ఏర్పాటును ఇక్కడ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్య సదస్సులో పలువురు కాంగ్రెసు (ఇ) నాయకులు నిరసించారు. తన పార్టీవారికి ఛాన్సు ఇవ్వకుండా పదవులు కట్టబెట్టాలనే అధ్యక్షులు ఈ సదస్సులోపాల్గొని మండలాల ఏర్పాటు పట్ల తమ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేశారు. డిసెంబరు 22వ గుడివాడ పట్టణంలో పెద్దఎత్తున జరిగే జిల్లా పంచాయితీ రాజ్య సదస్సును జయప్రదం చేయడానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పట్టణ కాంగ్రెసు (ఐ) కమిటీ కన్వీనర్ శ్రీ కె. పి. రంగనాయకులు వందన సమర్పణ చేశారు.

భారజలం సమస్య ఉండదు: రామన్న

న్యూఢిల్లీ, జనవరి 17:

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రానికి విడిభాగాల సప్లయ్ విషయంలో కొద్ది పాటి సమస్యలున్నాయని అణుశక్తి సంఘం చైర్మన్ శ్రీ రాజారామన్న చెప్పారు. ఒప్పందం ప్రకారం అమెరికా పైగల బాధ్యతలు గురించి భారత్ పట్టుపట్ల మాపులోందని పత్రికలలో వెలువడిన వార్తలు ప్రస్తావిస్తూ శ్రీ రామన్న ఆ విధంగా వ్యాఖ్యానించారు.

ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్ ఏర్పాటు సేసిన గోష్ఠిలో అణుశక్తి నుంచి ఇంధనంపై ఉపన్యసిస్తూ, ఇక త్వరలో మనకు భారజలం సమస్య అంటూ వుండదని చెప్పారు. దేశంలోనే దీనిని ఎక్కువగా ఉత్పత్తి చేస్తామని-కాగా దానికి ప్రత్యామ్నాయం కూడా ఉపయోగిస్తామని వివరించారు.

మన అణువిద్యుత్ కేంద్రాలు బాగానే పనిచేస్తున్నాయని, ఒకవేళ ఏవయినా సమస్యలు వుంటే అవి సాంకేతిక పరమయిన వేగాని రియాక్టర్ల ప్లానింగ్‌లో లోపాలు మాత్రం కావని స్పష్టం చేశారు తమ శాఖకి బాలినంత సంఖ్యలో ప్రవీణులు కలరని, సమూనా తయారు, నిర్మాణం, నిర్వహణ అంతా వారికి బాగా తెలుసునని వివరించారు.

గ్రామాభివృద్ధి అధికారుల సంఘం

పిఠాళ్ళపాడు, జనవరి 17:

యం. వి. నగర్ పంచాయతీ సమితి యందలి గ్రామాభివృద్ధి అధికారులు శ్రీ ఆ ఫీజ్ అధ్యక్షతన సమావేశమై నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపుకొన్నారు. అధ్యక్షులు శ్రీ జె. తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీమతి జయమణి, కార్యదర్శి శ్రీ యం రామకృష్ణరావు, కోశాధికారి శ్రీ జి. ఫకీరుద్దీన్. మరో ఇద్దరు సభ్యులు. (కం)

లార్సన్ అండ్ టూబ్రో సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. దేశాయ్ భారత్ — జర్మన్ వాణిజ్యసంఘం అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

అనకాపల్లిలో 29 న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, జనవరి 17:

అనకాపల్లిలో ఈనెల 29 వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర జనతా పార్టీ కార్యవర్గం సమావేశమవుతుందని ప్రెసిడెంట్ పి. దాశరథి రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్రంలోనే కాకుండా దేశ రాజకీయ పరిస్థితులపై చర్చలతో పాటు రాబోయే పార మెంటరీ ఎన్నికల వస్తువలసిన వ్యూహాన్ని ప్రతి పక్షాల బలహీనతను దృష్టి స్తారు.

రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలు

హైదరాబాదు, జనవరి 17:

ఈ నెల 26 న రిపబ్లిక్ దే ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర గవర్నరు సికిందరాబాదు పరేడ్ గ్రౌండ్‌లో జరుగు ప్రదర్శనలో వందనం స్వీకరిస్తారు. సైనిక పదాతిదళం, సైమాసికి దళం, రాష్ట్ర పోలీసు, హోమ్ గార్డులు, ఎన్.సి.సి. గిరిజన స్కౌట్లు, కేంద్రీయ పాఠశాల బాలలు, అగ్నిమాపక దళం తదితరులు పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు పెరేడ్ ప్రారంభమౌతుంది. ఈ సందర్భంగా గవర్నరు ప్రసంగిస్తారు.

ఉదయం 9 గంటలకు కలెక్టర్లు, జిల్లా మెజిస్ట్రేట్లు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారు పోలీసు కవాతు ప్రదర్శనలో హోమ్‌గార్డులు, ఎన్.సి.సి. అభ్యర్థులు పాల్గొంటారు. అ పాయంత్రం జాతీయ సమైక్యత తదితర అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. పాఠశాలలు, కళాశాలలు, తదితర విద్యా సంస్థలు రిపబ్లిక్ సందర్భంగా ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తాయి.

వారశాల దారిపొడవునా ఉదయాన్నే వీధులలో జాతీయ గీతాలు ఆలపిస్తూ జరిగింపుగా వెళ్లి తమ పాఠశాలవద్ద సమావేశ మవుతారు. పంచాయతీ కార్యాలయాలు తదితర ముఖ్య కేంద్రాలలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించి ఉద్యోగులు చెప్తారు. జాతీయగీతం, పాటలు పాఠశాలలు, బాలబాలికలకు మిఠాయిలు పంచి పెడతారు.

రిపబ్లిక్ దే సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ జరుగుతుంది. ఏ విధమైన అపాయం ఉండదు. అన్నిప్రభుత్వ భవనాల మీద జాతీయ పతాకం ఎగురవేస్తారు.

తైమిర్ ద్వీపకల్పంలో అపూర్వ ప్రయోగం

తైమిర్ ఆర్కిటిక్ ద్వీపకల్పంలో కస్తూరి మృగాలు గత సంవత్సరం మంతరుతువులో క్రితం ఐదు సంవత్సరాల మొత్తం కాలంలో ఈ జీవన్నదూడలను శరణాయి.కస్తూరి మృగాలు ఈనిన 17 దూడలు బ్రతికాయి. బికదా నదీ లోయలోర్ధవపు రాత్రి ప్రారంభం కావడంతో తమ జీవశాస్త్ర ప్రయోగాలను ముగించుకొని వచ్చిన శాస్త్రవేత్తల బృందం ఈ విషయాన్ని తెలిపింది. పది సంవత్సరాల క్రితం అనేక కస్తూరి మృగాలను తెచ్చి ఈ ద్వీపకల్పంలో పెంచుతున్నారు.

కస్తూరి మృగాలు కొన్ని కోట్ల సంవత్సరాలకు పూర్వం మహోన్నతం దిబ్బల యుగంలో ఉత్తరార్ధగోళంలో జీవిస్తూ వుండేవి. నేడు గ్రీన్‌లాండ్‌లోనూ, కొన్నిధ్రువపు దీవులలోనూ ఈ మృగాలు కేవలం 25,000 మాత్రమే వున్నాయి.

ఈ మేరిలో సోవియట్ జీవశాస్త్రవేత్తలు తైమిర్ ద్వీపకల్పంలో 80 కస్తూరి మృగాలు పున్నట్లు లెక్కించారు. 1980 నుండి ఇక్కడ కస్తూరి మృగాల సంఖ్య రెట్టింపు పెరిగింది. ఈ మృగాలు మందలు మందలుగా జీవిస్తూ వుంటాయి.

తైమిర్ ద్వీపకల్పంలోని వాతావరణం ఈ కస్తూరి మృగాలకు బాగా సరిపడిందని జీవశాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ మృగాలు ఈ దీవిలో అనేక సంవత్సరాలుగా అలవాటు పడిన పిమ్మట అడ కస్తూరి మృగాలు మామూలుగా తనే కాలానికి ఒక సంవత్సరం ముందుగానే, అంటే మూడవ ఏటనే తనవారంభించాయి. మామూలుగా కస్తూరి మృగాలు నాలుగు సంవత్సరాలకు గానీ కట్టవు. ఈ ద్వీపకల్పంలో కస్తూరి మృగాల అభివృద్ధికి గొప్ప అవకాశాలు వున్నాయని శాస్త్రవేత్తలు భావిస్తూ వున్నారు. ఈ మృగాలకు తోడేళ్లు మాత్రమే ఏకైక శత్రువులు. అయితే కస్తూరి మృగాలు పెద్ద మందలుగా ఉన్నప్పుడు తోడేళ్లు వాటిని ఏమీ చేయజాలవు.

బికదా నదీ ప్రాంతంలో కస్తూరి మృగాలకోసం ప్రభుత్వం అభయారణ్యాన్ని నెలకొల్పుతూ వుంది. తోడేళ్ల సంతతిని నైతం క్రమబద్ధం చేసే పేటగ్గా సర్వేసుగూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగింది.

వడగండ్ల వర్షం నిరోధక చర్యలు

సోవియట్ మధ్యాసియా రిపబ్లిక్ ఉజ్బెకిస్తాన్, దేశంలో వడగండ్ల వర్షం విపరీతంగా పడే ప్రాంతం. ఈ రిపబ్లిక్‌లోని అనేక ప్రాంతాలలో సంవత్సరానికి 20 సార్లదాకా వడగండ్ల వర్షం కురిసి, కొన్ని సందర్భాలలో ద్రాక్ష, ప్రత్తి పంటలను నాశనం చేస్తూ వుంటుందని 'మాస్కో న్యూస్ ఇన్ఫర్మేషన్ పత్రిక రాసింది. ఈ ప్రకృతి వైపరీత్యాన్ని అరికట్టడానికి ప్రత్యేకమైన వడగండ్ల నిరోధక సర్వీసును ఏర్పాటు చేయడం జరిగింది.

7 లక్షల హెక్టార్ల సువిశాల ప్రాంతంలో వడగండ్లు కురవకుండా నిరోధించే ఈ సర్వీసు కోసం ఈ రిపబ్లిక్ సాలినా 3,000,000 రూబుల్లు వ్యయం చేస్తూ వుంది. ఈ రిపబ్లిక్‌లోని ఆరు ప్రాంతాలలోవడగండ్ల నిరోధకదళాలు వున్నాయి.భవి15,000000 నుండి 20,000,000 మిలియన్ రూబుల్లు ఖరీదు గల పంటను రక్షించాయి. అంటే వడగండ్ల నిరోధం కోసం ఈ సర్వీసుకు వ్యయం చేసే ప్రతి ఒక్క రూబులూ ఐదారు రూబుల్లు లాభం సంపాదించి పెడుతున్నదని స్పష్టమవుతూ వుంది.

రంగరాయ వైద్యకళాశాల పూర్వ విద్యార్థి సంఘం,
కాకినాడ.
1984మార్చి11వతేదీన కాలేజి సిల్వర్ జూబిలీకు దర్పంగా
పూర్వ విద్యార్థుల సమావేశం జరుగుతుంది. పూర్వ విద్యార్థులందరూ తమ చిరునామాలు పంపి, పూర్వ విద్యార్థిసంఘములో సభ్యత్వం పొందగోరుచున్నాము.
డా॥ యం. చంద్రమౌళీశ్వరరెడ్డి,
ప్రెసిడెంటు— పూర్వ విద్యార్థి సంఘం,
Dept. of S. T. D. General Hospital,
Kakinada-8.

అత్యంత అధిక మన్నికకు గ్యారంటీ గల ఎలక్ట్రిక్ బల్బు
CEMA
ముద్ర కలో
సీమా®
బల్బులను మరియు ట్యూబులను
ఎక్కువకాలం మన్నిక. మరింత వెలుగుకు తయారుచేయబడినవి.®
madison APL 3067-Tel.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
విశాఖపట్టణం - 530015.
N. I. T. No. REFT/247 [50]/VZS/83-84 Dt. 9.1.1984
టెండరు నోటీసు

ఈ దిగువ తెలియ పర్చిన పనికి, క్లెయిమ్స్ రిప్రాక్టరీ లైనింగ్ పనులలో అనుభవంగలిగి మరియు పబ్లిక్ రంగములకు చెందిన సంస్థలలో తగిన తరగతులలో రిజిష్టరైయున్న ప్రసిద్ధ కాంట్రాక్టర్లనుంచి సీల్డు బిడ్డు రేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావతు సొమ్ము	టెండరు నెం	పని పూర్తి చేయవలసిన కాలం	టెండర్లు అందే తేదీ
	Refractory relining for the waelz kiln in Zinc Oxide Plant.	రూ 1,00,000	రూ 2,000	టి 15	20 రోజుల (ఒక పిడత)	4—2—84

టెండరు షెడ్యూళ్ళను తేది: 21—1—1984 నుండి 3—2—1984 వరకు విక్రయించెదరు. టెండర్లను 4—2—1984 సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా 3—30 గంటలకు తెరువబడును.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ వద్ద రిజిష్టరు చేసుకొనని కాంట్రాక్టర్లు వారు రిజిష్టరైయున్న ప్రభుత్వ ఏజెన్సీలు/పబ్లిక్‌రంగ సంస్థలనుంచి ఎన్‌లిస్ట్‌మెంట్ సర్టిఫికేట్‌ను దాఖలు చేసుకొనవలెను. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను, గడచిన రెండు యేండ్లలో వారు నిర్వహించిన పనుల వివరములు, ఆయా ఆఫీసు ఇన్‌చార్జి ఆఫీసర్ల అడ్రసులు కూడా జతపర్చవలెను.

ధరావత్తు సొమ్మును సీనియర్ మేనేజర్, (అకౌంట్స్) హిందుస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం వారిపేర్న డ్రా చేయబడిన డిమాండు డ్రాప్టును నిర్ణీత టెండరు డాకుమెంటుకు జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ళను పగడుగా చెల్లించి, స్వయంగా గాని, పే ఆర్డరు రూపంలో చెల్లించి పోస్టు మూలముగానూ, అకౌంట్స్ డిపార్టుమెంట్, హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం వారి నుంచి కొనుగోలు చేయవచ్చును. టెండరు షెడ్యూళ్ళను అన్ని పనిదినములలోనూ ఉదయం 10—00 గంటల నుండి మధ్యాహ్నము 12—00 గంటల వరకు మరియు మధ్యాహ్నము 1—00 గంట నుండి సా. 3—00 గంటల వరకు కొనుగోలు చేయవచ్చును.

(BADIUZZAMA)
సీనియర్ రిప్రాక్టరీ ఇంజనీర్.

నిర్యాణము

పూజ్యనీయులు మా తల్లి
చిట్టూరి రత్నమ్మ గారు

ది. 8-1-1984 ఆదివారం స్వర్గస్థులైనారు. ది. 22-1-1984 ఆదివారం తణుకులో మా స్వగృహమందు పెద్దకర్మ జరుపబడును. గాన తెలియజేయడమైనది. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు,
కుమార్తె: చిట్టూరి సుబ్బారావు చౌదరి,
పార్లమెంటు సభ్యులు.
కోడలు: „ సుబ్బాయమ్మ

మనుమలు: కోడూరి శివరామకృష్ణప్రసాద్ M. A., M. L. C.,
„ యూదుగంటి సుబ్బారావు M. E.,
మేనేజింగ్ డైరెక్టరు, సుగాంటి ఎల్లాంబన్ లిమిటెడ్.
„ నందిగం సురేంద్ర మోహన్‌ప్రసాద్
„ వడ్లపట్ల రాజభూషణప్రసాద్ M. Tech.,

మనుమరాలు: కోడూరి పార్వతి కుమారి, B. A.,
„ యూదుగంటి ఇందిరాజానకి M. A.,
„ నందిగం మనుంధర దేవి.
„ వడ్లపట్ల సువర్ణప్రభాదేవి M. A.,
మరియు కుటుంబ సభ్యులు.

తణుకు, 10—1—1984.

పార్టీబాద్ టీపొడి
LASA LAMSA
GOLDEN JUBILEE 50 YEARS
Special Tea
NILGIRI TEA EMPORIUM
Moazamjahi Market, Hyderabad.
Estd. 1933
Chocolate Tea

లంచాల వలలో పడ్డ అధికార్లు

హైదరాబాద్ జనవరి 17: వ్యవసాయపు బావికి కరెంటు ఇవ్వడానికి మువిసరిలోని ఎలక్ట్రికల్ అసిస్టెంటు ఇంజనీరు రు. 800 లంచం అడిగి పుచ్చుకొన్నందుకు అవినీతి శాఖ వారు పట్టివేశారు.

ఇదే విధంగా ఏబీరు సబ్ రిజిస్ట్రారీ అధికారి షేక్ మీరా మొహిద్దీన్, ఎల్.డి. ఎ. కె. సత్యనారాయణ, మరొకరు అబ్దుల్ వహీద్, జి. నాగేశ్వరరావు అందరూ కలిసి ఒక మివిజరీ పింఛన్ దారుని గ్రాట్యూటీ, పింఛను విడుదలించడానికి సబ్ రిజిస్ట్రారీ అధికారు, ఎల్. డి. ఎ. చెరో వంద రూపాయల చొప్పున, ఇద్దరు మరో రెండు చెరో రు. 15 చొప్పున లంచాలు అడిగి పుచ్చుకొన్నందున ఆ మూడా మూరాను అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసి, బెయిల్‌మీద విడుదల చేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం!

రేపటి నుండి 22 వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

దీపక్ చిత్రాణి మీరా డీలక్స్ రాధిక
ఎ/సి-హైదరాబాద్ నికింపరాబాద్ ఎ/సి-కైరతాబాద్ కాప్రా
11-00 2-00 6-00 8-45

సత్యం 70ఎంఎం శ్రీదేవి కోఠార్క్ 70ఎంఎం రాజ్యలక్ష్మి
అమీర్‌పేట ఎ/సి-చిలకలగూడ ఎ/సి-దిల్‌సుక్‌నగర్ ఎ/సి-ఉప్పల్
11-45 2-45 6-45 9-30

కాకతీయ పిక్చర్ ప్యాలెస్ అశోక్
ఎ/సి- వరంగల్ ఎ/సి- హనుమకొండ

వినోద్ (ఖమ్మం) వెంకటేశ్వర (కరీంనగర్)

అడ్వాన్స్ బుకింగ్:- ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

కాశ్మీర్ ప్రభుత్వం బర్తరఫ్‌కు ఐ. కాం. నాయకుల డిమాండ్

శ్రీనగర్, జనవరి 17

జమ్ము-కాశ్మీర్ ప్రజల సమస్యలను తీర్చడంలో జాతీయ సమావేశం ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దానికి పరిపక్షంగా కాంగ్రెసు (ఐ) కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరపగా రెచ్చిపోయిన గుంపులపై పోలీసులు లాఠీ చార్జీ చేశారు. భాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో 9 మంది మరణించినట్లు పి.సి.సి (ఐ) కార్యాలయానికి చేరిన వార్తలు తెలిసింది. 14,15 తేదీల్లో అల్లర్లు జరుగుతున్నాయి. పోలీసుల లాఠీచార్జీవల్ 7 గురికి గాయాలు తగిలాయి. ఇవి ఇలా ఉండగా లోయలో పరిస్థితి ప్రశాంతంగా ఉందని అధికారులు ప్రకటించారు.

కాశ్మీర్ లోయలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరుపాలని, కేంద్రం జోక్యం చేసుకొని జమ్ముకాశ్మీర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కాశ్మీర్ పి.సి.సి. (ఐ) నాయకులు విజ్ఞప్తి చేశారు. లిక్కి నాయకులు కూడా కాశ్మీర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చెయ్యాలని కోరారు.

కాశ్మీర్ లోయని పోలీసులు వశపరచుకొని డిక్టేటర్ రాజ్యంగా మార్చి వేశారని పి.సి.సి. (ఐ) విడుదల చేసిన ప్రకటనలో ఉంది

డాక్టరు ఫరూక్ అబ్దుల్లా ప్రజల మధ్య మాన్ని అణచి వేయడానికి ఎట్టిదశ పైనా తీసుకుంటారని కన్వీనర్ జుట్షి హెచ్చరించారు.

కాని కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు విధ్వంస కాండకు పూనుకోలేదని వారు శాంతియుతంగా ఆందోళన జరిపారని న్యూఢిల్లీ జిలా పోలీసు డిప్యూటీ కమిషనర్ తెలియజేసారు.

ఎదిపైనా కాల్పులపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని ఎ.పి.సి.సి. (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కె. మూపనారి కోరారు. పార్టీ పైనారిటీ విభాగం కన్వీనర్ శ్రీ మహ్మద్ షాదే కురేషీ క్వార్టర్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని అన్నారు.

కాశ్మీర్ పరిస్థితులపై ఇది వరకే ప్రధానితోను రాష్ట్రపతితోను, హోంశాఖ మంత్రితోను చర్చలు జరిగినట్లు, ఈ నెల 21న న్యూఢిల్లీలో జరిగే జాతీయ పరిస్థితి సమావేశం సందర్భంగా తాము ఢిల్లీ వస్తున్నట్లు అప్పుడు తిరిగి వారిని కలుసుకొనున్నట్లు ముఖ్యమంత్రి డా. ఫరూక్ అబ్దుల్లా చెప్పారు.

ఉగ్రనరసింహప్ప ఇం. కాం.లో చేరిక

బెంగుళూరు డిశంబర్ 17:

పావగడ శాసనసభ స్థానంనుంచి కర్ణాటక శాసన సభకు ఎన్నికైన జనతా సభ్యుడు శ్రీ ఉగ్రనరసింహప్ప కాంగ్రెస్ (ఐ)లో చేరారు. అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎ. బి. తంగ్రేగౌడ్ అసెంబ్లీలో సోమవారంనాడు ఈ విషయం ప్రకటించారు. (శ్రీ ఉగ్రనరసింహప్పను కాంగ్రెస్ (ఐ) బలవంతంగా ఎత్తుకుపోయారని జనతా నాయకులు ఆరోపించారు.)

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ హనుమంతైగౌడ్ కాంగ్రెసు (ఐ)లో చేరినట్లు కూడా స్పీకర్ ప్రకటించారు.

కన్నడ చలనచిత్ర నాయకుడు శ్రీ జి. నారాయణకుమార్ జనతా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు అసెంబ్లీలో ఇండిపెండెంటుగా వుంటామని ప్రకటించారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై చెయ్యి చేసుకున్న ఐదుగురి అరెస్ట్

హైదరాబాదు, జనవరి 17:

ఆర్.టి.సి బస్ డ్రైయివర్‌పై చెయ్యి చేసుకున్న ఐదుగురిని అరెస్టు చేశారు

సిద్దిపేట డిపో బస్సు మెదక్ వైపు వెడుతూ వుండగా కొత్తగూర్ ఘనాపూర్ వద్ద 11 మంది ఆ బస్సును ఆపి, డ్రైయివర్‌ను బయటికి లాగి ఒక చెట్టుకు కట్టేసి కొట్టారు. ఈ సంఘటన 14వ తేదీ జరిగింది. అంతకు ముందు రోజు ఇదే డ్రైయివరు ఒకే రైట్ వేసుకొని వస్తున్న ఒక ట్రాక్టరు డ్రైయివర్‌పై చెయ్యి చేసుకున్నాడని ఆ సంఘటన మధ్యవర్తిత్వంగానే గ్రామస్తులు ఆర్టీసీ డ్రైయివర్‌ను కొట్టారని పోలీసులాలు పత్రికా ప్రకటన తెలిపింది. ఆ వెంటనే మెదక్ డిపో ఆర్. టి. సి. సిబ్బంది బస్సులను ఆపివేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ముందాయిలలో ఐదుగురిని అరెస్టు చేసి, సిబ్బందితో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. మిగిలిన నిందితులను కూడా పట్టుకోడానికి ప్రయత్నం జరుగుతోంది.

సినీమా కబుర్లు

సంస్కృతంలో నిర్మింపబడిన తొలి భారతీయ చిత్రం "ఆది శంకరాచార్య" లో సర్వదమన్ బెనర్జీ.

'ఫిల్మోత్సవ్-84'లో తొలి సంస్కృత చిత్రం ఆది శంకరాచార్య

భారతీయ చలనచిత్ర నిర్మాణ చరిత్రలో ప్రప్రథమంగా నిర్మింపబడిన సంస్కృత చిత్రం "ఆది శంకరాచార్య" బొంబాయిలో నిర్వహింపబడుతున్న "ఫిల్మోత్సవ్-84 లో చూపబడింది. గతంలో "హంసగీతె" అనే కన్నడ చిత్రాన్ని సంగీత ప్రధానంగా రూపొందించి ప్రశంసలందుకున్న కన్నడ దర్శకులు శ్రీ జి. వి. అయ్యర్ దర్శకత్వంలో "ఆది శంకరాచార్య" నిర్మింపబడింది. ఈ చిత్రంలో ప్రధానపాత్ర "ఆది శంకరాచార్య"గా సర్వదమన్ బెనర్జీ అనే నూతన నటుడు చలనచిత్రసీమకు ఎరిచయం చేయబడ్డాడు. ఈ చిత్రాన్ని సంస్కృతంలో ఎందుకు నిర్మించారని అడిగిన ప్రశ్నకు జవాబుగా నిసలైన భారతీయ భాషగా ఒకప్పుడు అంటే క్రీ॥ శే॥ 8 వ శతాబ్దంలో వాడుక తెలియజేశారు.

భాషగాకూడా ప్రసిద్ధికెక్కిన భాష కనుక శ్రీ ఆది శంకరాచార్యులవారి జీవితచరిత్ర వంటి ఇతివృత్తానికి సంస్కృతంలో పైలేసే తగినన్యాయ లభిస్తుందని తీసానని శ్రీ జి. వి. అయ్యర్ అన్నారు. అసలీ ఇతివృత్తాన్ని ఎందుకు ఎన్నుకున్నారని ప్రశ్న వేసినప్పుడు శంకరాచార్యులవారు కవ్యతుమారినుంచి హిమాలయాల దాకా ప్రయాణించారు గదా వారి జీవితచరిత్ర ద్వారా చరిత్రకాలంనాటి ప్రాచీన భారతీయ సంస్కృతిని చక్కగా చూపే అవకాశం లభించడంతో దాటు హిందువులు అత్యుత్సవంగా గౌరవించే ఆరాధించే వ్యక్తి జీవితచరిత్ర తెరకెక్కించడంలో నా కెంతో తృప్తి ఆనందం వున్నాయన్నారు ఈ చిత్ర నిర్మాణానికి వెనక బడేశ్వరకృషి ప్రధానత్వం వున్నాయని శ్రీ అయ్యర్ తెలియజేశారు.

హోమేజ టు ఇండియన్ మాస్టర్స్ విభాగంలో ప్రదర్శి పబడిన మాస్టర్ వినాయకి చిత్రం "సర్కారి పాహునా" లో ఒక దృశ్యం.

నెహ్రూ జీవిత విశేషాలతో మూడు దేశాలు తీసిన చిత్రం

జవహర్‌లాల్ నెహ్రూ జీవిత విశేషాలు ఆధారంగా తీసిన "ది బిటర్ అండ్ ది సెంట్ అఫ్ మ్యాంగో" అనే చలనచిత్రం ప్రాగ్‌లో ఈ నెల 19న ప్రత్యేక ప్రదర్శన ఇవ్వబడుతుంది. భారత్ జోస్ట్ వేకియా, స్విట్జర్లాండ్‌లు సమిష్టిగా ఈ చిత్రం నిర్మించాయి. ప్రాగ్‌లోని జరాండోవ్ ఫిలిం స్టుడియోస్. దూరదర్శన్ సహకారంతో నెహ్రూ జీవితంలోని ఎన్నో కీలక విశేషాలు, సంఘటనలు ఇందులో చూపబడతాయి. స్విస్ కంపెని "ప్రోడిగి ఫిల్మ్" లోడ్యాలు కూడా పాల్గొని ఇక్కడ ఫిలిం పరిశ్రమల మధ్య మంచి కాలంగా సాగుతూ వచ్చిన సహకారం ఫలించి ఈ చిత్రం యాభై శాతం పెట్టుబడి పెట్టినట్లు శ్రీ జిరిక్ వ్రేన్స్ తెలిపారు. 1988లో ప్రారంభమయిన ప్రయత్నం ఇప్పుడు నాటి చారిత్రక ఘటనలు వలసవాదం పోరాటం లపై నెహ్రూ పోరాటం అయిన నెహ్రూ సెం. ఎస్టుపిల ఇందులో ముఖ్యంగా చూపిస్తున్నట్లు వెల్లడించారు ఈ చిత్రంలో అమృతపాటీ (బొంబాయి) సదితానా నల్కా (నెపా) ముఖ్యపాత్రలు పోషించారు. ఇక్ జావిల్ ఈ యూ రైనది ఇంగ్లీషు గాయకులలో కి "ఇయ్" చేస్తుడు నెహ్రూ 40వ వర్ధంతి మే 27: "ది" ప్రైవేటు చిత్రాలు విడుదలవుతాయి, ప్రదర్శన కాలం రెండు గంటల ఇరవై నిముషాలు. ఫ్రాన్స్‌తో కూడా చిత్రీకరణ జరిగింది.

ఇద్దరు దొంగలు

కృష్ణ, రోజారాణి జయప్రద, సత్యనారాయణ ప్రభాకర్ రెడ్డి నటించిన రమాఫిలింస్ వారి "ఇద్దరు దొంగలు" చిత్రం జంటనగరాలలో విడుదలయింది. లక్ష్మీ థియేటర్ పంపిణీదారులు. దేవి, రాజా, మీరా, చిత్రాణి కమల్, స్కైలైన్, అన్వర్ థియేటర్లలో ప్రదర్శింపబడుతున్నది. రామకృష్ణ హైదరాబాదులో పత్రికలకు "ప్రీవ్యూ" ఇవ్వబడింది. సత్యనారాయణ సమర్పించిన ఈ చిత్రానికి దర్శకుడు కె. రాఘవేంద్రరావు. నిర్మాత కె. నాగేశ్వరరావు.

యుద్ధం

విజయలక్ష్మీ ఆర్ట్స్ పిక్చర్స్ వారు నిర్మించిన "యుద్ధం" చిత్రం రాజస్థాన్‌లో సుదర్శన్ 70, సవేరా, శ్రీదేవి, కళ్యాణ్, సత్యం, విజయశ్రీ. వెంకటరమణ థియేటర్లలో లక్ష్మీఫిలింస్ ద్వారా పంపిణీ అయినది. కృష్ణ, కృష్ణంరాజు, జయప్రద జయసుధ. రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, వగైరాలు నటించారు. దర్శకుడు దాసరినారాయణరావు, నిర్మాత డి. త్రివిక్రమరావు.

సినిమా పాటల, మిమిక్రీ పోటీలు

ఘంటసాల సంగీత కేంద్రం, రాష్ట్ర సినీ గాయనీగాయకుల సంఘం సంయుక్తంగా ఫిబ్రవరి 5 వ తేదీన ఘంటసాల 9 వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రస్థాయిలో దాదాపు తెలుగు, హిందీ సినిమా పాటలు, ఏకపాత్రాభినయం, మిమిక్రీలు, లలిత సంగీతపోటీలు జరుపుటకు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ పోటీలు నగరంలో జరిగుతాయని సంగీత కేంద్రం కార్యదర్శి శ్రీ వెంకట్రావు తెలిపారు.

ఔత్సాహిక కళాకారుల సమావేశం

ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యాన నగరంలో ఔత్సాహిక కళాకారుల సభ జరిగింది. రాష్ట్ర చలనచిత్ర మండలి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ప్రారంభిస్తూ కళాకారులు ఎదైనా సాధించాలన్న ఆసక్తి ఉత్సాహం వుంటే సరిపోదని. జీవితాన్ని దానికి ధారపోయాలని అన్నారు. చలనచిత్ర పరిశ్రమవారు స్థానిక కళాకారులకు సినిమాలో అవకాశాలు ఇస్తే ప్రోత్సహించాలని శ్రీ మల్లికార్జున్ సినీ నిర్మాతలకు, దర్శకులకు విజ్ఞప్తిచేశారు. ముఖ్యమంత్రి శ్రీ రామారావు హయాంలో సినీపరిశ్రమ నగరంలో అభివృద్ధికి రాగలదని తమ ఆశాభావం వెలిబుచ్చారు. సభకు శ్రీ సర్వింగ్‌రావు యాదవ్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. వి. రావు స్వాగతం చెప్పారు. శ్రీ వెంకటేశం వందన సమర్పణ గావించారు.

హైదరాబాదులో సెన్సారుబోర్డుఆఫీసు

ఫిల్మోత్సవ్-84 సందర్భంగా జరిగిన ఒక సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ భగత్ త్వరలోనే హైదరాబాదులో ప్రాంతీయ సెన్సారుబోర్డు ఏర్పాటు చేయవలసి వస్తుందని అన్నారు. రెండు నెలల క్రితం ఈ మేరకు కేంద్రం నిర్ణయాన్ని తీసుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఈ విషయం తెలియజేయటం జరిగిందని. పిలింసెన్సారు బోర్డు ఏర్పాటుకు అవసరమయే భవనం ఇతర సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడమే ఇంకా మిగిలి వుందని సమాచారశాఖ మంత్రి తెలియజేశారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చూడగలిగితే బదారు నెలలలోగా ప్రాంతీయ సెన్సార్ బోర్డు ఏర్పాటు చేయవలసి వస్తుందని శ్రీ భగత్ చెప్పారు.

వీడియో చిత్రాలపై ఫిల్మోత్సవ్ '84 సెమినార్

"వీడియో చిత్రాలు-సమాజం మీద వాటి ప్రభావం" అనే అంశం మీద బొంబాయి ఎయిర్ ఫోర్స్ ఆడిటోరియంలో ఒక సెమినార్ జరిగింది. ఫిల్మోత్సవ్ 84 సందర్భంగా ఏర్పాటయిన ఈ సెమినార్‌ను కేంద్ర సమాచార మంత్రి శ్రీ భగత్ ప్రారంభించగా ప్రముఖ చలనచిత్ర దర్శకులు శ్రీ శ్యాం బెనెగల్ అధ్యక్షత వహించారు. మొత్తం మూడు దాగాలుగా కొనసాగిన ఈ సెమినార్‌లో వీడియో, చలనచిత్ర రంగాల్లో నేటి సాంకేతిక ప్రగతి, వీడియో చలన చిత్రాలు నిర్మాణంతో మామూలు చలన చిత్రాలు నిర్మాణంతో ఉన్న పోటీ తత్కారణంగా ఎదురౌతున్న సమస్యలు, సమాజంపై నేటి వీడియో చిత్రాల ప్రభావం అనే వివిధ అంశాల మీద పలువురు ప్రముఖులు పత్రాలు సాగించారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న ఇతర ప్రముఖుల్లో శ్రీ ఆర్. కె. నారాయణ్, శ్రీ వి. కె. కరంజియా వున్నారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయానికి ప్రత్యేకగ్రాంటురద్దు

హైదరాబాద్, జనవరి 17:

హైదరాబాదులోని శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయానికి, పేటపాలెంలోని సారస్వత నికేతనానికి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేకగ్రాంటును మంజూరుచేయటం నిలిపి వేసింది. ఈ రెండు రాష్ట్రంలో ప్రసిద్ధమైనవి, నూరేళ్ళ పైగా యున్నవి. వీటికి సాలీనా రు.20 వేలు ప్రత్యేకగ్రాంటును శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేశారు. అప్పటినుండి ఎటా ఈ గ్రాంటు మంజూరవుతోంది. కాని క్రిందటి సంవత్సరం రాష్ట్రప్రభుత్వం ఈ గ్రాంటును హఠాత్తుగా నిలిపి వేయటంతో ఈ గ్రంథాలయాల సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో పడ్డాయి. తుదకు వార్తాపత్రికలను తెప్పించటం మానివేయవలసి వచ్చింది ఈ విధులకు వీరు చాలాకాలంగా రాష్ట్రప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినా ఇంతవరకు ఫలితం కనిపించలేదు.

పిపారియా కేసులో నిందితుల అరెస్టు

పాట్నా, జనవరి 17:

పిపారియా హత్యాకాండ కేసులో ప్రధాన నిందితుడు కజలాదసుక్‌సు అతని అనుచరులు ఇద్దరిని బెగూసరాయ్ వద్ద అరెస్టు చేశారు. మొత్తం ఇప్పటి వరకు 19 మంది అరెస్టయారని అధికారవర్గాల వారు తెలిపారు మిగతా 25 మంది కోసం గాలిస్తున్నారు. జనవరి 4న పిపారియా గ్రామంలో 6 గురు పిల్లలు సహా 14 మందిని అపహరించుకుపోయి వారిలో 11 మందిని చంపివేశారు. ముగ్గురు పిల్లలు తప్పించుకు పోయారు.

నేడు 119వ రోజు

రోజూ 3 ఆటలు
2-30 6-00 9-00

సత్యా టాకీస్ అల్వాల్
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
జయశ్రీ నర్సంపేట
కామాక్షి లక్సెట్టిపేట

నాణ్యం 1963 నాణ్యమైన ఓ.ఎయిర్ ఎంగాళా పెంపులకు ఫోన్ 43

శ్రీ వెంకటేశ్వరా టైర్ వర్క్స్

2 రాగంపేట - కరీం - జగ్గంపేట

533 435 తూ.గో.జిల్లా, ఆంధ్ర.

తండ్రి కొడుకుల ఘర్షణ చిత్రంలో ప్రధానాకర్షణ!

సురేష్ ప్రొడక్షన్స్

సీతాపతి చలం

"పద్దునోట్లు చూసి చూసి
పద్దుకామర్లు రోగాలు
తయారయ్యాయ్!
నువ్వనుకున్నట్టుగా ట్రబ్బే యిలోకాన్ని
రక్షించ ఏలోటట్టుయితే కష్టమెరుగని
లక్షాధికారి కన్నబిడ్డందుకు పెడుతుక్నుడు?
కాసులు దోసులు పోసుకొని కుర్చున్న
కోటీశ్వరుడు
కాటికెందుకు పోతున్నడు?"

నిర్మాత జి. రామానాయుడు దర్శకత్వం కె. మురళీమోహనరావు

నవయుగ.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ప్రతిరోజు 6311 సర్వీసులు నడుపుతోంది. ఇందులో దూరప్రాంతాలకు రాత్రిపూట నడిచే సర్వీసులు 164. అంటే మొత్తం సర్వీసులలో ఇవి 1.08 శాతం అన్నమాట. వ్యక్తిగతమైన ఉత్పాదనను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో 197 మంది డ్రైవర్లకు వర్తించేటట్టు 86 రాత్రి సర్వీసులలో డ్రైవింగ్ డ్యూటీలను మార్పుచేయటం జరిగింది. తత్ఫలితంగా మొత్తం డ్యూటీగంటలు సగటున 4 నుంచి 5 వరకు ఉంటాయి. కష్టఫలితంగా ఆకర్షణీయమైన భత్యం కూడా ఇస్తామన్నాము. 60 డ్రైవర్లకు వర్తించే 12 సర్వీసులలో మార్పులనుకూడా ఆచరణలో పెట్టటం జరిగింది. మార్పులు లేకుండా ఉన్న డ్రైవర్ల సంఖ్య ఇప్పుడు 187. వీరు మొత్తం డ్రైవర్లలో 0.8% మంది అవుతారు. మొత్తం సిబ్బందితోచూస్తే వీరిసంఖ్య 0.2% మాత్రమే. రాత్రి సర్వీసులు అక్కరలేదనుకునే పక్షంలో పగటిపూట జిల్లాలకు వెళ్ళటానికి తమ డ్యూటీలను మార్పించుకునే సదుపాయంకూడా వీరికి ఉంది. ఇష్టపడ్డవారిని మాత్రమే ఆ స్థానాల్లో పంపుతాము. ఈ మార్పులు 187 మంది డ్రైవర్ల విషయంలో చేయదలచుకుంటే, 6000 మంది డ్రైవర్లు అంతేమంది కండక్టర్లను కూడా చట్టవిరుద్ధమైన ఈ సమ్మెలోకి యీడ్చి లక్షలాదిమంది ప్రజలకు ఇబ్బంది కలిగించడమేగాక కార్పొరేషనుకు ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారు.

ఇది ఎంతవరకు సమంజసమో మీరే ఆలోచించండి.

ప్రాంతాల వారీగా దూరప్రాంతాల రూట్లలో డ్యూటీ గంటల వివరాలు తెలిపే పట్టిక (ప్రస్తుతం)

క్రమసంఖ్య	ప్రాంతం	3 గంటల లోపు	3 గంటలు 4 గంటలు	4 గంటలు 5 గంటలు	5 గంటల నుండి 00.00 గంటలు	మొత్తం (ప్రస్తుతం)	00.00 గంటల తరువాత 5 గంటల పైన	మొత్తం
1.	హైదరాబాద్	8	36	23	-	67	-	67
2.	విజయవాడ	63	27	23	11	114	17	131
3.	కడప	7	26	34	24	91	13	104
4.	కరీంనగర్	6	12	11	3	32	4	36
5.	విజయనగరం	9	7	4	2	22	3	25
	కార్పొరేషన్ మొత్తం	83	108	95	40	326	37	363

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ముషీరాబాద్. హైదరాబాద్.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.